అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400

నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం


ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

లోయలో పడ్డ ఆర్మీ వాహనం.. ముగ్గురు జవాన్లు మృతి
పద్మశ్రీ అవార్డు గ్రహీత బాబా శివానంద్ కన్నుమూత
గాజాలో 3,900 మంది పిల్లల ఆకలిచావులు
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 155 | సోమవారం | 05-05-2025 | ఖమ్మం
Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

● జోహార్లు



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు
కారల్ మార్క్స్
207వ జయంతి
(జననం మే 5, 1818
మరణం మార్చి 14,1883)

# చీనాబ్ నదీ జలాలు నిలిపివేత

- బాగ్లీహార్ డ్యామ్ నుంచి పాక్‌కు వెళ్లకుండా చీనాబ్ నదీ జలాలు నిలిపివేసిన భారత్
- కిషన్‌గంగ డ్యామ్ నుంచి జీలం నదీ జలాలనూ పాక్‌కు వెళ్లకుండా స్తంభింపచేసేందుకు ప్రణాళికలు
- ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దుచేసిన భారత్



**న్యూఢిల్లీ :** పాకిస్థాన్‌ను కట్టడి చేసేందుకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న వరుస చర్యల్లో భాగంగా చీనాబ్ నదీ జలాల ప్రవాహాన్ని కూడా నిలిపివేసింది. బాగ్లీహార్ డ్యామ్ నుండి చీనాబ్ నదీ జలాలను పాకిస్థాన్ వైపు ప్రవహించకుండా భారత్ అడ్డుకుంది. సింధుజలాల ఒప్పందాన్ని రద్దుచేసి పాకిస్థాన్‌కు ప్రాణాధారమైన నీటి వనరులపై నిషేధం విధించిన పది రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం బాగ్లీడ్యామ్ ద్వారా చీనాబ్ నదీజలాల ప్రవాహాన్ని కూడా అడ్డుకుంది. అదేవిధంగా కిషన్‌గంగ డ్యామ్ నుండి జీలం నదీ జలాలను కూడా పాకిస్థాన్‌లోకి ప్రవహించకుండా స్తంభింపజేసేందుకు భారత్ ప్రణాళిక చేస్తున్నది. అనంత్‌నాగ్‌జిల్లా పహల్గామ్‌లో దారుణ హింసాకాండ సృష్టించిన పాకిస్థాన్ పీచమణచేందుకు ఆ దేశానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంది. దౌత్యపరంగా కూడా అనేక ఆంక్షలు విధించింది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల దౌత్యవేత్తలకు కూడా పాకిస్థాన్ చేస్తున్న ఘోర హింసాకాండను వివరించి చెప్పింది. ఆ దేశం నుండి వచ్చే అన్నిరకాల దిగుమతులను రద్దుచేసింది. ఐతే సింధు జలాల ప్రవాహాన్ని స్తంభింపజేయడంపట్ల పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ న్యాయమైన నీటి హక్కును యుద్ధం చేసైనా సరే తరువాయి 2లో



## హైకోర్టు జడ్జి గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

హైదరాబాద్‌లో నేడు అంత్యక్రియలు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజాప్రియదర్శిని మృతిచెందారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి ఆదివారం తుదిశ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. 2022 మార్చిలో ఆమె తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె మృతిపట్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు సంతాపం తరువాయి 2లో

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు..

- లొంగిపోవాల్సిందే..
- శాంతిభద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి



మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్.. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు.. వాళ్లు తుపాకీ వీడాల్సిందే.. పోలీసులకు లొంగిపోవాల్సిందే.. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే''.. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి? బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తరువాయి 2లో

## భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు
# ప్రధానితో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

**న్యూఢిల్లీ :** అత్యంత భయానక పహల్గామ్ ఉగ్రదాడి కారణంగా భారత్‌పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో భద్రతా పరిస్థితిపై చర్చించేందుకు ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భారత వైమానిక దళాధిపతి ఎయిర్‌చీఫ్ ఎపి.సింగ్ భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో కీలకమైన సముద్రమార్గాలలో ఉన్నటువంటి పరిస్థితిని నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ప్రధానమంత్రి నరేంద్రమోదీకి వివరించిన 24గంటల తర్వాత ఎయిర్‌చీఫ్ ఎపి.సింగ్ భేటీ ప్రధానితో తరువాయి 2లో



# ఆగని కవ్వింపు చర్యలు

- ఎల్‌ఒసి వద్ద చిన్న ఆయుధాలతో పాక్ దళాలు కాల్పులు
- సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత బలగాలు
- వరుసగా పదవరోజూ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన



**జమ్ము :** జమ్ముకశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రదాడి తరువాత నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వెంబడి వివిధ సెక్టార్లలో పాకిస్తాన్ దళాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా ఆదివారం కూడా చిన్న ఆయుధాలతో కాల్పులను కొనసాగించాయని, దీనికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుందని అధికారులు ఆదివారం తెలిపారు. శని, ఆదివారం మధ్య రాత్రి కేంద్రపాలిత ప్రాంతంలోని ఐదు జిల్లాల్లోని ఎనిమిది ప్రదేశాల నుండి పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనకు తరువాయి 2లో



## భారత్ నౌకల ప్రవేశంపై పాకిస్థాన్ నిషేధం

- భారత్ చర్యలకు ప్రతీకారంగా నిర్ణయం
- ఉత్తర్వు తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటన

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ఓడరేవుల్లోకి భారత నౌకలు ప్రవేశించకుండా నిషేధ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భారత ఓడరేవుల్లోకి పాకిస్థాన్ నౌకల ప్రవేశాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వం కూడా అదే తరహాలో నిషేధ ఉత్తర్వులు ప్రకటించింది. భారత జెండాతో వచ్చే నౌకలను పాకిస్థాన్ ఓడరేవుల్లోకి ప్రవేశించనీయకూడదని ఉత్తర్వులు ఇస్తూ ఈ ఉత్తర్వు తక్షణం అమలులోకి వస్తుందని ఆదివారంనాడు ప్రకటించింది. పాకిస్థాన్ నుండి ఎలాంటి దిగుమతులను అనుమతించకుండా కేంద్రం నిషేధించింది. అదేవిధంగా మన ఓడరేవుల్లోకి పాకిస్థాన్ నౌకల రాకపోకలను కూడా శనివారంనాడు నిషేధించడంతో ఆదివారంనాడు పాకిస్థాన్ ప్రతీకార చర్యలు ప్రకటించింది. ఉగ్రవాదులను, వారికి వెనుక అండగా ఉన్న సూత్రధారులను ఉపేక్షించేదిలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితులలో సముద్రతల సార్వభౌమాధికారం,ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రతలను దృష్టిలో పెట్టుకుని ఈ నిషేధ చర్యలు తీసుకున్నట్లు సముద్రతల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. ''భారత జెండా ఉన్న నౌకలు పాకిస్థాన్‌లోని తరువాయి 2లో



కాంగ్రెస్ తప్పులకు బాధ్యత వహించడం సంతోషంగా ఉంది
06

## నేటి నుంచి 28 మండలాల్లో
# భూ భారతి అమలు

20వ తేదీ వరకు చట్టంపై అవగాహన సదస్సులు : మంత్రి పొంగులేటి వెల్లడి




ప్రజాపక్షం/హైదరాబాద్

''భూభారతి''చట్టాన్ని జిల్లాకు ఒక మండలం చొప్పున 28 జిల్లాల్లోని మండల్లాల్లో అమలు కానుంది. సోమవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు 28 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం 'రెవెన్యూ అవగాహన సదస్సులను' నిర్వహించనుంది. దీనికి సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను స్వీకరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా మరో 28 జిల్లాల్లోని నిర్ధేశించిన 28 మండలాల్లో సదస్సులను నిర్వహించనున్నారు. తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

**'భూ భారతి' అమలవుతున్న 28 మండలాలు ఇవే :** భరోజ్(ఆదిలాబాద్),సుజాతనగర్(భద్రాద్రి కొత్తగూడెం), నడికుడ(హనుమకొండ), బుగ్గారం(జగిత్యాల), ఘన్‌పూర్(జనగాం), రేగొండ(జయశంకర్ భూపాలపల్లి), తరువాయి 2లో

# వేగంగా ఇరిగేషన్ పనులు




## కాళేశ్వరం ఖర్చుతో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి

- నీటిపారుదల రంగాన్ని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపాటు
- ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.23వేల కేటాయింపు
- 1100 మంది ఇంజనీర్ల నియామకం
- ఎక్స్‌పర్ట్ కమిటీ సూచనల మేరకు ఎస్‌ఎల్‌బిసి పనుల్లో ముందుకు వెళతామని వెల్లడి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.1.21ల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టుకు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో తరువాయి 2లో



## 'లిఫ్ట్'లు పూర్తయితే ఫ్లోరైడ్ రహిత జిల్లాగా నల్లగొండ

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

లిఫ్టు నిర్మాణాలు పూర్తయితే ఫ్లోరైడ్ రహిత ఉమ్మడి నల్లగొండ జిల్లాగా రూపొందుతుందని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని సూచించారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు తరువాయి 2లో

## రష్యాలో వరల్డ్ వార్– 2 విజయోత్సవ సన్నాహం



9న జిన్‌పింగ్ సహా 20 దేశాల నాయకులు రాక

**బీజింగ్ :** మాతృదేశ రక్షణకోసం రష్యా చేసిన మహాయుద్ధం జరిగి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ దేశంలో బ్రహ్మాండంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకలలో పాల్గొనేందుకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మే 7 వ తేదీ నుండీ 10వ తేదీ వరకూ రష్యాలో పర్యటిస్తారు. పుతిన్‌తోపాటు ఉత్తర కొరియా దేశాధినేత కిమ్ జోంగ్ కూడా ఈ మేడుకలకు హాజరవుతున్నారు. ఉక్రేన్‌తో జరిగిన యుద్ధంలో ఉత్తర కొరియా సైనికులు కూడా పాల్గొని ప్రాణత్యాగాలు చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఎన్నో త్యాగాలు చేసిన రష్యా జర్మనీపై తుది విజయం సాధించింది. ఈ విజయానికి చిహ్నంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి. మే 9వ తేదీన జరిగే ఈ వేడుకలలో దాదాపు 20 దేశాల నాయకులు హాజరవుతారు. చైనాతో పాటు బ్రెజిల్, వెనిజులా, వియత్నా దేశాల నాయకులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. అదేవిధంగా ఈ వేడుకలకు ఎలాంటి ఆకంటాలు రాకుండా తరువాయి 12లో

# క్రీడా దోపిడీ

- ఆటలకు పనికిరాని గ్రామీణ క్రీడా ప్రాంగణాలు...!
- చెరువుల్లో...అడవుల్లో...పుట్టల్లో... ఏర్పాటు
- ఒక్కో ప్రాంగణానికి రూ.4– 8లక్షలు నిధులు
- కోట్లాది రూపాయలు దుర్వినియోగం



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి

ఏ క్రీడాప్రాంగణం చూసినా ఏమున్నది గర్వకారణం... తెలంగాణ క్రీడా ప్రాంగణాలు సమస్తం గత ప్రభుత్వ క్రీడా దోపిడి దారుల, నిధుల దుర్వినియోగం దారుల పరాయణత్వం అన్నట్లుగా ఉంది తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల దుస్థితి. ప్రతి గ్రామం చివర అలంకార ప్రాయంగా దిష్టిబొమ్మల్లా గ్రామీణ క్రీడా ప్రాంగణాల బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూసినా బోర్డులే ఉంటాయి తప్ప అవి క్రీడలు ఆడుకునే విధంగా క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దిన దాఖలాలు ఎక్కడా కనిపించవు. గ్రామీణ యువత చెడుబాటలు పట్టకుండా క్రీడలపై దృష్టి సారించాలని గత బిఆర్‌ఎస్ తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## 85 సీట్లు గెలుచుకున్న ఆంథోనీ అల్బెనీస్



**మెల్‌బోర్న్ :** ఆస్ట్రేలియా ఎన్నికల్లో విజయఢంకా మోగించిన ప్రధానమంత్రి ఆంథోనీ అల్బెనీస్ మరోసారి పదవి నిలబెట్టుకున్నారు. పార్లమెంటులో మొత్తం 150 సీట్లకుగాను 85 సీట్లను అధికార సెంటర్ లెఫ్ట్ లేబర్‌పార్టీ గెలుచుకుని ఘన విజయం సాధించింది. ఇంతకుముందు పార్లమెంటులో లేబర్‌పార్టీకి కేవలం 78 స్థానాలు మాత్రమే ఉండేవి. ఈసారి తన బలాన్ని పెంచుకుంది. ఆస్ట్రేలియా ప్రజలు దేశ ఐక్యతకు ఓటు వేశారని ఆల్బెనీస్ ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో చెప్పారు. పపువా న్యూగినియా ప్రధాన మంత్రి జేమ్స్ మారపే మొట్టమొదట లారెన్స్ వాంగ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ఆయన తనకు మంచి స్నేహితుడని వాంగ్ అన్నారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ కూడా ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్‌మర్, ఫ్రెంచ్ ప్రధానమంత్రి ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# గాజాలో 3,900 మంది పిల్లల ఆకలిచావులు



**గాజా :** గాజాలో ఇజ్రాయెల్ అనుసరిస్తున్న మానవ విరుద్ధమైన చర్యల కారణంగా 3,900 మంది పిల్లలు ఆకలిచావులకు బలయ్యారు. మరో 2.90 లక్షల మంది ప్రజలు తిండిలేక చావు అంచుల్లో విహరిస్తున్నారు. ఈ ఏడాది మార్చి రెండో తేదీ నుండి గాజాలోకి ఎలాంటి ఆహార, మానవతా సహాయాన్ని రానివ్వకుండా ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకుంటున్నది. ఈ కారణంగా పాలస్తీనాలో హోటళ్ళు మూతపడ్డాయి. గోధుమపిండి సహా ఇతర ఆహార దినుసుల తీవ్ర కొరత ఏర్పడింది. ప్రజలు మంచినీళ్ళకోసం కూడా వెంపర్లాడుతున్నారు. ఒక్కపూట ఆహారం లభించడం గగనకుసుమంగా మారింది. గాజాలో ఉన్న 20 లక్షలమంది ప్రజలు అధికంగా బయట నుండి వచ్చే ఆహారంపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. నీళ్ళు కూడా వారికి బయట నుండి లభిస్తోంది. ఇప్పటికి రెండు నెలలుగా గాజాలోకి ఎలాంటి ఆహారసరఫరా ట్రక్కులను రానివ్వకుండా ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకోవడాన్ని ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. దీంతో గాజాలో దాదాపు కరువుకాటక పరిస్థితులు తాండవిస్తున్నాయి. బేబీ ఫార్ములా, న్యూట్రిషన్ సప్లిమెంట్స్ లేక పిల్లలు మరణిస్తున్నారు. ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు లేవు. అన్ని రకాల మానవతాసహాయాన్ని పాలస్తీనాలోకి వెళ్ళకుండా ఐడిఎఫ్ అడ్డుకున్నది. గాజాలో ఆక్స్‌ఫామ్ ఆహార అధిపతి మహ్మూద్ అల్సాక్కా అల్‌జజీరా న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ, ''దురదృష్టవశాత్తూ యావత్ ప్రపంచం గాజాలో పిల్లల మరణాలకు దోహదం చేస్తోంది, వారు మౌనంగా చూస్తూ కూర్చుంటున్నారు'' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**దాడుల్లో 40 మంది మృతి:** పాలస్తీనాలో గడచిన 24 గంటలుగా ఇజ్రాయెల్ సైన్యం చేసిన గగనతల దాడుల్లో 40 మంది మరణించారు.మరో 125 మంది గాయపడ్డారు. గడచిన 19 నెలలుగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో 52,353 మంది పాలస్తీనా ప్రజలు మరణించారు. శిథిలాలల్లో మరో 11,000 మంది సమాధిఅయ్యారు. 2023 అక్టోబరు ఏడవ తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లో జరుగుతున్న ఉత్సవంపై దాడి చేసి కాల్పులు జరపడంతో 1200 మంది మరణించారు. మరో 250 మందిని కూడా కిడ్నాప్‌చేసి బందీలుగా తీసుకుపోయారు. ఇక అప్పటినుండి మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. కాగా గాజాలో యుద్ధాన్ని విస్తరించాలా వద్దా అనే విషయంపై ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆదివారం పొద్దుపోయిన తర్వాత కీలక నిర్ణయం తీసుకోనున్నది.

**ఇజ్రాయెల్‌పై యెమెన్ క్షిపణులు:** ఇజ్రాయెల్‌పై యెమెన్‌లోని హౌతీ ఉగ్రవాదులు ఆదివారంనాడు క్షిపణి దాడులు చేశారు. ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌లోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఈ క్షిపణిదాడులు జరిగాయి. దీంతో చాలాసేపు విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పాలస్తీనాకు మద్దతుగా హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్నారు. ఎర్ర సముద్రంలో కూడా ఇజ్రాయెల్ దాని మిత్రదేశాల నౌకలపై కూడా దాడులు చేస్తున్నారు. దీంతో ఇజ్రాయెల్ యుద్ధంలోకి దింపకుండా సిద్ధంగా ఉంచిన సైన్యాన్ని కూడా రంగంలోకి దించింది. తమపై చేసిన దాడికి ప్రతీకారం తీసుకుంటామని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రతిజ్ఞ చేసింది.

# సింగపూర్‌లో అధికారపార్టీ ఘన విజయం




**సింగపూర్ :** సింగపూర్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో అధికారపార్టీ తిరిగి ఘన విజయం సాధించింది. మొత్తం 97 సీట్లకు గాను 87 స్థానాలను గెలుచుకుని ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్ తిరిగి పదవి నిలబెట్టుకున్నారు. అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పాప్) మెజారిటీకి కావాల్సిన 49 పార్లమెంటు స్థానాల సంఖ్యను దాటేసింది. మొత్తం స్థానాలలో పది సీట్లు మినహా మిగిలిన అన్ని పార్లమెంటు సీట్లను పీపుల్స్ యాక్షన్ పార్టీ గెలుచుకుంది. ఇయో చూ కాంగ్ స్టేడియంలో అధికారపార్టీ నిర్వహించిన సభలో ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్ ప్రజలకు హర్షధ్వానాలమధ్య అభివాదాలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వాగ్దానం చేశారు. లారెన్స్ వాంగ్ గత ఏడాదిలోనే తండ్రి నుండి అధికారాన్ని సొంతం చేసుకున్నారు. 1965లో మలేసియా నుండి వేరు పడినప్పటినుండీ సింగపూర్‌ను పాలిస్తూ దేశాన్ని ధనికదేశంగా మార్చిన నాయకుడు లీ కుయాన్ యో మనుమడు వాంగ్. ట్రంప్ విధించిన టారిఫ్‌ల బారిన పడింది సింగపూర్.

## రుమేనియా అధ్యక్ష ఎన్నికల్లో సిమియున్ హవా



**బుఖారెస్ట్ :** యూరప్‌దేశం రుమేనియాలో ఆదివారంనాడు అధ్యక్ష పదవికి మొదటిరౌండు ఎన్నికలు జరిగాయి. మొత్తం 11 మంది అభ్యర్థులు అధ్యపదవికి పోటీ పడుతున్నారు. జాతీయవాద ఎయుఆర్ (ఎలయన్స్ ఫర్ ద యూనియన్ ఆఫ్ రుమేనియా) పార్టీ నాయకుడు సిమియున్ విజయం సాధిస్తారని అందరూ అంచనావేస్తున్నారు. 2024 నుండి పార్లమెంటు ఉభయసభల్లోనే ఎయుఆర్ రెండవ అతిపెద్దపార్టీగా కొనసాగుతున్నది. 38 ఏళ్ళ యువకుడు ఆరేళ్ళక్రితమే రాజకీయ రంగ ప్రవేశం చేసిన సిమియున్‌వైపే అందరూ మొగ్గుచూపిస్తున్నారు. సెంట్రల్, ఈస్టన్, ఆగ్నేయ యూరప్ చౌరాస్థాలో ఉన్న రుమేనియా చుట్టూ ఉక్రేన్, హంగేరీ, సెర్బియా, బల్గేరియా, మోల్డోవా దేశాలు సరిహద్దుగా ఆవరించుకుని ఉన్నాయి. 1947నుండి 1989 వరకు రుమేనియాలో కమ్యూనిస్టు ప్రభుత్వమే కొనసాగింది. రమేనియాలో ఐదేళ్ళు పదవీకాలానికిగాను రెండు రౌండ్లలో దేశాధ్యక్షుణ్ణి ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. క్లాస్ ఐయోహానిస్ ఈ ఏడాది ఏప్రిల్ 12వ తేదీన తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యాంగ కోర్టు కాలిన్ జార్జెస్క్యూ విజయాన్ని రద్దు చేయడంతో దేశంలో తాజాగా అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. అయోహానిస్ 2014 నుండి దేశాధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు.

## పాకిస్థాన్ నిషేధం
(మొదటి పేజీ తరువాయి)

ఏ ఓడరేవుల్లోకీ వెళ్ళవు, అదేవిధంగా పాకిస్థాన్ జెండా ఉన్న నౌకలకు భారత్‌లోని ఏ ఓడరేవుల్లోకీ అనుమతి ఉండదు'' అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఏప్రిల్ 22న దక్షిణ కశ్మీరు అనంతనాగ్‌జిల్లా పహల్గామ్ సమీపంలో పర్యాటకులకు నిషేధిత పాకిస్థాన్ లష్కరే తోయిబా ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చి చంపిన తర్వాత పాకిస్థాన్‌పట్ల భారత ప్రభుత్వం కఠినవైఖరి తీసుకుంది. మొదట ఐదు కీలక నిర్ణయాలు తీసుకుని తర్వాత క్రమంగా ఇతరత్రా కూడా ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు పాకిస్థాన్‌పై ఆంక్షలను విస్తరిస్తున్నది. 2019లో పాకిస్థాన్ నుండి దిగుమతయ్యే వస్తువులపై 200 శాతం మేరకు దిగుమతి సుంకాలను భారత ప్రభుత్వం విధించింది. పుల్వామాలో ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేసిన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా పాకిస్థాన్ నుండి ప్రత్యక్షంగా కాకుండా మూడోదేశం నుండి భారత్‌కు వచ్చే పాకిస్థాన్ సరుకులను కూడా కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ మరోవైపు భారత్‌పై యుద్ధసన్నాహాలను ముమ్మరం చేసింది. క్షిపణి పరీక్షలను చేస్తున్నది. అబదలి ఆయుధ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించామని, ఈ వ్యవస్థ భూతలం నుండి భూతలంమీదకు 450 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను విజయవంతంగా నాశనం చేయగలదని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది.

## కవ్వింపు చర్యలు
(మొదటి పేజీ తరువాయి)

పాల్పడిందని, కానీ ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ సరిహద్దు వెంబడి నుండి పాక్ దళాలు కాల్పులు జరపడం వరుసగా ఇది 10వ రాత్రి. మే 3, 4 తేదీల్లో రాత్రి, పాకిస్తాన్ ఆర్మీ పోస్టులు కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరి, మెంధార్, నౌషేరా, సుందర్ బాని, జమ్ముకశ్మీర్‌లోని అఖ్నూర్ ఎదురుగా ఉన్న ప్రాంతాలలో ఎల్‌ఓసి వెంబడి చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపాయి. భారత సైన్యం వెంటనే స్పందించింది అని రక్షణ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఫిబ్రవరి 25, 2021న భారత్—పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించినప్పటి నుండి నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) వెంబడి కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరగడం చాలా అరుదు. కాగా, భయాందోళనకు గురైన సరిహద్దు గ్రామస్తులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తమ సామాజిక వసతీగృహాలు, వ్యక్తిగత బంకర్లను నివాసయోగ్యంగా మార్చడానికి ఇప్పటికే శుభ్రపరచడం ప్రారంభించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేసిన కొన్ని గంటల తర్వాత, ఏప్రిల్ 24 రాత్రి నుండి, పాకిస్తాన్ దళాలు కశ్మీర్ లోయ నుండి ప్రారంభించి, నియంత్రణ రేఖ వెంబడి వివిధ ప్రదేశాలలో కాల్పులు జరుపుతున్నాయి. కుప్వారా, బారాముల్లా జిల్లాల్లోని నియంత్రణ రేఖ వెంబడి అనేక పోస్టులపై చిన్న ఆయుధాలతో కాల్పులను ప్రారంభించిన పాకిస్తాన్ తన కాల్పుల విరమణ ఉల్లంఘనలను పూంచ్ సెక్టార్‌కు, తరువాత జమ్మూ ప్రాంతంలోని అఖ్నూర్ సెక్టార్‌కు వేగంగా విస్తరింపజేసింది. అటు తర్వాత రాజౌరి జిల్లాలోని సుందర్ బానీ, నౌషేరా సెక్టార్‌లలో నియంత్రణ రేఖ వెంబడి అనేక పోస్టులపై చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపింది. తదనంతరం, కాల్పులు పూంచ్ జిల్లాలోని మెంధార్, జమ్ము జిల్లాలోని పర్గ్వాల్ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వరకు విస్తరించాయి. భారత, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒలు) మధ్య ఇటీవల హాట్‌లైన్ సంభాషణ జరిగినప్పటికీ, తిరిగి కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగాయి, ఈ సమయంలో భారతదేశం పాకిస్తాన్‌ను హెచ్చరించినట్లు తెలిసింది. ఏప్రిల్ 24న, పాకిస్తాన్ భారత విమానయాన సంస్థలకు తన గగనతలాన్ని బ్లాక్ చేసింది, వాఘా సరిహద్దు క్రాసింగ్‌ను మూసివేసింది, భారతదేశంతో అన్ని వాణిజ్యాన్ని నిలిపివేసింది. నీటిని మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నమైనా 'యుద్ధ చర్య'గా పరిగణించబడుతుందని హెచ్చరించింది.

## ప్రసక్తే లేదు
(మొదటి పేజీ తరువాయి)

తునాతునకలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేదం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేదాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికీ చాలా మంది పాస్‌పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముందని, రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారని, రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలన్నారు. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోనంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైనా చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదన్నారు. కాంగ్రెస్ కులగణనతో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని, 52 శాతం జనాభా ఉన్న బిసిలను 46 శాతంగా చూపారని, 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలు చేస్తున్నామని చెప్పి అందులో నుంచి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారన్నారు. మాజీ మేయర్ సునీల్‌రావు, విగ్రహదాత గుంటుక వంశీధర్, మాజీ చైర్మన్ రుద్ర రాజు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, పొన్నం సత్యనారాయణ, స్వర్గం నర్సయ్య, అనుమల్ల సత్యనారాయణ, వేముల చంద్రశేఖర్, కెంచ శేఖర్, చిట్కూరి శ్రీనివాస్,దాడి సుధాకర్, ఆలయ కమిటీ నాయకులు తదితరులున్నారు.

## నల్లగొండ
(మొదటి పేజీ తరువాయి)

అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి నారాయణ్‌పూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయ సముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాల్వలు పొడిగించాలని కోరారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో ఇటీవలకాలంలో ఫార్మా కంపెనీలు వస్తున్నాయని భూగర్భజలాలు కలుషితమై పంటల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కెమికల్ ఫ్యాక్టరీలకు అమనుమతులు ఇవ్వవదన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణి చారిత్రాత్మక నిర్ణయం అని ఈ పథకం పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**ఎమ్మెల్సీ సత్యంను సన్మానించిన సీపీఐ నాయకులు:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని ఎస్పీ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన నీటిపారుదలశాఖల సమస్యలు, వరి సేకరణ, సన్న బియ్యం పంపిణిపై జరిగిన వివిధశాఖల అధికారులకు నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను సీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సన్మానించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ఎండి.సయ్యద్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న, మండల సహాయ కార్యదర్శి పోలెపల్లి ఉదయ్, వెన్నెల వెంకన్న, బంటు రాజేశ్వరి, బుచ్చయ్య ఉన్నారు.

## భూ భారతి అమలు
(మొదటి పేజీ తరువాయి)

ఇటిక్యాల్(జోగులాంబ గద్వాల్), సైదాపూర్(కరీంనగర్), పెంచికల్పేట్ (కొమరంభీం ఆసిఫాబాద్), దంతాలపల్లె (మహబూబాబాద్), మూసాపేట్ (మహబూబ్‌నగర్), భీమారం(మంచిర్యాల), చిల్పిచిడ్(మెదక్), కీసర(మేడ్చల్ మల్కాజిగిరి), పెంట్లవల్లి(నాగర్‌కర్నూల్), నకిరేకల్ (నల్లగొండ), కుంతాల(నిర్మల్),మెండోరా(నిజామాబాద్), ఎలిగేడ్(పెద్దపల్లి), రుద్రంగి(రాజన్న సిరిసిల్ల), కుందుర్గ్(రంగారెడ్డి), కొండాపూర్ (సంగారెడ్డి), అక్కన్నపేట(సిద్దిపేట), గరిడేపల్లే(సూర్యాపేట), ధరూర్(వికారాబాద్), గోపాలపేట(వనపర్తి), వర్దన్నపేట్(వరంగల్),ఆత్మకూర్ (యాదాద్రి భువనగిరి).

**ధరణి దందాలకు గత ప్రభుత్వ పెద్దల అండదండ : మంత్రి పొంగులేటి**

గత ప్రభుత్వపెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేళ్లకాలంలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగిందని,రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయని మండిపడ్డారు. ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా కోణంలో తీసుకొచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిష్కరించడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని వివరించారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై, అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యే భాషలో వివరించి,వాటికి పరిష్కారం చూపాలని సూచించారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారని, ధరణి ప్రజల జీవితాలను ఆగమాగం చేసిందని,ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని విమర్శించారు.రైతుల కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, ఈ చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు అయితే, దీనిని అమలు చేయడం మరో ఎత్తు అని, ప్రజలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో భూ సమస్యలపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదని, కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## నిలిపివేత (మొదటి పేజీ తరువాయి)

సాధించుకుంటామని ప్రతిజ్ఞ చేసింది. సింధుజలాలను పాకిస్థాన్‌లోకి రాకుండా ఆపేయడం యుద్ధంతో సమానమని ఆ దేశ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. జమ్మూ రాంబన్‌లో ఉన్న బాగ్లీహర్ డ్యామ్ నుండి, ఉత్తర కశ్మీరు కిషన్‌గంగ నుండి నీటిని విడుదల చేయకుండా నియంత్రించగల సామర్థ్యం భారత్‌కు ఉందని సంబంధిత వర్గాలు తెలియజేశాయి. భారత్—పాకిస్థాన్ మధ్య బాగ్లీహర్ డ్యామ్ గురించి దీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ విషయంలో ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వాన్ని కూడా పాకిస్థాన్ కోరింది. ఇప్పటికే కిషన్‌గంగ డ్యామ్‌తో న్యాయపరమైన సమస్యలు, దౌత్యపరమైన పరిశీలనలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి జీలంనదికి ఉపనదిగా ఉన్న నీలం నదిపై ప్రభావం ఉన్నకారణంగా ఈ దౌత్యపరమైన పరిశీలన,తనిఖీలు జరుగుతున్నాయి. ఈ నదులు భారతదేశం లోంచి పాకిస్థాన్‌లోకి ప్రవహిస్తున్నాయి. అందువల్ల వీటిని పాకిస్థాన్‌దేశం తమకు ఈ నదులు జీవనదులని పేర్కొంటున్నది. సాగునీటికి, త్రాగునీటికి వీటిపైనే పాకిస్థాన్ ప్రధానంగా ఆధారపడుతున్నది. ఈ పరిస్థితులమధ్య గడచిన పది రోజులుగా పాకిస్థాన్ సైన్యాలు సరిహద్దుల నుండి కాల్పుల ఉల్లంఘన చర్యలకు పాల్పడుతున్నాయి. మరోవైపు పాకిస్థాన్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో భారత్‌కు ఒక హెచ్చరిక చేస్తూ, సింధునదీ జలాల ప్రవాహాన్ని గనుక భారతదేశం పాకిస్థాన్‌కు రాకుండా అడ్డుకుంటే రక్తప్రవాహం జరుగుతుందని అన్నారు. ''సింధునది జలాలు ప్రవహించి వచ్చే మా సుక్రూ నగరంలో సింధు నది ఒడ్డున నిలబడి నేను చెబుతున్నా, సింధునది మాది, ఈ నది మాతోనే ఉంటుంది, ఈ నదీ జలాల ప్రవాహాన్ని గనుక భారత్ ఆట్టుకుంటే ఆ నదిలో వారి రక్తం ప్రవహిస్తుంది'' అని బిలావల్ భుట్టో హెచ్చరించారు.

## ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ
(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఎయిర్ చీఫ్ సమావేశమైన విషయాన్ని అధికార వర్గాలు చెప్పినప్పటికీ ఎలాంటి తదుపరి వివరాలు ఇవ్వలేదు. మోదీసింగ్ భేటీ అయిన విషయంపై ఇప్పటివరకూ అధికారికంగా వెల్లడించలేదు. ఏప్రిల్ 22న కశ్మీర్‌లోయలోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది ప్రజలను కాల్చిచంపిన తర్వాత జరిగిన క్రాస్‌బార్డర్ సంబంధాలను వివరిస్తూ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షిస్తామని భారత్ వాగ్దానం చేసిన విషయం తెలిసిందే. అయితే గత మంగళవారం రక్షణ శాఖ ఉన్నతాధికారులతో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రదాడిపై సమయానుకూలంగా స్పందించి లక్ష్యాన్ని ఛేదించేందుకు 'పూర్తిస్థాయి ఆపరేషనల్ స్వేచ్ఛ'ను సైనిక బలగాలకు ఇచ్చిన విషయం విదితమే. ఉగ్రవాదాన్ని తీవ్రంగా దెబ్బతీయాలనే జాతీయ సంకల్పంతో ప్రభుత్వం ఈ ఉగ్రవాద సమస్యను పరిష్కరిస్తుందని నరేంద్రమోదీ ఇటీవల ఉద్ఘాటించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ కూడా పాకిస్థాన్‌పై గట్టిచర్యలకు ఉపక్రమించింది. సింధూ నీటి ఒప్పందాన్ని రద్దు సహా అట్టారీ సరిహద్దు వద్ద భారత్ భూభాగంలోకి పాక్ జాతీయులు ప్రవేశించకుండా గేట్ మూసివేసి దౌత్యసంబంధాలను కుదించింది.ఇండియన్ ఎయిర్ లైనర్లకు పాకిస్థాన్ గగనతలంలో ప్రయాణాలను, భారత్‌తో వాణిజ్య సంబంధాలను రద్దుచేసిన నేపథ్యంలో భారత్‌కూడా అంతే దీటుగా పాకిస్థాన్‌కు సమాధానం ఇచ్చింది. జాతీయ భద్రత, పబ్లిక్ పాలసీని దృష్టిలో ఉంచుకుని పాకిస్థాన్ నుంచి భారత్‌లోకి దిగుమతి అవుతోన్న అన్ని వస్తువులపై భారత్ పూర్తి నిషేధం విధించింది.పాకిస్థాన్‌నుంచి అన్ని పోస్టల్ సర్వీసులను న్యూఢిల్లీ కూడా సస్పెండ్ చేసింది.అంతేకాకుండా భారతదేశం ఓడరేవులలోకి పాకిస్థాన్ షిప్పుల ప్రవేశాన్ని భారత్ నిషేధించిన విషయం తెలిసిందే.

## కన్నుమూత (మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాగా, జస్టిస్ గిరిజాప్రియదర్శినిది ఎపిలోని విశాఖపట్టణ ప్రాంతం. ఈమె 1995లో లాయర్గా ఎన్రోల్ అయ్యారు. విశాఖ జిల్లా కోర్టులో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. 2008లో తొలిసారిగా అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం, విజయనగరం, నంద్యాల కోర్టుల్లో జడ్జిగా పనిచేశారు. 2017లో ఒంగోలు జిల్లా కోర్టు చీఫ్గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా కోర్టు చీఫ్ జడ్జిగా పనిచేశారు. తెలంగాణ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించే కంటే ముందు.. గిరిజా ప్రియదర్శిని.. రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగానూ పనిచేశారు.

**ఐఎఎల్ సంతాపం**

గిరిజా ప్రియదర్శని భౌతిక కాయానికి ఆమె నివాసంలో ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. రామ్మూర్తి నివాళి అర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## వేగంగా ఇరిగేషన్ పనులు (మొదటి పేజీ తరువాయి)

రూ.23వేల కోట్లను ఇరిగేషన్‌కు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదలశాఖ బలపడేలా ముందుకెళ్తున్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను చేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తున్నామని, త్వరలోనే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలాకాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము అధికారంలోకి రాగానే రూ.1800కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనులను మొదలు పెట్టామన్నారు. అలాగే గంధమల్ల, ఉదయ సముద్రం ప్రాజెక్టులను అవసరమైన నిధులు కేటాయించి పనులను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని, కాళేశ్వరంపై పెట్టిన ఖర్చు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరతను తీర్చేందుకుగాను ప్రతి సీఈ కింద 50 నుంచి 100 లస్కర్లను అవుట్‌సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్ అండ్‌ఆర్ భూసేకరణను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌ఆర్ కమీషనర్ వినయ్‌కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు. పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా నిలిచిందని, గత సీజన్‌లో 66.70లక్షల ఎకరాల్లో 153.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా ఈ రబీ సీజన్‌లో 55లక్షల ఎకరాల్లో 127లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందన్నారు. దీంతోపాటు సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోని జిల్లా యాంత్రంగాలను అప్రమత్తంగా చేశామన్నారు. సన్న బియ్యం పంపిణి దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుంచి 84శాతం జనాభాకు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్న బియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదని దీనిపై సన్న బియ్యంపై రూ.13వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్లంల వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టులను అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భజలాలు పెరిగాయన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అత్యధికంగా 1700 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై రూ.150కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణాల పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15రోజుల పాటు సన్న బియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిష్టాపురం వరకు కాల్వలు పొడగించినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్‌బీసీ లైనిగ్ రూ.422కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తయితే ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాల్వ లైనింగ్‌తోపాటు కాల్వలను వెడల్పు చేయాలని, తరువాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గంధమల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్‌లో ఉందని, భూములు కోల్పోయిన రైతులకు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిలాయిపల్లి, ధర్మారెడ్డికాల్వల పనులను పూర్తి చేయాలని కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కింద కిష్టాపురం వరకు కాల్వను పొడగించాలని మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసుకట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని, అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టంపల్లి కింద భూసేకరణను కొనసాగుతుందని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెల్లిపాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, పొగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని, ఏకేబీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరతిగతిన పరిష్కరించి పనులు పూర్తి చేసేలా చూడాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ స్టేజ్‌టు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద ఎత్తిపోతల గురించి ఆలోచించాలని, జంగిల్ క్లియరెన్స్‌కు సంబందించి పెండింగ్‌లో ఉన్న కోటి 20లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపాల్ సెక్రటరీ డీఎస్.చౌహాన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ఆర్‌అండ్ ఆర్, సమాచార పౌరసంబంధాల శాఖ ఇన్‌చార్జి కమీషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్‌అండ్‌ఆర్‌కు సంబందించిన సమస్యలపై సమాధానాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సమీక్షా సందర్భంగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబందించి వివరణలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్‌లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, కలెక్టర్‌లు తేజస్ నందలాల్‌పవర్, హనుమంతరావు, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్‌కుమార్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## నేడు రాష్ట్రంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పర్యటన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ నేడు తెలంగాణలో పర్యటించనున్నారు. కాగజ్‌నగర్, హైదరాబాద్‌లో జాతీయ రహదారులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్‌పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సిర్పూర్ కాగజ్ నగర్‌కు చేరుకోకున్నారు. ఆయనకు రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వాగతం పలకనున్నారు. కాగజ్‌నగర్‌లో ఉదయం 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 11.45కు కాగజ్ నగర్ నుంచి కన్హా శాంతివనంకు బల్దేరుతారు. మధ్యాహ్నం 1 గంట నుంచి మధ్యాహ్నం 3.30 వరకు కన్హా శాంతివనంను సందర్శిస్తారు. సాయంత్ర 4 గంటలకు బిహెచ్ఇఎల్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్ర 5 గంటలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ విజిట్ అండ్ ప్రారంభోత్సవం. సాయంత్రం 6 గంటలకు అంబర్‌పేట్ గ్రౌండ్‌లో సభలో పాల్గొననున్నారు. పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. రాత్రి 7 గంటలకు తిరిగి బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి బయల్దేరి వెళ్తారు.

### కమ్యూనిస్టు యోధుడు
# గురుప్రసాదరావుకు ఘన వీడ్కోలు

నివాళులర్పించిన
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని,
మంత్రి తుమ్మల





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సిపిఐ సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధుడు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాదరావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 ఎళ్ల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్ధం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌కు తరలించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై.ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాదరావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుదిశ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతావాదిగా నిస్వార్ధంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజా ఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి.వీరాస్వామి, వి.మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె.రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.

**చేకూరి కాశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ**

ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, గురుదక్షిణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేకూరి కాశయ్య కాంస్య విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, చేకూరి కాశయ్య నిబద్ధత గల నిజాయితీ గల నాయకుడని, ఆయన కొత్తగూడెం ప్రాంతానికి చెందినవాడు కావడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అందరికీ సుపచరితుడు చేకూరి కాశయ్య విగ్రహాన్ని కొత్తగూడెం నడిబొడ్డులో విగ్రహ ఏర్పాటుచేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటేశ్వరరావు, చేకూరి వెంకట్, వాసిరెడ్డి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, రుక్మందర్ బండారి, అన్వర్ పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, నాగబాబు, గౌస్, హుస్సేన్, మజీద్, బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బి.శీను, హైమత్ వినోద్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, దూడల కిరణ్, జానీ, అశోక్, నగేష్, వాసు మల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# పశ్య కన్నమ్మ సేవలు చిరస్మరణీయం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** భారతదేశ స్వాతంత్ర సమరయోధురాలు,తెలంగాణ సాయుధ పోరాట వీర నారి కామ్రేడ్ పశ్య కన్నమ్మ సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఐదు రోజుల క్రితం అనారోగ్య కారణాల చేత మృతి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పశ్య కన్నమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు కుటుంబం అనగానే గుర్తుకువచ్చేది పశ్య రాంరెడ్డి కుటుంబం అన్నారు. ఆయన సతీమణిగా పశ్య కన్నమ్మ సిపిఐ సిద్ధాంతానికి అనుగుణంగా జీవితాంతం పేద ప్రజలు, మహిళల పక్షాన పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగబద్ధ నిర్ణయాలను స్వాగతిద్దాం :**

భారతదేశ ప్రభుత్వం తీసుకునే రాజ్యాంగబద్ధమైన నిర్ణయాలను స్వాగతిద్దామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యవస్థను నష్టపరిచే భావజాలాన్ని వామపక్ష పార్టీ సమర్థించదన్నారు.

ఉగ్రవాద దాడులను అన్ని పక్షాలలాగే మానవతా వాదానికి వ్యతిరేకమైన హింసను ఖండిస్తున్నట్లు తెలిపారు. తుపాకుల ద్వారానే చరిత్ర మారుతుందనే సిద్ధాంతానికి తాము వ్యతిరేకమన్నారు. ప్రతి విషయానికి చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని సిపిఐ నమ్ముతుందన్నారు. కర్రెగుట్ట ఆపరేషన్‌ను వెంటనే నిలుపుదల చేయాలని, అక్కడున్న మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్‌లను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అజయ్ నాయక్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా ప్రధానకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, కౌలురైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం పోచంపల్లిలో ఓ శుభకార్యానికి ఎమ్మెల్సీ హోదాలో మొదటి సారిగా వచ్చిన ఆయనకు సిపిఐ మండల కార్యదర్శి గోడళ్ళ భూషణ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత పోచంపల్లికి రావడం ఇక్కడి ప్రాంతవాసుల ప్రేమను చూరగొనడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పబ్బు యాదయ్య, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు సర్కంటి సాయిలు, మండల సహాయ కార్యదర్శి మునునూరి రాములు, నాయకులు వలందాసు సోమయ్య, వంగరి నరసింహ, చింతకుంట్ల బుచ్చిరెడ్డి, గుర్రు బాలయ్య, సంగెం గణేశ, మూషం శివ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని బాలయ్య, మార్కండేశ్వర స్వామి, దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు, సంగీతంతో మానసిక ప్రశాంతత

### త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాల్లో మంత్రి జూపల్లి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టీవి, ఫోన్ల వల్లే నేటి యువత ఒత్తిడికి గురవుతున్నారని, క్రీడలు, సంగీతంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఎల్‌బిస్టేడియంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ వాగ్గేయకారులు త్యాగరాజస్వామి జయంతి ఉత్సవాల్లో జూపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్వాంసులు ఆలపించిన గాన కచేరిని ఆయన విన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. పలు కీలకవ్యాఖ్యలు చేశారు. త్యాగయ్య రచించిన పంచరత్నాలను వింటూ త్యాగయ్యని స్మరించుకోవడం ఎంతో గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గ్రామగ్రామాన త్యాగరాజ స్వామి కీర్తనలకు బహుళ ప్రచారం కల్పించడానికి తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక కృషి చేస్తామని చెప్పారు. ప్రముఖ సంగీత విద్వాంసులు ఆలపించిన త్యాగరాజ కీర్తనలు అలరించాయని మంత్రి వెల్లడించారు.

# నేటి నుంచి "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

బృందానిక నలుగురు చొప్పున
150 బృందాలు ఏర్పాటు
దక్షిణ తెలంగాణ మండలాల్లో
100 బృందాలు,
ఉత్తర, మధ్య తెలంగాణ మండలాల్లో
50 బృందాలు పర్యటన
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయాన్ని పూర్తిగా లాభాసాటిగా మార్చడం ద్వారా అరుగాలం శ్రమించే అన్నదాతలకు ఆర్థిక భరోసాతోపాటు కొండంత అండగా నిలిచేందుకు ప్రభుత్వం చేపట్టిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన 200 మంది శాస్త్రవేత్తలు, విద్యార్థులు కలిపి నలుగురు చొప్పున ఒక బృందంగా, మొత్తం 150 బృందాలుగా ఏర్పడి మొత్తం 1200 గ్రామాల్లో పర్యటించనున్నారు. మే 5 (నేటి) నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం జూన్ 13 వరకు కొనసాగనుండగా, దక్షిణ తెలంగాణ మండలాల్లో సుమారు 100 బృందాలు, ఉత్తర, మధ్య తెలంగాణ మండలాల్లో సుమారు 50 బృందాలు పర్యటించనున్నాయి. ప్రతి బృందం వారానికి ఒక్క గ్రామం చొప్పున 6 వారాల పాటు 6 గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించేందకు గాను వ్యవసాయశాఖ నుంచి ప్రత్యేకంగా నోడల్ అధికారుల ప్రభుత్వం నియమించింది.

**వారంలో ఒక రోజు చొప్పున ప్రతి బృందం 6 గ్రామాలు పర్యటన :**

ఈ బృందాలు వారంలోని పని దినాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎంపిక చేసుకున్న గ్రామాలలో పర్యటించనున్నాయి. ఆయా గ్రామాల్లో రైతు వేదికలు గాని, మరే ఇతర సౌకర్యవంతమైన ప్రదేశంలోగాని రైతులకు యూరియా వాడకం తగ్గించడం, రసాయనాలను జాగ్రత్తగా వాడటం, చెల్లింపు రశీదులను భద్రపరచడం, సాగు నీటి ఆదా, పంటల మార్పిడి, చెట్లను పెంచటంపై అవగాహన కల్పించనున్నాయి. ఒక్కో బృందం వారు రోజూవారి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళకు సూచనలు సలహాలు అందజేయనున్నాయి. ఇద్దరు శాస్త్రవేత్తలు, ఇద్దరు పరిశోధన విద్యార్థులు, నలుగురితో కూడిన బృందంతో వ్యవసాయ విద్యార్థులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర స్థానిక ప్రభుత్వ అధికారులు, అభ్యుదయ రైతులు, సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయంలోని అన్ని వ్యవసాయ కళాశాలలు, పాలిటెక్నిక్స్, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించనున్నారు. విశ్వవిద్యాలయంలోని ఉన్నత స్థాయి అధికారులతో పాటు వివిధ మండలాల్లోని సహ పరిశోధనా సంచాలకులు, కళాశాలల డీన్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారు.

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తుమ్మల**

నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల శ్రేయస్సు కోసం, రైతులకు వ్యవసాయ సంబంధిత వివిధ అంశాలపై అవగాహన కల్పించేదిశగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రైతన్నలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం ద్వారా వ్యవసాయ సంబంధిత అంశాలపై గల అనుమానాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు.

ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా శాస్త్రవేత్తలకు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా మరిన్ని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంటుందని మంత్రి వెల్లడించారు.



## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : టిజిఇ జాక్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే జూన్ 9వ తేదీ నుంచి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి(టిజిఇ జాక్) హెచ్చరించింది. 'ఈనెల 15న హైదరాబాద్‌తో సహా అన్ని జిల్లాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని, జూన్ 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వద్ద ప్రదర్శన, మహాధర్నా నిర్వహిస్తామని సదస్సు తీర్మానించింది. అప్పటికి ప్రభుత్వం స్పందిచకపోతే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతంచేస్తామని, మానవహారం, ప్రభుత్వ కార్యాలయాల ముందు సాముహిక భోజనాలు, రాష్ట్ర వ్యాప్తంగా పెన్‌డౌన్, సామూహిక సెలవులు ప్రకటించాలని సదస్సు నిర్ణయించింది. 'టిజిఇ జాక్' రాష్ట్ర సదస్సు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సదస్సుకు 33 జిల్లాల నుండి జెఎసి ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ బిల్స్‌ను క్లియర్ చేయాలని, ఐదు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, వేతన సవరణ కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకుని, 51 శాతం ఫిట్‌మెంట్, ఉద్యోగుల ఆరోగ్యం రక్షణ పథకాన్ని అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని సదస్సులో తీర్మానించారు. ఈ సదస్సులో టిజిఇజాక్ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు,అదనపు ప్రధాన కార్యదర్శి పి.దామోదర్ రెడ్డి, కోచైర్మన్లు జి.సదానందంగౌడ్, చావారవి, మధుసూధన్‌రెడ్డి, వి.రవీందర్‌రెడ్డి, దాస్యా నాయక్, ఎన్.తిరుపతి, వైస్‌చైర్మన్ ఎం.చంద్రశేఖర్‌గౌడ్,తిప్పర్తి యాదయ్య, అంజిరెడ్డి, ఉమారెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎస్.ఎస్.హుస్సేని(ముజీబ్) పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం

### నేడు వెంపటి సూర్యనారాయణ సంస్మరణ



వెంపటి సూర్యనారాయణ ఐదు దశాబ్దాల పాటు ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో తరచూ వినిపించిన పేరు. కార్యకర్తగా, నాయకునిగా ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో, నిజాయితీతో పనిచేసి కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు బలోపేతానికి కృషి చేశాడు. వైరా మండలం గొల్లెనపహాడ్ గ్రామంలో రైతాంగ కుటుంబంలో జన్మించిన వెంపటి సూర్యనారాయణ పిన్న వయస్సులోనే నాడు జరుగుతున్న స్వాతంత్ర్య సంగ్రామంలో పాలుపంచుకున్నాడు. పలు ఆందోళనల్లో పాల్గొన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన సూర్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యారు. కమ్యూనిస్టు పార్టీ చీలిన సమయంలో సిపిఎం వైపు మొగ్గిన ఆయన తిరిగి మాతృ సంస్థలో చేరి కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేశారు. నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్‌అలీ, పువ్వాడ నాగేశ్వరరావు, దొండపాటి వెంకయ్య, చావా వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి రాములు, పొరుపల్లి పుల్లయ్య, కర్నాటి కృష్ణయ్య, వాసిరెడ్డి వెంకటపతి, వెంపటి రాంకోటయ్య, తుళ్లూరి పెద్దసత్యం తదితరులతో కలిసి ఆయన పనిచేశారు. 1967లో మహ్మద్ రజబ్‌అలీ తదితరులు సిపిఎం నుంచి సిపిఐలో చేరేందుకు మిగిలిన పార్టీ బాధ్యులతో కలిసి సూర్యనారాయణ కృషి చేశారు. 1967 శాసనసభ ఎన్నికల సందర్భంగా పార్టీలో చేరక ముందే మహ్మద్ రజబ్‌అలీకి కంకి కొడవలి గుర్తుపై పోటీ చేసే అవకాశం కల్పించడంలో సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. రజబ్ అలీ గెలుపు కోసం అదే రీతిలో కృషిచేశారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శిగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషిచేసిన సూర్యనారాయణ ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బి తదితర సంస్థల్లో యూనియన్‌ను స్థాపించి బలమైన సంఘంగా తీర్చిదిద్దారు. సంఘ సభ్యులకు ఏ ఇబ్బంది కలిగినా తాను ఉన్నానంటూ వాలిపోయేవాడు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీ ఏ ప్రాంతంలో పనిచేసే బాధ్యత అప్పగించినా ఆ ప్రాంతంలో పనిచేస్తూ అందరి ప్రశంసలు పొందేవాడు. కొత్తగూడెంలో పనిచేస్తున్నప్పుడు సిద్ది వెంకటేశ్వర్లును పాల్వంచ ప్రాంతంలో నాయకునిగా తీర్చిదిద్దడంలోనూ సిపిఐని బలమైన పార్టీగా నిలపడంలోనూ ఆయన కృషి మరువలేనిది. జర్నలిస్టుగా పనిచేసేందుకు కొత్తగూడెంకు వచ్చిన కూనంనేని సాంబశివరావుకు స్థానిక పరిస్థితులను వివరించడమే గాక సిపిఐతో అనుబంధం ఏర్పడి నాయకునిగా ఎదిగేందుకు అవకాశం కల్పించారు. ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా అప్పటి జిల్లా కార్యదర్శి టివి చౌదరికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించిన ఆయన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా అప్పట్లో కూలీ రేట్ల పెంపు కోసం గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సైతం పనిచేశారు. పార్టీ నిధి సేకరణ విషయంలో సూర్యనారాయణ అందరికీ ఆదర్శం. నిధి సేకరణ కోసం గ్రామ గ్రామాన తిరుగుతూ నిధి వసూలు చేయడమే గాక ఆ నిధిని పార్టీ కార్యాలయానికి చేర్చేవరకు బాధ్యతగా వ్యవహరించే వారు. 1970, 1980 దశకాల్లో సాగిన భూ పోరాటాల్లో వెంపటి సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. పంచె కట్టుతో నిండైన రూపం గల సూర్యనారాయణ ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల తోడ్పాటు పొందే విషయంలోనూ ఆయనది ప్రత్యేకశైలి. చాలా కాలం సుదూర ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాల కోసం బస్సులోనే ప్రయాణించిన సూర్యనారాయణ ఆ తర్వాత టివిఎస్ మోపెడ్‌పై తిరిగేవారు. నిండు నూరేళ్లు పరిపూర్ణ జీవితాన్ని గడిపిన ఆయన స్వాతంత్ర్య సమరయోధునిగా, కమ్యూనిస్టు పార్టీలో శ్రామికజన నేతగా పేరొందారు. కుటుంబ సభ్యులను సైతం తన మార్గంవైపే నడిపించారు. వెంపటి ప్రకాష్, వెంపటి అరుణ్ లు ఎఐటియుసిలో పనిచేశారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ విస్తరణ, నిర్మాణంలో తనదైన ముద్ర వేసిన ఆయన ఇప్పటి ఆర్థిక స్థితిగతులను అప్పుడే వివరిస్తూ పార్టీ శిక్షణా తరగతుల్లో అర్థశాస్త్రం బోధించే వారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీపై తనదైన ముద్ర వేసిన సూర్యనారాయణ అమరుడు, ధన్యజీవి. ఆయన మార్గం సదా అనుసరణీయం.

**మాట కరుకు... మనస్సు సున్నితం : కూనంనేని సాంబశివరావు**

వెంపటి సూర్యనారాయణతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవి. నేను మొదటి విశాలాంధ్ర విలేకరిగా కొత్తగూడెం వచ్చినప్పుడు పార్టీ నిర్మాణ బాధ్యతల్లో ఆ ప్రాంతంలో ఉన్న ఆయన నన్ను ఇంటికి పిలిచి అప్యాయంగా మాట్లాడడంతోపాటు స్థానిక పరిస్థితులను, కమ్యూనిస్టు పార్టీ పంథాను వివరించారు. ముఖ్యంగా పాల్వంచ ప్రాంతంలో సిద్ది వెంకటేశ్వర్లు, నూతి వెంకట్రావు, వీసంశెట్టి వెంకటేశ్వర్లును కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా తీర్చిదిద్ది ఆ ప్రాంతంలో బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో విశేష కృషి చేశారు. సమస్యల పట్ల తన అభిప్రాయాన్ని నిష్కర్షగా ఉండే సూర్యనారాయణ ముక్కుసూటిగా వ్యవహరించే వారు. ఆయన మాట మాత్రం కరుకుగా ఉండేది కానీ మనస్సు మాత్రం సున్నితం.

నేను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ ఎదిగేందుకు సహకరించిన అనేక మందిలో సూర్యనారాయణ ఒకరు. వారి కుటుంబంతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవి. వారి కుటుంబ సభ్యులు కూడా కమ్యూనిస్టు భావాజలంతో పనిచేయడం అభినందనీయం. నేను సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడంలోనూ సూర్యనారాయణ కీలక భూమిక పోషించారు. మరణించి ప్రజల మధ్య జీవించే అరుదైన వ్యక్తులలో సూర్యనారాయణ ఒకరు. సంస్మరణ సందర్భంగా విప్లవజోహార్లు అర్పిస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితమవుతూ ...

# సాహితీ విహారి

## మతవాదాన్ని ధిక్కరించిన ఆజాద్

మతవాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బంగ్లాదేశ్ వంటి దేశంలో, మతానికి వ్యతిరేకంగా గళం విప్పే సాహసం అతి కొద్దిమందిలోనే ఉంటుంది. అలాంటి అరుదైన వారిలో ప్రముఖ కవి, నవలా రచయిత, విమర్శకుడు, భాషావేత్త, కాల మిస్టు హుమాయున్ ఆజాద్ (28 ఏప్రిల్ 1947–12 ఆగస్టు 2004) ఒగరు. ఢాకా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేసిన ఆజాద్ నవలలు, కథలతోపాటు 70కి పైగా వ్యాసాలు రాశారు రాశారు. బెంగాలీ భాషాశాస్త్రానికి ఆయన చేసిన కృషికిగాను 1986లో ఆయనకు బంగ్లా అకాడమీ సాహిత్య పురస్కారం లభించింది. 2012లో, బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు మరణానంతరం 'ఎకుషే పడక్'ను ప్రకటించింది. బిక్రం పుర్‌లోని రార్హిఖల్ గ్రామంలో జన్మించిన ఆజాద్ అసలుపేరు హుమాయున్ కబీర్. ఈ గ్రామం ప్రస్తుతం మున్షిగంజ్ జిల్లాలోని శ్రీనగర్ పరిధిలో ఉంది. ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్ చంద్ర బోస్ కూడా అదే గ్రామంలో జన్మించాడు. ఆజాద్ 1962లో సర్ జగదీష్ చంద్ర బసు ఇన్‌స్టిట్యూట్ నుండి సెకండరీ పరీక్ష, 1964లో ఢాకా కళాశాల నుండి హయ్యర్ సెకండరీ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. 1967, 1968లో సంవత్సరాల్లో వరుసగా ఢాకా విశ్వవిద్యాలయం నుండి బెంగాలీ భాష, సాహిత్యంలో బిఎ, ఎంఎ డిగ్రీలను పొందాడు. 1976లో ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయం నుండి 'బంగ్లాలో ప్రోనా మినలైజేషన్' అనే తన థీసిస్‌ను సమర్పించి భాషాశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తిచేశాడు. నారాయణగంజ్ జిల్లా మేజిస్ట్రేట్ నుంచి అనుమతి పొందిన ఆయన, 28 సెప్టెంబర్ 1988న ఇంటిపేరును కబీర్ నుండి ఆజాద్‌గా మార్చుకున్నాడు. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత, 1969లో చిట్టగాంగ్ కళాశాలలో చేరడం ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించాడు ఆజాద్. 1970 ఫిబ్రవరి 11న చిట్టగాంగ్ విశ్వవిద్యాలయంలో, అదే ఏడాది డిసెంబర్‌లో జహంగీర్‌నగర్ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా చేరాడు. 1978 నవంబర్ 1న ఢాకా విశ్వవిద్యాలయంలో బెంగాలీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యాడు. 1986లో ప్రొఫెసర్ పదవికి పదోన్నతి పొందాడు. ఉపాధ్యాయుడిగా ఒకవైపు తన వృత్తిని కొనసాగిస్తూనే, మరోవైపు సాహిత్యం పైన కూడా దృష్టి కేంద్రీకరించాడు. 1968–1972 మధ్యకాలంలో ఆజాద్ రాసిన కవితల సంకలనం 1973లో 'అలాయుకిక్ ఇస్టిమార్'గా ప్రచురితమైంది. అదే సంవత్సరం ఆజాద్ ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయం నుండి భాషాశాస్త్రంలో పిహెచ్‌డి చదవడానికి స్కాట్లాండ్‌కు వెళ్ళాడు. 1979లో 'ఒనోబోరోటో తుషార్‌పత్' అనే చిన్న కథ రాశాడు. ఢాకా విశ్వవిద్యాలయ సహచరుడు లతీఫా వివాహం కోహినూర్‌తో జరిగిన తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నుంచి ప్రేరణ పొందిన ఆజాద్ ఆ కథ రాశాడు. బ్రిటన్‌లో ఒక రోజు, ఆజాద్ తన భార్యతో కలిసి భారీ హిమపాతం సమయంలో కారు నడుపుతున్నప్పుడు ఎదురైన అనుభవాలను కూడా అతను చిన్న కథాంశంగా మార్చుకున్నాడు. చాలా సంవత్సరాల తర్వాత ఆజాద్ ఈ చిన్న కథను తన 1996 పుస్తకం 'జాదుకోరేర్ మృత్యు' సంకలనంలో చేర్చాడు. ఈ పుస్తకం అతను స్వయంగా రాసిన ఐదు చిన్న కథల సంకలనం. రచనా వ్యాసాంగాన్ని కొనసాగిస్తూ, 1980ల చివరి నాటికి, ఆయన సమకాలీన సామాజిక రాజకీయ అంశాలపై దృష్టి సారించాడు. వార్తాపత్రికలలో కాలమ్ రాయడం ప్రారంభించాడు. ఆయన వ్యాఖ్యానాలు 1990 దశకాల్లో బహుళ ప్రాచుర్యం పొందాయి. ఆ వ్యాఖ్యానాల సంఖ్య పెరిగే కొద్దీ పుస్తకాలుగా ముద్రితమయ్యాయి. 1990 దశకంతోపాటు, 2000 దశకం ప్రారంభంలోనూ ఆయన ప్రముఖ నవలా రచయితగా కొనసాగాడు. 1992లో ఆజాద్ బెంగాలీలో మొదటి సమగ్ర స్త్రీవాద పుస్తకాన్ని 'నరీ' (మహిళ) పేరుతో ప్రచురించారు. నరీ ఒక గ్రంథంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంత మంది ఈ పుస్తకాన్ని స్వాగతించగా, మత ఛాందసులు మాత్రం విమర్శలు గుప్పించారు. ఎవరి అభిప్రాయాలు ఎలావున్నా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం తర్వాత మొదటి పూర్తి స్థాయి స్త్రీవాద పుస్తకంగా ఈ నవల గుర్తింపు సంపాదించింది. ఈ రచనలో ఆజాద్ బ్రిటిష్ రాజ్ యొక్క ఇద్దరు ప్రసిద్ధ బెంగాలీ సామాజికరాజకీయ సంస్కర్తలు.. రాజా రామ్మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ మహిళాభ్యుదయానికి చేసిన కృషిని ఆజాద్ ప్రస్తావించాడు. ప్రసిద్ధ బెంగాలీ కవి, నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్, 19వ శతాబ్దపు ప్రసిద్ధ బెంగాలీ నవలా రచయిత బంకిం చంద్ర ఛటర్జీపై విమర్శనాస్త్రాలు గుప్పించడం అప్పట్లో చర్చనీయాంశమైంది. మహిళల పట్ల సమాజం వ్యవహరిస్తున్న తీరును, పితృస్వామ్య విధానాన్ని, పురుషాధిక్యాన్ని ఆజాద్ తన రచనలో ఎండగట్టాడు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై సమాజాన్ని నిలదీశాడు. పాలకులను ప్రశ్నించాడు. సహజంగానే బంగ్లాదేశ్ పాఠకుల్లో కొంత మంది 'నరీ' నవలను తీవ్రంగా విమర్శించారు. కానీ, ఎక్కువ మంది ఆయన వైఖరిని సమర్థించారు. మతం పేరుతో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పినందుకు ప్రశంసించారు. అయితే, మతవాదుల ఒత్తిడి కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం 1995లో ఈ పుస్తకాన్ని నిషేధించింది. ఆజాద్ దేశ హైకోర్టులో జరిపిన చట్టపరమైన పోరాటంలో గెలిచిన తర్వాత, 2000లో నిషేధాన్ని ఎత్తివేశారు. ఆయన 1994లో తన మొదటి నవల 'చప్పన్నో హజార్ బోర్గోమైల్' ('యాభై ఆరు వేల చదరపు మైళ్ళు, బంగ్లాదేశ్ ప్రాంతం')ను ప్రచురించారు. ఈ నవల 1980ల దశాబ్దంలో బంగ్లాదేశ్‌లో సైనిక పాలనను వివరిస్తుంది. బంగ్లాదేశ్ సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధాల ఆధారంగా రాసిన తన రెండవ నవల 'సబ్ కిచు భేనే పరే' (1995) ఆయనకు ప్రత్యేక గుర్తింపును సంపాదించిపెట్టింది. 'ఏక్ థీ ఖునేర్ స్వప్న' ('ఒక హత్య కలలు కనడం') అనే ప్రేమ ఆధారిత నవలను కూడా ఆజాద్ రాశాడు. దీనిలో ప్రధాన పురుష పాత్రధారి ఢాకా విశ్వవిద్యాలయంలోని సలీముల్లా ముస్లిం హాల్‌లో ఆజాద్ సహ విద్యార్థిదే కావడం విశేషం. ఇది 2004లో ప్రచురణ పొందిన ఆజాద్ చివరి నవల. అదే ఏడాది ఆయన మరణించాడు. ఆయన రాసిన ఇతర ముఖ్యమైన నవలలు 'కోబి ఒథోబా దొండిటో ఔపురుష్', 'నిజర్ షోంగే నిజర్ జిబోనేర్ మోధు'. వీటిలో మొదటిది 20వ శతాబ్దపు చివరిలో బంగ్లాదేశ్ పురుష కవి జీవితం ఆధారంగా రూపొందించబడింది. అతను చాలా తక్కువ వయసుగల మహిళతో సహజీవనం చేసిన తర్వాత కుల బహిష్కరణకు గురవుతాడు. ఇందులోని ఇతివృత్తం ఆజాద్ యుక్తవయసును, అతని సొంత గ్రామీణ జీవితం నుంచి ప్రేరణ పొందింది. ఆజాద్ రాసిన మరో ప్రసిద్ధ నవల 'ఫాలి ఫాలి కోరే కటా చంద్'. ఇందులో ప్రధాన మహిళా కథానాయకి పాత్ర షిరిన్ విద్యావంతురాలు. అయితే, ఎప్పుడూ ప్రగల్భాలు పలుకుతూ ఉంటుంది. దుష్ప్రవర్తనతో వ్యవహరించి, భర్తను విడిచిపెడుతుంది. తర్వాత కాలంలో ఆమె వ్యభిచార వృత్తిలోకి దిగుతుంది. బంగ్లాదేశీ మహిళల్లో ఉన్న మరో కోణాన్ని ఆయన ఈ నవలలో ఆవిష్కరించాడు. మహిళల తరపున వకాల్తా పుచ్చుకొని, వారి అభ్యున్నతిని కోరే రచనలేకాదు... వారు అనుసరిస్తున్న అసాంఘిక విధానాలను కూడా ఆజాద్ తన రచనల్లో ప్రస్తావించాడు. ప్రశ్నించాడు. నిజాన్ని నిర్భయంగా వెల్లడించే తత్వం ఉన్న ఆజాద్ రచనల్లో టీనేజ్ సాహిత్యం కూడా ఉంది. 'లాల్ నీల్ దీపబలి' అనే ఉపన్యాస పుస్తకం ఆయన టీనేజ్ సాహిత్యంలో ప్రసిద్ధి చెందింది. ఈ పుస్తకం టీనేజ్ వయస్సు గల బాలురు, బాలికలను దృష్టిలో ఉంచుకొని రాశాడు. కౌమారదశలోని బంగ్లాదేశ్ బాలురు, బాలికలకు బెంగాలీ సాహిత్య చరిత్ర గురించి క్లుప్తంగా బోధించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆజాద్, ఆ దిశగానే కొన్ని రచనలు చేశాడు. బంగ్లాదేశ్ సాహిత్యంలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.




### మతవాదుల అసహనం

మహిళల స్వేచ్ఛను కోరడం... పురుషాధిక్యతను ప్రశ్నించడం... హేతుబద్ధంగా ఆలోచించాలని పిలుపునివ్వడం ఆజాద్ చేసిన నేరాలుగా పరిగణించిన మతవాదులు ఆయనపై అసహనం ప్రదర్శించారు. మత ద్రోహిగా ముద్ర వేశారు. 2004 ఫిబ్రవరి 27న, వార్షిక బంగ్లా అకాడమీ పుస్తక ప్రదర్శన సందర్భంగా ఢాకా విశ్వవిద్యాలయ ప్రాంగణం సమీపంలో, ఇద్దరు దుండగులు ఆజాద్‌పై కత్తులతో దాడి చేశారు. అతని దవడ, మెడ దిగువ భాగంతోపాటు చేతులపై అనేకసార్లు పొడిచారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆజాద్‌ను ప్రాథమిక చికిత్స కోసం సమీపంలోని ఢాకా మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటి బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి ఖలీదా జియా ఆదేశం మేరకు, ఆజాద్‌ను ఆ వెంటనే మెరుగైన చికిత్స కోసం ఢాకాలోని కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్ (సి ఎం హెచ్)కి, ఆ తర్వాత థాయిలాండ్‌లోని బుమ్రున్‌గ్రాడ్ ఇంటర్నేషనల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ఆయన కోలుకున్నాడు. 2003లో 'ది డైలీ ఇత్తేఫాక్' వార్తాపత్రిక పండుగ (ఈద్) ప్రత్యేక సంచికలో ఆజాద్ నవల 'పాక్ సర్ జామిన్ సాద్ బాద్'లోని కొన్ని భాగాలు ప్రచురితమయ్యాయి. అప్పటి నుంచి ఆయనపై మతవాదుల ఆగ్రహం పెరిగింది. పరిస్థితులు గమనించిన ఆజాద్ తనకు ప్రాణహాని ఉందని పలు సందర్భాల్లో ఆందోళన వ్యక్తం చేశాడు. మరుసటి సంవత్సరమే దాడి జరగడంతో, అతని భయం నిజమైంది. ఆజాద్ తన నవలలో, అతను బంగ్లాదేశ్‌లోని ఇస్లామిక్ తీవ్రవాదుల రాజకీయ భావజాలాలను తీవ్రంగా విమర్శించాడు. వారి విధానాలను తప్పుబట్టాడు. అప్పటి నుంచే ఇస్లామిక్ ఛాందసవాదుల నుండి వివిధ రకాలుగా బెదిరింపులు ఎదురయ్యాయి. దాడికి వారం ముందు, బంగ్లాదేశ్ పార్లమెంటు సభ్యులలో ఒకరైన దెల్వార్ హొస్సేన్ సయీది పార్లమెంటులో మాట్లాడుతూ, ఆజాద్ రాజకీయ వ్యంగ్య చిత్రం 'పాక్ సర్ జమిన్ సద్ బాద్'ను నిషేధించాలని డిమాండ్ చేశాడు ఈ రకమైన పుస్తకం కోసం బంగ్లాదేశ్ దైవదూషణ చట్టాన్ని కూడా విధించాలని అన్నాడు. 2006లో, ఫండమెంటలిస్ట్ సంస్థ జమాతుల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జెఎంబి) నాయకులలో ఒకరు, తన కార్యకర్తలు రచయిత ఆజాద్‌పై దాడి చేశారని, అలాగే మరో రెండు హత్యలు, బాంబు పేలుళ్లు, 2002లో సినిమా థియేటర్లపై దాడులు చేశారని ఆర్ఎబి విచారణాధికారుల ముందు అంగీకరించాడు. కాగా, దాడికి గురైన తర్వాత ఆజాద్ కోలుకున్నట్టు కనిపించినప్పటికీ, అతని ఆరోగ్యం క్షీణించిందని కొందరు అంటారు. కారణాలు తెలియక పోయినా, 2004 ఆగస్టు 12న, ఆజాద్ జర్మనీలోని మ్యూనిచ్‌లోని తన అపార్ట్‌మెంట్‌లో చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. పంతొమ్మిదవ శతాబ్దపు జర్మన్ శృంగార కవి హెన్రిచ్ హీన్‌పై పరిశోధన చేయడానికి ఒక వారం క్రితమే అతను మ్యూనిచ్ చేరుకున్నాడు. ఒక పుస్తక ప్రదర్శనలో అతనిపై ఇస్లామిస్టులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన చాలా నెలల తర్వాత అతను ఎవరూ ఊహించని రీతిలో ప్రాణాలు కోల్పోవడంతో అతని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. అతని మరణంపై దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ మరణంలో మునుపటి హత్యకు ప్రయత్నించిన తీవ్రవాదుల పాత్ర ఉందని ఆరోపించారు.

### నెరవేరని చివరి కోరిక..

ఆజాద్ చివరి కోరిక నెరవేరనే లేదు. జీవించి ఉన్నప్పుడు అతను తన మరణం తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు దానం చేయాలనే కోరికను వ్యక్తం చేశాడు. అయితే, అతను జర్మనీలో మృతి చెందడంతో, పార్థివ శరీరం జర్మనీ నుండి బంగ్లాదేశ్ చేరుకోవడానికి చాలా రోజులు పట్టింది. దీనితో వైద్యులు అతని శరీరాన్ని వైద్య పరిశోధన కోసం తీసుకోవడానికి నిరాకరించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో, ఆజాద్ మృత దేహాన్ని బంగ్లాదేశ్‌లోని అతని గ్రామం రార్హిఖల్‌లో ఖననం చేశారు.

## సాహిత్య వికాసం..



సాహిత్యం అనేది భావోద్వేగాలకు, ఆలోచనలకు, సృజనాత్మకతకు రూపకల్పన. ఒక సమాజం యొక్క సంస్కృతి, జీవనవిధానాలు, మానవ విలువలు సాహిత్యంలో ప్రతిబింబిస్తాయి. కాలంతో పాటు సాహిత్యమూ మారుతుంది, అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రక్రియే సాహిత్య వికాసం. ఇది కాలానుగుణంగా అభివృద్ధి చెందిన భావనలు, శైలులు, విధానాల సమాహారం. ప్రతి యుగానికీ తన ప్రత్యేకమైన సాహిత్య ధోరణి ఉంటుంది. ఉదాహరణకి, పురాణ యుగంలో మతపరమైన సాహిత్యం ప్రధానమై ఉండగా, మధ్య యుగంలో భక్తి సాహిత్యం వికసించింది. ఆధునిక యుగంలో వ్యక్తి స్వేచ్ఛ, సమాజపరమైన సమస్యలు సాహిత్యంలో ప్రధాన్యం సంతరించుకుంటున్నాయి. సాహిత్య వికాసానికి అనేక అంశాలు దోహదపడతాయి. సమాజంలో జరిగిన మార్పులు, రాజకీయ పరిణామాలు, సాంకేతిక అభివృద్ధి, ప్రపంచదృష్టి ప్రభావం వల్ల సాహిత్యం అభివృద్ధి చెందింది. మునుపటి కాలంలో ముక్త కవిత్వం కనిపించకపోయినా, నేడు భావప్రధానం, స్వేచ్ఛాపూరిత రచనలు విస్తృతమయ్యాయి. 19వ శతాబ్దంలో తెలుగు సాహిత్యంలో పాశ్చాత్య ప్రభావం, నూతన ఆలోచనలు ప్రవేశించాయి. శ్రీశ్రీ, విశ్వనాథ సత్యనారాయణ, గురజాడ అప్పారావు వంటి మహానుభావులు సాహిత్యాన్ని ప్రజల సమస్యల వైపు మళ్లించారు. సాహిత్య వికాసం మనిషి మనసు వికాసానికి మార్గం. ఇది సమాజానికి దిశానిర్దేశం చేయగల శక్తి కలిగి ఉంది. సాహిత్యాన్ని అభ్యసించడం వల్ల మనలో భావనా శక్తి, విశ్లేషణ శక్తి, మానవీయ విలువలు పెరుగుతాయి. స్థూలంగా చెప్పాలంటే, సాహిత్య వికాసం అనేది నిరంతర ప్రయాణం. కాలాన్ని అనుసరించి, మారుతున్న అవసరాలను ప్రతిబింబిస్తూ సాహిత్యం అభివృద్ధి చెందుతుంది. అందువల్ల, సాహిత్యాన్ని మనం అభివృద్ధి చేస్తూ, ప తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిదీ.

## ఆనంద వనంలో విహరింపజేసేదే అసలైన కవనం!


కళాత్మక వర్ణన, ప్రమోదంగా కథను చెప్పడం, సామాజిక అవలక్షణాలను వేలెత్తి చూపడం, హృదయాలను దోచుకోవడం, మానవ వెతలను బయట పెట్టడం, మెదడును ఉత్తేజపరచడం, మానవాళి చైతన్యపరచడం, మానవ ఆలోచనలకు రూపం ఇవ్వడం, ప్రజలను ఐక్యం చేయడం, మానసిక ఉద్వేగానికి ఊతం ఇవ్వడం, భావోద్వేగాలను వ్యక్తం చేయడం, మానవీయ విలువలకు పట్టం కట్టడం, భాషాభిమానం పెంచడం లాంటి పలు ముఖ్యమైన ప్రయోజనాలు కలిగిన అక్షర పదకేళి కవిత్వం. కవిత్వంలో దాగి ఉన్న అనంత శక్తిని ప్రజలకు అవగాహన పరచడానికి యునెస్కో ప్రయత్నిస్తున్నది. భాషకు సరిహద్దులు లేవు, కవిత్వానికి వివక్ష లేదు. ఏ భాషలోనైనా కవిత్వానికి పెద్ద పీట వేయబడింది. కవిత్వ పఠనం విజ్ఞాన, వినోద, జ్ఞానోదయ, వారసత్వాల ఊట బావి వలె ప్రాధాన్యం ఇవ్వబడింది. మన సాంస్కృతిక వారసత్వాలకు పట్టం కట్టడం, భాషా వైవిధ్యాలకు మరో రూపం ఇవ్వడం కవిత్వంతో సుసాధ్యం అవుతున్నాయి. అంతరించే దుస్థితిలో ఉన్న భాషలకు ఊపిరి పోవడానికి కవిత్వం ఓ మంచి సాధనంగా మారింది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన అసమానతల తొలగింపు, నాణ్యమైన విద్య, ప్రపంచ శాంతి, సమ న్యాయం, సుస్థిర సంస్థల స్థాపన లాంటివని సుసాధ్యం చేయడంలో కవికడత్వం కూడా దోహదపడుతున్నది. ప్రపంచ కవిత్వ దినోత్సవం రోజున కవులు, కవిత్వ పోషకులు, ముద్రన యంత్రాంగాలను గుర్తించడానికి ప్రపంచ కవిత్వ దినం వేదికలు పని చేస్తున్నాయి. స్థానిక సమస్యల నుంచి అంతరిక్షం వరకు, రవి చూడని ప్రదేశాల నుంచి కవి చూసే అదృశ్య దృశ్యాల వరకు అన్ని కవికి కవితా వస్తువులే. మంచిని మెచ్చుకోవడం, లోపాలను వేలెత్తో చూపడం, ప్రకృతి అందాలను వర్ణించడం, ప్రజలను చైతన్య పరచడం, సృజనకు పట్టం కట్టడం, భాష అందాలను ఆవిష్కరించడం, ప్రపంచ మానవాళి ఏకం చేయడం, కవుల మనోభావాలను తెలుసుకోవడం లాంటి అనేక ఉపయోగాలు కలిగిన కవిత్వాలను రాయడం లేదా చదవడం మన జీవనశైలిలో భాగం కావాలి.

### సాహితీ పదనిసలు

- ఒకే రచయిత రాసిన అత్యంత పెద్ద లేదా విస్తారమైన గ్రంథం ఏమిటో తెలిసా? 'మహాభారతం'. వ్యాసుడు రచించిన ఈ భారతీయ ఇతిహాసంలో 100,000 శ్లోకాలు, 18 లక్షల పదాలు ఉన్నాయి.
- ఎవరైనా ఒకే రకమైన రచనలు చేస్తారా? అంటే లేదనే చెప్తారు. రకరకాల ఇతివృత్తాలను ఎన్నుకుంటారు. నవసరాలను పండించే రీతిలో రచనలు ఉండాలని కోరుకుంటారు. కానీ, నోరా రాబర్ట్స్ మాత్రం ఈ జాబితాలో చేరడు. ఎందుకంటే, అతనికి రోమాంటిక్ (శృంగార) రచనలు చేయడం అంటే ఇష్టం. రచయితగా అతను ఏకంగా 225 రోమాంటింగ్ నవలలు రాశాడు. ప్రపంచ వ్యాప్తంగా అతని పుస్తకాలు 50 కోట్లు అమ్ముడయ్యాయి. అంటే, ఒకే తీరులో అన్ని నవలలు వాసినా, వేటి ప్రత్యేకత వాటివే.
- చాలాకాలం సైన్స్ ఫిక్షన్ నవల్లో శ్వేత జాతీయులదే పైచేయిగా కొనసాగింది. 1969లో నల్ల జాతీయుడైన శామ్యూల్ ఆర్. డెలానీ గొప్ప సైన్స్ ఫిక్షన్ నవల రాశాడు. అతని రచించిన 'ది బ్లాక్ కారిడార్' సంచలనం రేపింది. అమ్మకాల ప్రభంజనం సృష్టించింది.
- అమెరికాలో నిషేధానికి గురైన తొలి నవల 'ది న్యూ ఇంగ్లీష్ కానన్'. మత ఛాందస వాదానికి, కరడుగట్టిన విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టేదిలా ఉందనే కారణంగా, ఆ నవలను 1637లో నిషేధించారు.
- జర్మనీలో 1663లో ప్రారంభమైన 'ఎర్బౌలిచె మొనాథ్స్ అన్‌టెరెడగన్'ను ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన సాహితీ పత్రికగా పేర్కొంటారు. అయితే, మరికొందరి వాదన ప్రకారం, 1684లో మొదలైన ఫ్రెంచ్ పత్రిక 'నొవెలెస్ డి లా రెబెక్ డిఎస్ లెట్టర్స్'ను మొదటి సాహితీ పత్రిక. సాధారణంగా ఇప్పుడు మార్కెట్‌లో కనిపించే వార, మాస పత్రికలకు మాతృకగా 1741లో లండన్ కేంద్రంగా వెలువడిన 'ది జెంటిల్మన్స్ మ్యాగజైన్'ను పేర్కోవాలి. సాహిత్యంతోపాటు, సామాజిక అంశాలతో కూడిన వ్యాసాలు, కథనాలు అందులో ఉండేవి. అమెరికాలోని 'ది అట్లాంటిక్ మంత్లీ' మ్యాగజైన్‌ను 1857లో ప్రారంభించారు. గత 165 సంవత్సరాలుగా ఈ పత్రిక వెలువడుతునే ఉంది.

## 62 దేశాల్లో అధికార భాషగా ఇంగ్లీషు!

ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన 190కి పైగా ఉన్న దేశాలలో 62 దేశాలలో మాత్రమే ఇంగ్లీషు అధికార భాషగా కాకపోయినా, పరోక్షంగానైనా అధికార భాషగా చెలామణి అవుతోంది. ఈ అరవైరెండు దేశాలలో కోటికి పైగా జనాభా ఉన్నవి 21 దేశాలు. 75 లక్షలనుంచి 10 లక్షల జనాభా ఉన్నవి 14 దేశాలు. ఒక వెయ్యి నుంచి 8 లక్షల జనాభా ఉన్నవి 27. ఈ దేశాలు చాలావరకు బ్రిటిషు వలస పాలనలో మగ్గిన దేశాలే. ఐతే వీటిలో 24 దేశాలు ఆఫ్రికా ఖండంలోనూ, 15 దేశాలు మధ్య అమెరికా ఖండంలోనూ, ఆస్ట్రేలియా ఖండ దరిదాపుల్లో 15 దేశాలూ, ఆసియా ఖండంలో 6 దేశాలు, ఐరోపాలో 2 దేశాలూ ఉన్నాయి. ఐతే వీటిలో ఇండియా, పాకిస్తాన్, నైజీరియా, బంగ్లాదేశ్, ఫిలిప్పైన్స్, ఇథియోపియా లాంటివి తప్పించి మిగిలినవన్నీ చిన్నా చితకా దేశాలే. బ్రిటిష్ వలసవాద ఆధిపత్యపు పీడనలో నలిగిన దేశాలే ఇవి. ఇంకా ఆనాటి వలసవాద అవశేషంగా మిగిలిన ఆనవాలే ఇంగ్లీషు. చాలావరకూ ఈ దేశాలలో వాళ్ల సొంత భాషలే మాట్లాడుతున్నా అధికారిక కార్యకలాపాలూ ఉన్నత విద్య మొదలైనవి మాత్రం ఇంగ్లీషులోనే. వీటిలో చాలా దేశాలలో ఇంగ్లీషును పక్కన పెడదామని ఎన్ని ప్రణాళికలు వేసుకొన్నా ఆర్థిక వేసులుబాటు లేని కారణాలతోనూ, అంతర్గత రాజకీయ సామాజిక కారణాలచేతనూ ఇంగ్లీషును భరించక తప్పటం లేదు. ఆసలు విషయం ఏమంటే ఇంగ్లీషు సొంత భాషగా మాట్లాడే దేశాలైన ఇంగ్లండు, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండులలో ఇంగ్లీషు ఈ నాటికీ అధికార భాషగా గుర్తింపుకు నోచుకోలేదు. ఆసియా ఖండంలో మొత్తం 50 దేశాలు ఉండగా 15 దేశాలలో మాత్రమే పాఠశాలవిద్యలో స్థానిక భాషలతోబాటు ఇంగ్లీషు మాధ్యమం కూడా వాడుకలో ఉంది. వీటిలో కోట్లల్లో జనాభా ఉన్న భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాలులూ, లక్షలలో మాత్రమే జనాభా ఉన్న హాంకాంగ్, లావోస్, సింగపుర్, కువైట్, ఖాతర్, బహ్రైన్, భూటాన్, బ్రునేయ్, మాల్దీవులు ఉన్నాయి. నిన్న మొన్నటివరకు నేరుగా బ్రిటిషు వలస దేశాలుగా ఉండమే దీనికి ప్రధాన కారణం. మొత్తం 439 కోట్లమందిలో మూడింట ఒకవంతు మాత్రమే ఇంగ్లీషు మాధ్యమానికి మారినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఇక ఐరోపా ఖండంలో ఉన్న 49 దేశాలలో ఐర్లాండు, ఐస్లాండు ఇంకా రెండు మూడు చిన్నా చితకా దేశాలు తప్పితే అన్నీ పాఠశాలవిద్య మాతృభాషామాధ్యమంలోనో లేక స్థానిక భాషలలోనో విద్యా బోధన జరుపుతున్నాయి. అయితే, నెదర్ ల్యాండ్స్ (డెన్మార్క్), స్వీడన్, ఫిన్‌లాండ్ జనాభాలో 70నుంచి 90శాతం మంది ఇంగ్లీషును రెండవభాషగా మాట్లాడతారు. మిగిలిన ఐరోపా దేశాలలో 5520 శాతం మంది మాత్రమే ఇంగ్లీషు మాట్లాడగలరు.56 దేశాలతో సుమారు 120 కోట్ల జనాభాతో ఉన్న ఆఫ్రికా ఖండంలో 70 శాతం ప్రాథమిక విద్య 200 కి పైగా ఉన్న ప్రధాన మాతృభాషలలోనే ఉంది. ఐతే మాధ్యమిక స్థాయి నుండి విద్యబోధన అంతా ఇంగ్లీషు, ఫ్రెంచి, కొన్నిసార్లు యొరుబా, స్వాహిలీ భాషలలోనే జరుగుతోంది. ఉత్తర దక్షిణ అమెరికా ఖండాలలో మొత్తం 35 దేశాలు ఉండగా అమెరికా (సం.రా.), కెనడా లాంటి వాటితో కలుపుకొని మొత్తం 12 దేశాలలో ఇంగ్లీషు అధికార భాష. మిగిలిన దేశాలన్నింటా స్పానిషు, పోర్చుగీసు, ఫ్రెంచి లాంటి ఐరోపా భాషలూ, అమెరికనిండియన్ భాషలైన గ్వరానీ, క్వెచువా, అయమార లాంటివి ఉన్నాయి. ఆస్ట్రేలియాఓషేనియా పరిధిలో ఉన్న 14 దేశాలలో ఏ దేశంలోనూ అధికార భాషగా ఆంగ్లం లేకపోయినా వాస్తవానికి అధికార భాషగా ఇంగ్లీషు చలామణిలో ఉంది. ఆస్ట్రేలియా, పపువాన్యూగినీ, న్యూజిల్యాండు తప్పితే మిగతావి మిలియను జనాభా దాటని చిన్న దేశాలే. పపువాన్యూగినీలో ఇంగ్లీషు మాట్లాడగలిగినవారి జనాభా రెండు శాతంకంటే తక్కువే. న్యూజిల్యాండులో మావోరి అధికారభాష. అయితేం అన్నింటా ఇంగ్లీషుదే వాస్తవ అధికారం. ఇక ఆర్థిక విషయాలు చూద్దాం. నిరక్షరాస్యులతో పోల్చితే, ప్రాథమికవిద్య నేర్చినవారి వ్యక్తిగత ఆదాయం 20 శాతంవరకూ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. జాతీయ నమూనా సర్వేక్షణలో సేకరించిన సమాచార విశ్లేషణలో ప్రతి ఏటా చదువుకున్న చదువు పురుషులలో 8 శాతం, మహిళలలో 10 శాతంవరకూ ఉత్పాదకతను పెంచుతోంది అని తెలిసింది (ప్రోబ్ నివేదిక, 1998). అందరికీ చదువుకు మాతృభాషా మాధ్యమమే సులువైన సాధనమూ మార్గం.



ఈ వారం కవితలు

### జోహార్లు ! పశ్య కన్నమ్మ

ఏ మహనీయుల స్ఫూర్తి
నిను మలిచె వీరవనితగా
ఓ పశ్య కన్నమ్మ
ఏ బడుగు జీవుల గోడు
నిను నడిపెనో ఎర్ర జెండా వైపు
మా కామ్రేడు కన్నమ్మ నిన్ను..

పగబట్టి పల్లెల్లో దాడులు
చేసేటి దొరలు రజాకారులు
గుండాల నెదిరించి నేలకొరిగిండు.
నీ అన్న శంభిరెడ్డి ఓతల్లి కన్నమ్మ నాడు

అదిగదిగో ఆనాడే శత్రు వర్గంబుపై
శపథంబు పూని పోరు బరిలోన
దూకిన పులి బిడ్డవు నీవమ్మా
మా కామ్రేడు పశ్య కన్నమ్మ నీవు..

పోరాట యోధుడు పశ్య
రామరెడ్డికే అర్ధాంగివై నీవు..
సాయుధ సమరాల కలిసి మెలిసి
అడుగు లేసిన వీరవనితవు నీవమ్మా..

దొరలు రజాకారుల గుండాల
గడ గడ లాడించిన ధర్మబిక్షం
భీమిరెడ్డి దొడ్డా చింతల పూడి
బొబ్బరాములమ్మ పద్మమ్మల
బాటలో నడిచినావు.
జోహార్లు జోహారులు
పశ్య కన్నమ్మ నీకు
విప్లవ జోహార్లు
పశ్య కన్నమ్మ నీకు

– బొమ్మగాని నాగభూషణం
9849622633

### రక్త కన్నీరు




పాక్ ఉగ్రవాదం పంజా విప్పి
సరి హద్దుదాటిన విషపు నీడ
ప్రకృతి ప్రశాంత ప్రదేశమంతా
నర మేధపు వికృత రాక్షస జాడ
ఇప్పుడు&..(హిమాలయ శిఖరాల నీడలో,
పైన్ వృక్షాల పహారాలో
సందర్శకుల మనసులు దోచే
కాశ్మీరు సుందర వదనం
రక్త కన్నీరుతో తడిసిన గాయం

డాల్ సరస్సు నీలి కలల సౌరభం
గాంధ్రింపుల కాల్పులలో కన్నీరైన దృశ్యం
చినార్ ఆకులు రక్తసిక్తమయంగా
శిశిరం రాకుండనే రాలుతున్న దృశ్యం
(పుష్పాల లోయలో గులాబీల సుగంధం) తు
పాకీ మంటల్లో కాలి బూడిదైది
శాంతి పావురం ఆకాశంలో గాయపడి (చిరిగిన
రెక్కలతో నేల రాలి పోయింది

చినార్ చెట్ల ప్రేమ సాక్షి కాల్పుల నీడలో మౌనం
పొంగిన పాటల కెరటం జల్వా నదిలో రుధిరం
అమ్మ ఒడిలో పిల్లల కళ్లలో విషాద గాయం
కొనసాగాలా ఇలాగే ఇంకా కలకాలం

ఈ గాయాల నడుమ చిద్రమైన కాశ్మీరం కల
చిగురించేందుకు ఉగ్రవాద హింసా చెరలో
శాంతి ఉదయం స్థాపించేందుకు
మత మేదైనా మానవత గొంతుతో
స మైక్య సమరం సాగించాలి

– వేల్పుల నారాయణ
9440433475

### ఏదో ఒక అజెండా

పరి ట్లోనే మతము, కులము రంగులు
రక్తంలో రంగరించి పోస్తరు
పర మతం, కులం నచ్చని ఎచ్చమే
రోజు మతం, కులం కలిపిన భోజనమే రుచిస్తది
రోజు కార్యక్రమాలలో ఉట్టిపడుతుంది
కులంలో, మతంలో పుట్టినందుకు బహుమతులు
మర్యాదలు మంతనాలు దానికి తగ్గట్టే
కులం మతం కాలర్ ఎగురు తూనే ఉంటది
గాలి నిండా తరంగాలై ఎక్కడైనా
కులమత ద్వేషాలు గొప్ప విషయాలు నేడు
ఏదో ఒక జెండాతో ఎగిరి తే నీవు
నలుగురిలో ఉన్నట్లు
లేదంటే మూలపడ్డ మసి గుడ్డే
మనిషి వెతికే మనుసులను వెతకాలి
ఎక్కడ తప్పిపోయినవో
కులము మతము పెళ్ళల కింద నలుగుతుందేమో చూడండి
కాస్త చెయ్యేసి లేపండి మరి.

– గుండెల్లి ఇస్తారి, 9849983874

### ఓ శ్రామికా

విద్య లవి ఎన్ని చదివినన్
విజ్ఞాన మది యెంత యున్నన్
విత్త మెంత ఆర్జించినన్
వీసమెత్తు శ్రమ తే
చిత్తవృత్తులు నెరవేరునా
విరి యనా సిరులు భవి పై!

ఎవరికి వారు ఏ కాంతులు
అందు కేమో అవసరాలలో
అన్యుల అవ ధిలేని ఆసరాయే
అవనికి అందించు జీవన కాంతులు!

ఓ శ్రామిక నీ ఊపిరి
అవనికి సిరుల పంట
అలు పెరుగని నీ శ్రమయే
ఈ జగతికి అందాల వెలుగంట!

– పి.బక్కారెడ్డి
9705315250



# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## లోయలో పడ్డ ఆర్మీ వాహనం.. ముగ్గురు జవాన్లు మృతి

**శ్రీనగర్ :** జమ్ముకశ్మీర్‌లోని రాంభన్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ జవానులతో వెళ్తున్న వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఆర్మీ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. దాదాపు 700 అడుగుల లోయలో ఈ ఆర్మీ వాహనం పడిపోయింది.

జమ్ము నుంచి శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇక ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సహాయక చర్యల్లో ఆర్మీ అధికారులు, కాశ్మీర్ పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌తోపాటు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తప్పలకు బాధ్యత వహించడం సంతోషంగా ఉంది

### 1984లో జరిగిన అల్లర్లలో చాలా తప్పులు చోటు చేసుకున్నాయి ఆ సమయంలో నేను అక్కడ లేను : రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ :** సిక్కులకు వ్యతిరేకంగా 1984లో జరిగిన అల్లర్లలో చాలా తప్పులు చోటు చేసుకున్నాయని.. కానీ ఆ సమయంలో తాను అక్కడ లేనని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపి రాహుల్ గాంధీ వెల్లడించారు. అయితే పార్టీ చరిత్రలో తప్పు జరిగిన ప్రతిదానికీ బాధ్యత వహించడానికి తాను ఎప్పుడూ సంతోషంగా ఉంటానని అన్నారు. 80వ దశకంలో జరిగింది తప్పని తాను బహిరంగంగా చెప్పానని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గుర్తు చేశారు. ఏప్రిల్ 21న అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలోని వాట్సన్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ పబ్లిక్ అఫైర్స్‌లో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సంభాషణ వీడియోను శనివారం వాట్సన్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ పబ్లిక్ అఫైర్స్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు రాహుల్ గాంధీ సమాధానమిచ్చారు. భారత్‌లో సిక్కులు తల పాగా ధరించేందుకు, కడా పట్టుకునేందుకు, గురుద్వారాలో ప్రవేశించేందుకు వారు చాలా పెద్ద యుద్ధమే చేయాల్సి వస్తుందంటూ రాహుల్ గాంధీని ఒక యువకుడు సూటిగా ప్రశ్నించారు. అలాగే బిజెపి వల్ల సిక్కుల్లో భయాన్ని నెలకొల్పేందుకు మీరు ప్రయత్నిస్తున్నారంటూ రాహుల్‌తో ఓ యువకుడు పేర్కొన్నారు. అంతేకాదు.. రాజకీయాలు ఎలా ఉండాలో మీరు మాట్లాడారు. తాము కడలు ధరించడమే కాదు. తలపాగలు ధరించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను సైతం తాము కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. కానీ గతంలో కాంగ్రెస్ పార్టీ దీనిని అనుమతించలేదని స్పష్టం చేశారు. రాహుల్ స్పందిస్తూ 'సిక్కులను ఏదీ భయపెట్టదని నేను అనుకోను. నేను చేసిన ప్రకటన ఏమిటంటే, ప్రజలు తమ మతాన్ని వ్యక్తపరచడానికి అసౌకర్యంగా ఉండే భారతదేశం మనకు కావాలా? కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుల విషయానికొస్తే, ఆ తప్పులు నేను లేనప్పుడు జరిగాయి, కానీ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో చేసిన ప్రతి దానికీ బాధ్యత వహించడానికి నేను సంతోషంగా ఉన్నాను. 80వ దశకంలో జరిగినది తప్పు అని బహిరంగంగా చెప్పానని, స్వర్ణ దేవాలయానికి చాలాసార్లు వెళ్ళానన్నారు. భారతదేశంలోని సిక్కు సమాజంతో తనకు చాలా మంచి సంబంధం ఉందని, వారితో ప్రేమపూర్వక సంబంధం ఉందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు అన్నారు. 'అందరు గొప్ప రాజకీయ ఆలోచనాపరులు, సామాజిక సంస్కర్తలు. ఒక్కసారి 3000 సంవత్సరాల వెనక్కి వెళ్లండి.. బుద్ధుడు, గురునానక్, కర్ణాటకలో బసవ, కేరళలో నారాయణ గురు, పూలే, గాంధీ, అంబేద్కర్, మీరు ఒకే ప్రవాహాన్ని చూస్తారు. వీరిలో ఎవరూ మతతత్వవాదులు కాదు. ఈ వ్యక్తులలో ఎవరూ 'మేము ప్రజలను చంపాలనుకుంటున్నాము, ప్రజలను ఒంటరిగా చేయాలనుకుంటున్నాము, ప్రజలను అణిచివేయాలనుకుంటున్నాము, పనులు ఒకే విధంగా జరగాలని మేము నమ్ముతున్నాము' అని చెప్పలేదు. మన రాజ్యాంగంలో ఉన్న ఈ ప్రజలందరూ, ముఖ్యంగా ఒకే విషయాన్ని చెబుతున్నారు, వారు అందరినీ సత్యం, అహింసను ముందుకు తీసుకువెళతారు' అని ఉద్ఘాటించారు.

## మార్క్స్‌ను పునర్దర్శించుకోవటం నేటి అవసరం

ఇంగ్లండ్‌లో 1836–1844 మధ్య చార్టిస్ట్ ఉద్యమం (కార్మికులు తమ కోర్కెలపై విజ్ఞాపనలు అందజేసే ఉద్యమం) ప్రారంభమైంది. అది కార్మికవర్గం రాజకీయపాత్ర చేపట్టేందుకు సహాయపడింది. అది 1847–48లో కారల్ మార్క్స్ 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో' ప్రచురించబడిన కాలం కూడాను. అది కార్మికవర్గ పాత్రకు భాష్యం చెప్పింది. సార్వజనీన రూపంలో ఆ ప్రాతను నిర్ధిష్టపరిచింది. అది త్వరలోనే ఆధునిక చరిత్ర మొత్తానికి అనువర్తింపచేయబడింది. 1848–1850 కాలంలో ఫ్రాన్స్‌లో వర్గపోరాటాల కాలంలో అది మరింతగా నిర్ధుష్టపరచబడింది. కార్మికవర్గం ఇంకెంతమాత్రం అవ్యవస్థితంగా లేదు, ప్రపంచ చరిత్రలో బలమైన శక్తిగా ఆవిర్భవిస్తున్నది, తన సొంత వ్యూహం, ఎత్తుగడలను కూడా అభివృద్ధి చేసుకుంటున్నది. ఈ క్రమంలో అది చైతన్యం కలిగిన చారిత్రకవర్గంగా తయారైంది. చరిత్ర గూర్చిన భౌతికవాద భావన నిర్ధిష్టంగా అనువర్తింపజేయుటం ద్వారా ఆ మొత్తం క్రమం కనుగొనబడింది, విశ్లేషించబడింది. రాజకీయపోరాటాలు ప్రాథమికంగా రెండువర్గాల ఆర్థిక ప్రయోజనాల మధ్య సంఘర్షణ అని కారల్ మార్క్స్, తాను ప్రవేశపెట్టిన శాస్త్రీయ పద్ధతి ద్వారా వెలుగులోకి వచ్చిందని ఫ్రెడరిక్ ఏంగెల్స్ కూడా పేర్కొన్నారు. ఆ 40వ దశాబ్దంలోని చివరి సంవత్సరాలు 1847లో సంభవించిన ప్రపంచ వాణిజ్య సంక్షోభం కారణంగా ఎంతో కల్లోలంగా తయారైనాయి. 1848 ఫిబ్రవరిలో, మార్చిలో రెండు విప్లవాలకు హేతుబద్ధతను ఇచ్చాయి.

భౌతికవాద తాత్వికుడు, శాస్త్రవేత్త అయిన మార్క్స్ పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావాన్ని, దాని అంతాన్ని గుర్తించారు. ఆధునిక యుగం మానవుడైన కారల్‌మార్క్స్ 19వ శతాబ్దంలోని మూడు ప్రధాన సైద్ధాంతిక ధోరణులను గుర్తించిన మహామేధావి. ఆయన 1818, మే 5న జర్మనీలోని (నాడు ప్రష్యాలో భాగం) ట్రైయిర్స్ అనే చిన్న పట్టణంలో మధ్యతరగతి ఉదారవాద



కుటుంబంలో జన్మించారు. మార్క్స్ ఆ ధోరణులను సైద్ధాంతికం, రాజకీయ అర్థశాస్త్రం, ఫ్రెంచి విప్లవ సిద్ధాంతాలుగా గుర్తించారు. సిద్ధాంతం జర్మనీ ప్రాచీన తత్వశాస్త్రానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, రాజకీయ అర్థశాస్త్రం ప్రాచీన ప్రామాణిక ఇంగ్లీష్ తాత్వికతకు ప్రతిరూపం. మూడవ ధోరణి స్థూలంగా ఫ్రెంచి విప్లవ ప్రతిపాదనలతో పోల్చదగినది. ఈ ధోరణులను కలిపిచూస్తే అవి భౌతికవాదం అవుతాయి. యావత్ నాగరిక ప్రపంచంలో కార్మికవర్గానికి అది సిద్ధాంతం, ఆధునిక శాస్త్రీయ సోషలిజం కార్యక్రమం అయింది. తన మహా మేధాశక్తితో మార్క్స్ ఇలా పేర్కొన్నారు. "ప్రపంచం నిజమైన ఐక్యత దాని పాదార్థికవాదంతో కూడుకుని ఉంది... 'తత్వశాస్త్రం, ప్రకృతి శాస్త్రం దీర్ఘకాలంలో, చికాకు కలిగించే తర్జనభర్జనలతో అభివృద్ధి చెందిన తీరు దీన్ని రుజువు చేస్తున్నది.' పదార్థం ఉనికి రూపం చలనం అని కూడా ఆయన పేర్కొన్నారు. పదార్థం లేకుండా చలనం అస్థిత్వంలో ఉండలేదు. పదార్థం విషయంలోనూ అది అంతే నిజం. ఆలోచనలు, చైతన్యం అంటే ఏమిటి? అవి ఎక్కడి నుంచి వస్తాయి? అనే ప్రశ్నకు ఈ వాస్తవం దారితీస్తుంది. స్వయంగా పాదార్థికవాది అయిన మార్క్స్ అవన్నీ మెదడు నుంచి కలుగుతాయని, మానవ ప్రాణియే ప్రకృతి నుంచి ఉద్భవించిన పదార్థం అని సమాధానమిచ్చారు. మానవపరిణామమే శ్రమ, భాష వల్ల పురోభివృద్ధి చెందింది. అవసరాలు తీర్చుకోవటానికి శ్రమ చేయడం ముఖ్యం. అందుకు గాను మనిషి పనిముట్లు తయారుచేసుకున్నాడు. పరస్పరం సంభాషించుకోవటానికి భాష ముఖ్యం. అది చైతన్యం వికసించటానికి సహాయపడింది. మార్క్స్, ఏంగెల్స్ ఇలా రాశారు : ప్రపంచాన్ని సర్వసిద్ధంగా ఉంచిన వస్తువుల మేరుపర్వతంగా అవగాహన చేసుకోకూడదు. అదొక సంక్లిష్టమైన క్రమం. అందులో వస్తువులు మనస్సులో కనిపించే వాటి ప్రతిరూపాలకన్నా తక్కువ అస్థిరంగా ఉండవు. ఈ క్రమం అవిచ్ఛిన్నమైన మార్పుతో ఉనికిలోకి వచ్చిపోతుండే వస్తువుల రూపంలో ఉంటుంది. ఈ గొప్ప ప్రాథమికమైన ఆలోచన, హెగెల్ నాటి నుండీ ఎన్నడూ ఖండనకు గురికాలేదు. ఈ సాధారణ ఆలోచనా క్రమం ఖండనకు గురికాకుండా కొనసాగుతూ వుంది. గతి తార్కికత ఇక్కడే వస్తుంది. దాని ప్రకారంగా ఏదీ అంతిమం, పరిపూర్ణం కాదు, పవిత్రమైంది కూడా కాదు. అది ప్రతిదానియొక్క తాత్కాలిక లక్షణాన్ని వెల్లడిస్తుంది. దానిముందు ఏదీ దీర్ఘకాలం మనుగడలో ఉండదు. దానిప్రకారం పదార్థం ఎప్పుడూ చలనంలో ఉంటుంది, ముగుస్తుంది, కొత్త లక్షణాలతో తిరిగివస్తుంది. ఈ క్రమమే గతితార్కికం, ఐక్యతలో, పోరాటంలో ఎల్లప్పుడూ వస్తూపోతూ ఉంటుంది. గతి తార్కిక భౌతికవాదం అనేది మెదడులో ఈ క్రమం ప్రతిబింబం తప్ప మరొకటి కాదు. కాబట్టి, గతితార్కికత అనేది సర్వసాధారణ చలన సూత్రాల శాస్త్రం–అది బాహ్యప్రపంచం, మానవ ఆలోచన రెండూను. లెనిన్ ప్రకారం, గతి తార్కిక భౌతికవాదానికి దానిపై నిలబడే తత్వశాస్త్రం అవసరం ఇంకెంతమాత్రం లేదు మార్క్స్‌ను పునర్ధర్శనం చేసుకోవలసిన సమయం ఇది. మార్క్స్ ఏ ఇతర శాస్త్రజ్ఞునికన్నా ఎక్కువగా 20 శతాబ్దాన్ని ప్రభావితం చేశారు. అప్పుడు అతన్ని పునర్దర్శించుకున్నారు. ఆయన ఉనికి కొనసాగుతుంది. ప్రవక్తలాంటి ఆయన వచనాలు ఇలా చెబుతున్నాయి: "పెట్టుబడిదారీ వ్యవస్థ తన సమాధి తవ్వేవాళ్లను అదే తెచ్చుకుంటుంది." ఆయన రాజకీయ అర్థశాస్త్రం ఆయన ప్రాథమిక సూత్రీకరణ. ఫ్యూడలిజం అంతమై పెట్టుబడిదారీ విధానం వచ్చినట్లు, సమాజ పరిణామ గతితార్కిక క్రమం సోషలిజం దిశను సూచిస్తున్నది. వ్యవస్థ మార్పు అనేది ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తి సంబంధాలు రెండింటిలోనూ విప్లవాత్మక మార్పు. పెట్టుబడిదారీ విధానం – సోషలిజం మధ్య మార్పు టెక్నాలజీని ముందుకు తీసుకుపోవటంలో వస్తుంది. ఉత్పత్తి సాధనాల్లో కూడా మార్పు వస్తుంది. ఈ మార్పు తనతోపాటు పెట్టుబడిదారీ విధానంలో మరికొంత పరిణామం తెస్తుంది. ద్రవ్యపెట్టుబడి సందర్భాన్ని అది తొలగిస్తుంది. దానికి తొలి సూచన – పారిశ్రామిక క్రమం పురోగతిలో తగ్గుదల, పెట్టుబడిలో తగ్గుదల, పెట్టుబడిదారీ క్రమం కుంచించుకుపోవటం.

ఆర్థిక వ్యవస్థ గుత్తపెట్టుబడి కిందకు రావటం పెట్టుబడి కేంద్రీకరణకు, రాజ్యాధికారంపై దాని ఆధిపత్యానికి దారితీస్తుంది. అది వ్యవస్థలో గుడ్డి విశ్వాసాన్ని ప్రోత్సహిస్తుంది. దానికి ఎదురయ్యే వ్యతిరేకతను ఆటవికంగా అణచివేస్తుంది. దాని సూక్ష్మ ఛాయలను నేటి ప్రపంచంలోని అనేక భాగాల్లో చూస్తున్నాం. మన దేశం కూడా అందుకు దూరంలో లేదు. ద్యవ్యపెట్టుబడిపాలన ప్రతి ఒక్క రంగంలో కనిపిస్తున్నది. పెట్టుబడిదారీ విధానానికి సంబంధించినంతవరకు, అది రాజీ వ్యూహాలను, వ్యతిరేకతను రెండింటినీ చేబడుతుంది. మరోవైపున ద్యవ్య పెట్టుబడి తన అధికారానికి బలం చేకూర్చేందుకై ప్రతిపక్ష లౌకిక శక్తులను బలహీనపరచే విచ్ఛిన్న సాధనాల్లో ఒకటిగా మతోన్మాదాన్ని చేబట్టింది.

– కృష్ణ ఝూ

## కుల గణనపై మోదీలో ఆకస్మిక మార్పు



**న్యూఢిల్లీ :** కుల గణనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యుటర్న్ తీసుకున్నారని కాంగ్రెస్ పేర్కొంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని అధికారికంగా మార్చుకుందని, అటువంటి సర్వే కోసం ఒక కాలక్రమానికి కట్టుబడి ఉందని అంగీకరించే నిజాయితీ ఆయనకు ఉందా అని ప్రశ్నించింది. కుల గణనపై ప్రధానమంత్రి మోదీ ఆకస్మిక, సంపూర్ణ, నిరాశాజనకమైన మలుపు తీసుకున్నట్లు ఆధారాలు పుష్కలంగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఏప్రిల్ 28, 2024న ఒక టీవీ ఇంటర్వ్యూలో కుల గణనను డిమాండ్ చేస్తున్న వారందరినీ మోదీ 'పట్టణ నక్సల్స్'గా ముద్రవేశారని ఉదాహరణలను ఉటంకిస్తూ రమేష్ అన్నారు. జనాభా గణనలో ఎస్‌సి, ఎస్‌టిలు కాకుండా ఇతర కులాల వారీగా జనాభాను లెక్కించకూడదని విధానపరంగా నిర్ణయించింది జులై 20, 2021న, మోడీ ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపిందని జైరామ్ రమేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సెప్టెంబర్ 21, 2021న సుప్రీంకోర్టుకు దాఖలు చేసిన అఫిడవిట్‌లో, 'జనాభా గణన (2021) పరిధి నుండి ఏదైనా ఇతర కులానికి (ఎస్సీలు మరియు ఎస్టీలు కాకుండా) సంబంధించిన సమాచారాన్ని మినహాయించడం అనేది మునుపటి పేరాల్లో వివరించిన విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక చేతన విధాన నిర్ణయం' అని మోడీ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. వాస్తవానికి ఒబిసిల కోసం కుల గణనను ఆదేశించవద్దని మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టును స్పష్టంగా కోరింది. అటువంటి పరిస్థితిలో రానున్న జనాభా గణన, 2021లో గ్రామీణ భారతదేశంలోని బిసిసిలకు సంబంధించిన సామాజిక,ఆర్థిక డేటాను లెక్కించాలని ఈ గౌరవనీయ న్యాయస్థానం నుండి జనాభా గణన శాఖకు ఏదైనా ఆదేశం, ప్రార్థన చేసినట్లుగా, చట్టంలోని సెక్షన్ 8 కింద రూపొందించిన విధాన నిర్ణయంలో జోక్యం చేసుకున్నట్లు అవుతుంది అని రమేష్ అన్నారు. ప్రధానమంత్రికి మూడు ప్రశ్నలు సంధిస్తూ, గత 11 సంవత్సరాలుగా కుల గణనపై తన ప్రభుత్వం తన విధానాన్ని అధికారికంగా మార్చుకుందని అంగీకరించే నిజాయితీ మీకు ఉందా అని రమేష్ అడిగారు. ప్రభుత్వ విధానంలో మార్పుకు గల కారణాలను ప్రజలకు, పార్లమెంటుకు వివరిస్తారా అని రమేష్ అడిగారు. ప్రధాని కుల గణన కోసం కాల పరిమితికి కట్టుబడి ఉంటారా అని కూడా ఆయన ప్రశ్నించారు. ప్రతి మంచి పథకం లేదా విధానాన్ని మొదట వ్యతిరేకించడం, దానిని కించపరచడం, ప్రజల ఒత్తిడి, వాస్తవికత నేపథ్యంలో అదే విధానాన్ని అవలంబించడం అనే దాని నమూనాకు ప్రభుత్వ కుల గణన నిర్ణయం అనుగుణంగా ఉందని కాంగ్రెస్ పేర్కొంది. ప్రధాని మోడీ 'గడువు లేకుండా శీర్షిక ఇవ్వడంలో నిష్ణాతుడు' అని ప్రతిపక్ష పార్టీ పేర్కొంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌పై బలమైన చర్య తీసుకోవాలనే డిమాండ్ల నేపథ్యంలో ప్రభుత్వ కుల గణన నిర్ణయాన్ని 'మళ్లింపు వ్యూహం' అని పేర్కొంది. స్వాతంత్ర్యానంతరం మొదటిసారిగా కుల గణన తదుపరి జనాభా గణనలో భాగంగా ఉంటుందని, కుల వివరాలను చేర్చనున్నట్లు కేంద్రం బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా కుల గణనను నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి, దీనిని ప్రధాన ఎన్నికల అంశంగా మార్చాయి. బీహార్, తెలంగాణ, కర్ణాటక వంటి కొన్ని రాష్ట్రాలు ఇటువంటి సర్వేలను నిర్వహించాయి.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత బాబా శివానంద్ కన్నుమూత



**వారణాసి :** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత బాబా శివానంద్ శనివారం రాత్రి ఆరోగ్య సమస్యల కారణంగా కన్నుమూశారు. బాబా శివానంద్ (128) కొన్ని అనారోగ్య సమస్యల కారణంగా ఏప్రిల్ 30న బిహెచ్‌యు ఆసుపత్రిలో చేరారు. శనివారం రాత్రి ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని కబీర్‌నగర్ కాలనీలోని ఆయన నివాసంలో ఉంచారు. కాగా, శివానంద్ బాబా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. యోగా సాధకుడు, కాశీ నివాసి శివానంద్ బాబా జీ మరణం చాలా బాధాకరం. యోగా సాధనకు అంకితమైన ఆయన జీవితం దేశంలోని ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. యోగా ద్వారా సమాజానికి సేవ చేసినందుకు ఆయనకు పద్మశ్రీ కూడా లభించింది. శివానంద్ బాబా నిష్క్రమణ కాశీ నివాసితులందరికీ ఆయన నుంచి ప్రేరణ పొందిన కోట్లాది మందికి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో నేను ఆయనకు నివాళులు అర్పిస్తున్నానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సంతాపం తెలియజేశారు. శివానంద్ బాబా వారణాసిలోని భేలుపూర్ ప్రాంతంలోని దుర్గాకుండ్‌లో ఉన్న కబీర్ నగర్‌లో నివసించారు. ఆయన ప్రతిరోజూ కూడా క్రమం తప్పకుండా యోగా, ప్రాణాయామం చేసేవారు. ఆయన జీవితం బ్రహ్మచర్యానికి అనేక మందికి ఉదాహరణగా నిలిచింది. 2022లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శివానంద్ బాబాను పద్మశ్రీతో సత్కరించారు. ఆ గౌరవాన్ని అందుకోవడానికి, ఆయన చెప్పులు లేకుండా రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన మోకాళ్లపై కూర్చుని ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ కూడా ఆయనను గౌరవించడానికి తన కుర్చీలోంచి లేచి నిలబడ్డారు. అప్పటి రాష్ట్రపతి కోవింద్ కూడా వంగి బాబాను గౌరవంగా పైకి లేపారు. శివానంద్ బాబా యోగాభ్యాసం ప్రధాని మోదీని ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

**బ్రిటిష్ ఇండియాలో..**

శివానంద్ బాబా 1896 ఆగస్టు 8న అప్పటి బ్రిటిష్ ఇండియాలోని శ్రీహట్టి (ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఉంది)లో ఒక పేద బ్రాహ్మణ భిక్షాటన కుటుంబంలో జన్మించారు. ఆయన నాలుగు సంవత్సరాల వయసులోనే తల్లిదండ్రులు అతన్ని నవద్వీప్ నివాసి బాబా ఓంకారానంద్ గోస్వామికి





అప్పగించారు. అతనికి ఆరు సంవత్సరాల వయసులో, అతని తల్లిదండ్రులు, సోదరి ఆకలితో చనిపోయారు. ఆ తరువాత, అతను తన జీవితాంతం బ్రహ్మచర్యాన్ని అనుసరించాడు. ఆ క్రమంలో తన జీవితాన్ని యోగా, తపస్సు, సేవకు అంకితం చేశారు. యోగాతో పాటు శివానంద్ బాబాకు ప్రజాస్వామ్యంపై కూడా అచంచలమైన నమ్మకం ఉంది. ఆయన ప్రతి ఎన్నికల్లో కూడా వారణాసికి వెళ్లి ఓటు వేసేవారు. ఆయన మరణం యోగా, భారతీయ సంప్రదాయంలోని ఒక ప్రత్యేకమైన యుగానికి ముగింపు పలికిందని చెప్పవచ్చు.


## ఈ ఏడాది ఎన్‌సిడబ్ల్యుకి 7,698 ఫిర్యాదులు

NATIONAL COMMISSION FOR WOMEN (NCW)

**న్యూఢిల్లీ :** ఈ ఏడాదికి జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు)కు 7,698 ఫిర్యాదులు అందాయి. దేశ వ్యాప్తంగా గృహహింస, దాడి, నేరపూరిత బెదిరింపులు వంటి అత్యంత సాధారణ ఫిర్యాదులు ఉన్నాయి. ఈ ఏడాది ప్రారంభం నాటి నుంచి గృహహింస ఫిర్యాదులు అత్యధికంగా 1,594 వచ్చాయి. జనవరిలో 367 కేసులు, ఫిబ్రవరిలో 390, మార్చిలో 513, ఏప్రిల్‌లో 322, మేలో రెండు ఉన్నాయి. అన్ని ఫిర్యాదులలో కేవ లం గృహహింస ఫిర్యాదులు దాదాపు 20 శాతంగా ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఆ తరువాత స్థానంలో క్రిమినల్ బెదిరింపు ఫిర్యాదులు ఉన్నాయి. మూడు నెలల్లో 989 కేసులు నమోదయ్యాయి. జనవరిలో 268, ఫిబ్రవరిలో 260, మార్చిలో 288, ఏప్రిల్‌లో 170, మేలో మూడు దాఖలయ్యాయి. మూడవ స్థానంలో అత్యంత సాధారణంగా సమస్య అయిన దాడి ఉన్నది. మొత్తం 950 ఫిర్యాదులు రాగా, జనవరిలో 249, ఫిబ్రవరిలో 239, మార్చిలో 278, ఏప్రిల్‌లో 183, మేలో ఒకటి నమోదయ్యాయి. ఇతర ముఖ్యమైన ఫిర్యాదుల్లో వరకట్న వేధింపులకు సంబంధించి 916, అత్యాచారం, అత్యాచార యత్నానికి సంబంధించి 394 ఫిర్యాదులు, మహిళలను వేధించడం లేదా అవమానించడం వంటి ఫిర్యాదులు 310 ఉన్నాయి. లైంగిక వేధింపులకు సంబంధించి 302 ఫిర్యాదులు, మహిళలపై సైబర్ నేరాలు 110 కేసులు నమోదయ్యాయి. ద్విభార్యత్వం, కార్యాలయంలో లైంగిక వేధింపులు వంటివి తరచుగా వస్తున్నప్పటికీ, అలాంటి కేసులు కూడా ఈ సారి వచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యలో ఫిర్యాదులు వచ్చాయి. మొదటి త్రైమాసికంలో 3,921 కేసులు నమోదయ్యాయి. జనవరిలో 952, ఫిబ్రవరిలో 841, మార్చిలో 957, ఏప్రిల్‌లో 1,087 మరియు మేలో 84 నమోదయ్యాయి. ఈ సంఖ్య దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఫిర్యాదులలో 50 శాతానికి పైగా ఉంది. తర్వాత ఢిల్లీలో 688 ఫిర్యాదులు వచ్చాయి. అందులో జనవరిలో 146, ఫిబ్రవరిలో 172, మార్చిలో 184, ఏప్రిల్‌లో 183, మేలో మూడు, మహారాష్ట్రలో 473 ఫిర్యాదులు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్, బీహార్, హర్యానా రాష్ట్రాలలో 351, 342, 306 ఫిర్యాదులు వచ్చాయి. గత సంవత్సరం ఎన్‌సిడబ్ల్యు పోర్టల్‌లో మొత్తం 25,743 ఫిర్యాదులు వచ్చాయి, గౌరవంగా జీవించే హక్కు, గృహ హింస, వరకట్న వేధింపుల వర్గాల కింద ఫిర్యాదులు పోర్టల్‌లో అందిన అత్యంత సాధారణ ఫిర్యాదులు.

## ఇడి అధికారాల తీర్పుపై దాఖలైన పిటిషన్ల విచారణకు.. త్రిసభ్య ధర్మాసనాన్ని పునర్నిర్మించిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ :** ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కింద అరెస్ట్ చేసి ఆస్తులను జప్తు చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారాలను సమర్థిస్తూ 2022లో ఇచ్చిన తీర్పును పున: పరిశీలించాల్సిన అవసరం ఉందా అని నిర్ణయించడానికి సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల ధర్మాసనాన్ని పునర్నిర్మించింది. 2022 తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ల బ్యాచ్‌ను పునర్నిర్మించబడిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టనుంది, మే 7న ఈ అంశం విచారణకు జాబితా చేయబడింది. అంతకుముందు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కాంత్, జస్టిస్ భుయాన్, జస్టిస్ సిటి.రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారించింది. అయితే జస్టిస్ రవికుమార్ జనవరి 5న పదవీవిరమణ చేశారు. మార్చి 6న డివిజన్ బెంచ్ ముందు ఈ పిటిషన్లు జాబితా చేసిన తర్వాత, ఈ అంశంపై హాజరైన న్యాయవాదులను ఉద్దేశించి జస్టిస్ కాంత్ మాట్లాడుతూ అది తప్పుగా జాబితా చేయబడిందని చెప్పారు. ఈ దీనికి సంబంధించిన పిటిషన్ విచారణను త్వరలోనే త్రిసభ్య ధర్మాసనం ముందుకు వస్తుందని జస్టిస్ హామీ ఇచ్చారు. పిఎంఎల్‌ఎ కింద సెర్చ్, సీజ్ చేయడం, మనీలాండరింగ్‌లో భాగస్వాములైన వారి ఆస్తిని జప్తుచేయడం, అరెస్ట్ చేయడం వంటి అధికారాలను ఈడి కలిగి ఉండటాన్ని సుప్రీంకోర్టు 2022జులైలో సమర్థించింది. 2022 ఆగష్టులో అత్యున్నత న్యాయస్థానం పిటిషన్ల విచారణను సమీక్షించాలన్న అభ్యర్థనలను అంగీకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్) అందించని రెండు అంశాలు, నిర్దోషిత్వాన్ని పున:



ప్రారంభించడాన్ని పున:పరిశీలించాల్సిన అవసరం ఉందని గమనించింది. ఆర్థిక వ్యవస్థ సజావుగా పనిచేయడానికి ఆర్థిక వ్యవస్థ ఒక ముప్పు అని, ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణమని గమనించిన సుప్రీంకోర్టు పిఎంఎల్‌ఎలోని కొన్ని నిబంధనల చెల్లుబాటును సమర్థిస్తూ అది 'సాధారణ నేరం కాదు' అని నొక్కిచెప్పింది. 2022 చట్టం కింద అధికారులు 'పోలీస్ అధికారులు ఏమీ కాదని అలా వ్యవహరించడానికి' అని సుప్రీంకోర్టు చెప్పింది. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సిఆర్‌పిసి) కింద ఎఫ్‌ఐఆర్ చేయడానికి ఇసిఐఆర్ దానికి సమానమైనది కాదని వివరించింది. సంబంధిత వ్యక్తికి ప్రతీ సందర్భంలోనూ ఇసిఐఆర్ కాపీని అందజేయడం తప్పనిసరి కాదని, ఈడి అరెస్ట్ సమయంలో దానికి గల మూలకారణాలు ఏమిటన్నది వెల్లడిస్తే సరిపోతుందని ధర్మాసనం తెలియజేసింది. పిఎంఎల్‌ఎకు సంబంధించిన పలు నిబంధనల గురించి ఇతర దర్యాప్తు సంస్థలు, వ్యక్తులు దాఖలు చేసిన 200కు పైగా పిటిషన్ల బ్యాచ్ ధర్మాసనం ముందుకు వచ్చిన నేపథ్యంలో తీర్పు వెలువడింది. ప్రభుత్వం దీనిని ఆయుధంగా చేసుకుని ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ఉపయోగించుకుంటున్నదని పిటిషన్‌దారులు పలువురు ఆరోపించారు.

## 'నమామీ గంగే' వ్యర్థాల నిర్వహణ విజయవంతం

### పార్లమెంటరీ కమిటీకి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ :** నమామి గంగే కార్యక్రమం కింద వ్యర్థాల నిర్వహణ విజయవంతమైనదని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీకి తెలిపింది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని రెండు ప్రాంతాలు మినహాయించి అంతటా 'నమామి గంగే కార్యక్రమం' నిర్వహణ కొనసాగింది. మూడు ప్రమాణాలను పరిగణనలోనికి తీసుకుని స్నానపు నీటి ప్రమాణాలను పాటించింది. 2017 సంవత్సరం నుంచి నది ప్రధానప్రాంతంలో ఎలాంటి చేపల మరణాలు సంభవించలేదని ఒక అధికారిక నివేదిక వెల్లడించింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ వాతావరణ మార్పు నీటి కాలుష్యంపై పార్లమెంటరీ కమిటీకి అందజేసిన ఒక నోట్‌లో 'ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్స్ రెస్పాన్సిబిలిటీ' (ఇపిఆర్)లో గణనీయమైన అంతరాన్ని ముఖ్యంగా ప్రస్తావించింది. ఒక సమగ్రవిధానం ధ్యేయంగా వివిధరకాల వ్యర్థాలను తొలగించడం, బాధ్యతలను నిర్వర్తించడం, లక్ష్యాలను సాధించడం జరిగిందని ఆ నివేదిక వెల్లడించింది. పర్యావరణ అనుకూల వాహనాలను స్వీకరించాలనే ఒత్తిడి మధ్య దేశ వ్యాప్తంగా బ్యాటరీ వ్యర్థాల కోసం ఇపిఆర్ ఆబ్లిగేషన్ 3.35లక్షల మెట్రిక్ టన్నులపైన ఉండగా లక్ష్యం కేవలం 53,755 మెట్రిక్ టన్నులను మాత్రమే సాధించిండం జరిగిందని నివేదిక తెలియజేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఈ సమాచారాన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పులపై ఏర్పాటైన స్టాండింగ్ కమిటీకి



సమర్పించింది. అదేసమయంలో ప్లాస్టిక్ వ్యర్థం కోసం ఇపిఆర్ ఆబ్లిగేషన్ 34లక్షల మెట్రిక్ టన్నులకు పైగానే ఉన్నప్పటికీ దాదాపు 19లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే సాధించిందని తెలిపింది. అయితే ఈవేస్ట్ విషయంలో జాతీయ స్థాయి గణాంకాలను పరిశీలిస్తే మెరుగ్గానే ఉన్నదని వివరించింది. ఇపిఆర్ ఆబ్లిగేషన్ 2.54 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 2.75లక్షల మెట్రిక్ టన్నుల వద్ద నిలిచింది. టైర్ వ్యర్థాల విభాగంలో ఇపిఆర్ ఆబ్లిగేషన్ 20.35లక్షల టన్నులకుగాను దాదాపు 17.32 లక్షల టన్నులు సాధించడం జరిగిందని నివేదిక వెల్లడించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గంగానది పరిరక్షణ, పునరుజీం కోసం 'నమామీ గంగా కార్యక్రమాన్ని' ప్రారంభించిందని నోట్ పార్లమెంట్ కమిటీకి తెలిపింది. గంగా జలాలు పిహెచ్‌ను ఆమోదించాయని, కాన్పూర్‌లోని పురానా రాజ్‌పూర్, ఫరుఖాబాద్, మిర్జాపూర్ నుంచి తరిఘాట్ తప్ప అంతటా స్నానంచేయడానిక ఆక్సిజన్ డిమాండ్ ప్రమాణాలను రద్దు చేశాయని పేర్కొంది.

## ‘నీట్’ కేంద్రాల వద్ద భద్రత పరిశీలన



ప్రజాపక్షం/సూర్యాపేట: నీట్ ప్రవేశ పరీక్ష సందర్భంగా దురాజ్‌పల్లి, ఇమాంపేట వద్ద ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్, కళాశాలల నందు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నర్సింహా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు. ఆయన వెంట ఎఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట ఆర్డీవో వేణుమాదవరావు, డిఎస్పీ పార్థసారథి, చివ్వెంల తహసిల్దార్ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్లు నాగభూషణరావు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం



ప్రజాపక్షం/చింతలపాలెం: సన్నబియ్యం పంపిణీ దేశానికే ఆదర్శమని చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సోషల్ మీడియా కోఆర్డినేటర్, ముస్లీం మైనార్టీ నాయకులు మున్నకు వచ్చిన సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. సన్న బియ్యం పేదలకు వరమని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బా కోటిరెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, శాగంరెడ్డి గోపాల్‌రెడ్డి, లకావత్ సైదులు, షేక్ నాగుల్‌మీరా, బొబ్బ రవీందర్‌రెడ్డి, తొండపు శ్రీనివాసరెడ్డి, చిలక నాగేశ్వరరావు, షేక్ జానిమియా, నూరుల్లా, దాదాపుడే, శంబయ్య, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య



ప్రజాపక్షం/చండూరు: రాజకీయాలకు అతీతంగా అర్హుత ఉన్న ప్రతి పేద కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య అన్నారు. శనివారం చండూరు మండలం బంగారిగడ్డ చౌరస్తాలో పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం రామలింగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి ఆదాని అంబాని లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లె నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య , మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు కర్నాటి వెంకటేశం, మాజీ జడ్‌పిటిసి మాదగోని విజయలక్ష్మి , మాజీ సర్పంచ్ బోయపల్లి బిక్షమయ్య,పల్లె శంకరయ్య,మాదగోని శ్రీశైలం, సాయి, ఏఐటియూసినాయకులు బోయపల్లి శివలింగయ్య, ఎస్‌కె హమీద్, కొండ్రెడ్డి రమేష్, నర్సింహ్మా, శ్రీను, మల్లేశం, లక్షకోటి పాల్గొన్నారు.

## 20న సార్వత్రిక సమ్మె



ప్రజాపక్షం/మిర్యాలగూడ: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం పట్టణంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాపిరెడ్డి,



వేణు, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం/భువనగిరి:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, శ్రామిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండులు పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్‌లోని ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియుల సంయుక్త సమావేశం నిర్వహించారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు



ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్: సూర్యాపేట రూరల్ పరిధిలోని బాలెంల గ్రామ శివారులోని మున్సిపాలిటి డంప్‌యార్డు ఎదురుగా ఉన్న మామిళ్ల పల్లి నిర్మల సమాది వద్ద ఒక కేజీ గంజాయి విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు సూర్యాపేట డిఎస్పీ పార్థసారథి తెలిపారు. భాషనాయక్ తండాకు చెందిన అక్కినపల్లి సాయికిరణ్, సూర్యాపేట పట్టణానికి చెందిన కలిమిత్తు శ్రీకాంత్ లు ఇద్దరు గంజాయి విక్రయిస్తుండగా సిఐ రాజశేఖర్, ఎస్ఐ బాలునాయక్ లు సిబ్బందితో పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుండి కేజి గంజాయిని స్వాదీనం చేసుకున్నామని దీని విలువ పదివేల రూపాయలుంటుందని అన్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి అమ్మినా, తరలించిన, సేవించిన కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరునవ్వుతో సర్వరోగాలు దూరం



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: నవ్వుతో సర్వరోగాలను దూరం చేయవచ్చునని, నవ్వడం ఒక బోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగమని సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి అన్నారరు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో ప్రపంచ నవ్వులదినోత్సవాన్నిజరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ లాఫింగ్ యోగ సేవ క్లబ్ ఏర్పాటు చేసిన ప్రోత్సహిస్తున్నటువంటి మరికంటి వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నవ్వడం ద్వారా శరీరంలోని కండరాలు,నరాలు,అవయవాలుఉత్తేజితంపొందుతాయని, జీవితంలో నవ్వడం వల్ల సగటున ఏడేళ్ల ఆయస్సును పెరుగుతుందన్నారు. సంత్ నిరంకార్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు కడారి సరళ, ప్రతిభ కళాశాల కరస్పాండెంట్‌వెంకటరెడ్డి,మల్లారెడ్డి, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, మమత, కళ్యాణి, గోరంట్ల శ్రీనివాస్, సైదులు, పద్మ, శ్వేత, లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ ప్రాజెక్టుల పూడికతీత పనులకు ప్రభుత్వం శ్రీకారం

### కోదాడలో నీటిపారుదలశాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష



ప్రజాపక్షం/కోదాడ: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టుల పూడికతీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదలశాఖ, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. నీటి సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందన్నారు. నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి ఇసుక పేరుకు పోవడంతో నీటిసామర్థ్యంతగ్గిపోయిందన్నారు. ఆరు దశాబ్దాలుగా పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నీటి లభ్యత తగ్గిపోయి టెల్‌ఎండ్ భూములకు సరిపడా నీరు అందడంలేదన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం ప్రాజెక్టుకు 67 టిఎంసిల గోదావరి జలాల కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందన్నారు. తద్వార పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి మోతె మండలానికి నీరు అందించనున్నట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి క్యాంపు కా ర్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, సిఇ రమేష్‌బాబులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కునేరు నుండి పాలేరు రిజర్వాయర్ వరద కాలువ ద్వారా పది టిఎంసిల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొ



**లబ్ధిదారులకు చెక్కులు**

కాంగ్రెస్ ప్రభుత్వ హా యంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపిలుపునిచ్చారు. లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశా రు.

**28మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందజేత**

విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవిన్యూశాఖ నుండి ఐదుగురు అభ్యర్థులకు, వైద్య ఆరోగ్యశాఖ నందు ఒక అభ్యర్థికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగం పొందిన వారికి నియామకపత్రాలు అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ పద్ధతిన మెరిట్ ఆదారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశారు. డిఎంహెచ్‌వో కోటచలం, వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులున్నారు.

## ‘నీట్’కు నల్లగొండలో 2006, సూర్యాపేటలో 859 మంది హాజరు



ప్రజాపక్షం/నల్లగొండ : నీట్ (యూజీ) 2025 ప్రవేశ పరీక్ష నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను ఆమె జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర ప్రవర్ తో కలిసి తనిఖీ చేశారు.పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన నీట్ పరీక్ష కేంద్రానికి వెళ్లి అక్కడ పరీక్షకు హాజరైన అభ్యర్థులు ,గైర్హాజరైన అభ్యర్థుల వివరాలు, ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, తనిఖీలు,ఇతర ఏర్పాట్లను, సౌకర్యాలను ఆమె పరిశీలించడమే కాకుండా, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, నీట్ నోడల్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులతో అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో నీట్ పరీక్ష కోసం 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2087 మంది అభ్యర్థులను పరీక్ష రాసేందుకు కేటాయించడం జరిగింది. ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షకు 2006 మంది అభ్యర్థులు హాజరుకాగా, 81 మంది గైర్హాజరయ్యారు. 96.1 అభ్యర్థులు నీట్ పరీక్ష రాసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కాగా నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేట్ నుండి పరీక్షా కేంద్రం వరకు వాహన సదుపాయం ఏర్పాటు చేసింది. అంతేకాక ఇంద్రియ విద్యాలయాకి వెళ్లేందుకు కూడా వాహనాలు ఏర్పాటు చేసింది.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్,అదనపు ఎస్ పి రమేష్, నల్గొండ ఆర్‌డిఓ వై .అశోక్ రెడ్డి,తహసీల్దార్ హరిబాబు, ఇతర అధికారులు ఉన్నారు.

**‘సూర్యాపేట’లో...**



ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. నాలుగు కేంద్రాల్లో జరిగిన నీట్ పరీక్ష నిర్వహణ, విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కగా పాటిస్తున్నారా లేదా గమనించి సూచనలు చేశారు. ఎక్కడ అవాంచనీయ ఘటనలు నమోదు కాలేదని, జిల్లాలో మొత్తం 890 మందిలో 859 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 31 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో నీట్ ప్రవేశ పరీక్ష శాంతియుత వాతావరణంలో నిర్వహించబడిందని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఖాయం

### ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల హెచ్చరిక



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె తప్పదని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి టి.పాండురంగయ్య హెచ్చరించారు. సమస్యల సాధనకు ఈ నెల 7న జరుప తలపెట్టిన సమ్మె గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతనాలు ఇస్తామని హామి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మికులకు రావాల్సిన రెండు పే స్కేల్స్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సీఎం సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. లేనిపక్షంలో సమ్మె తప్పదని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకలు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాము, ఎండి.బేగ్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, బివై.కోటయ్య, మధు, బాలునాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మత ఛాందస విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

### ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లానేత మల్లేష్




ప్రజాపక్షం/దేవరకొండ:విద్యార్థి, యువతకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని, మత ఛాందస విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని అఖిల భారత యువజన సమైఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఏషమోని మల్లేష్ అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ జెండాను మల్లేష్ ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ, భావాలను, దేశ భక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతికవిలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదన్నారు. దేశం కోసం ప్రాణార్పణ చేసిన భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని స్వాతంత్ర్యోద్యమంలో యువకులనుసమీకరించివీరోచితమైన పోరాటం చేసిందన్నారు. ఏఐవైఎఫ్ పనిహక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాఅర్హతకు తగ్గ ఉపాధి అవకాశాలు లేక మన దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరుగుతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానం ద్వారా నిర్దిష్టమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువతకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డివిజన్ నాయకులు జూలూరి మహేష్, ఆంజనేయులు, గణేష్, జంగయ్య, శ్రీను, పాండు, జాకీర్, మహేష్, నగేష్, సత్యనారాయణ, శివ, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సామర్థ్యాన్ని పెంచాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి



ప్రజాపక్షం/నల్లగొండటౌన్: నల్లగొండ పట్టణ ప్రజలకు అందిస్తున్న తాగునీరు పానగల్ ఉదయ సముద్రం నీటి సామర్థం 1.5 టియంసి ల నుండి 3 టియంసిలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని కోరారు.నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్ సిపిఐ శాఖ మహాసభ ఆదివారం సయ్యద్ గ్లాస్ అధ్యక్షతన జరిగింది. మహాసభకు వీరస్వామి ముఖ్యఅతిథిగామాట్లాడారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలో ఉంటూ అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. ప్రాచీన చరిత్ర కలిగిన పానగల్‌ను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, నిధులు కేటాయించాలని కోరారు.నల్లగొండ పట్టణ, మండల 15వ మహాసభను ఈనెల 6న సిపిఐ కార్యాలయం, మగ్దూమ్ భవన్ లో జరుగుతుందన్నారు. సిపిఐ సీనియర్ నాయకుల నేతి యాదగిరి,విశ్వనాదులు లెనిన్, ఎస్ వరయ్య, ఎం విజయ్ రెడ్డి, ఎస్ డి నిజాం,దాంతోజు నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

### పౌర సరఫరాలశాఖ కమిషనర్ డిఎస్ చౌహన్



ప్రజాపక్షం/కోదాడ: రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ అన్నారు. ఆదివారం బాలాజీనగర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే చిలుకూరు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి సందర్శించారు. బాలాజీనగర్ పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలోని గోపతి శ్రీనివాస్ ధాన్యం తేమశాతం పరిశీలించగా నాణ్యత బాగుందని అభినందించి శాలువాతో సన్మానించారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే సీరియల్ నెంబర్ ఇవ్వాలని, సిరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకు తరలించాలనితెలిపారు. గన్ని సంచులు, లారీల సమస్య, హమాలీల కొరత ఉన్నదా అని నిర్వాహకురాలు అడగ్గా లారీలు, హమాలీలుగన్నిసంచులసమస్యలేదనితెలిపారు. అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్‌డిఎ పిడి అప్పారావు, ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ వాజీద్ అలీ, డిసివో పద్మ, ఎపిడి సురేష్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజాపక్షం/ మోటకొండూరు : యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెంలో ఇటీవల మరణించిన బర్మల నరసయ్య కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్ ఆధ్వర్యంలో మృతుడు కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, నెమ్మాని సుబ్రహ్మణ్యం, పంతుల రవీందర్, ఏకు సంజీవరెడ్డి, పులి సత్తయ్య, బుడిగే బాలరాజు, ఆడెపు బిక్షపతి,దండ్ల చంద్రయ్య, ముత్తిరెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలక్షన్‌లోనే రెండు ఉద్యోగాలకు ఎంపిక

### ఐఐటి బాంబేలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన పల్లె భావన



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : గురిపెట్టి చదివితే లక్ష్యాన్ని చేదించడం పెద్ద కష్టమేమీ కాదని నిరూపించింది ఆ అమ్మాయి. తాను అనుకున్న లక్ష్యాన్ని చేదించే వరకు విశ్రమించకుండా కష్టపడింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం లింగవారి గూడెం గ్రామానికి చెందిన పల్లె భావన జేఈఈలో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకును సాధించి ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీటు పొందింది. దేశంలోనే అత్యున్నతమైన ఐఐటి బాంబేలోని అధ్యాపకుల పర్యవేక్షణలో నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ కోర్స్ పూర్తిచేసి కళాశాల ప్రాంగణ ఎంపికలో రెండు ఉద్యోగాలకు అర్హత సాధించింది. శనివారం పల్లె బావనకు ఐఐటి బాంబేలో నిర్వహించిన కమెన్స్‌మెంట్ 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీన్యూ సీఈవో చైర్మన్ సుమంత్ సిన్హా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సర్టిఫికెట్ అందుకున్న అనంతరం పల్లె భావన మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో జేఈఈలో జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి ఐఐటి బాంబేలో చేరానని తెలిపారు. రెండవ సంవత్సరం నుంచి గూగుల్ కంపెనీలో ఇంటర్న్ షిప్ చేశానని అన్నారు. ప్రాంగణ ఎంపికల్లో లక్సంబర్గ్ అమెజాన్, జపాన్ హోండా రీసెర్చ్ టీం, హైదరాబాద్ గూగుల్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యానని తెలిపారు. కానీ తాను హైదరాబాదులోని గూగుల్ కంపెనీ లోనే ఉద్యోగం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రజాపక్షంతో తెలిపారు. కుమార్తె గురిపెట్టిన లక్ష్యాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు పల్లె శేఖర్ రెడ్డి,సరళ దంపతులు పుత్రికోత్సాహంతో మురిసిపోతున్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



ప్రజాపక్షం/యాదాద్రి : భగీరథ మహర్షి జయం తి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలలో వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు భగీరథుడు ఘోర తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమిపైకి తెచ్చాడని పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడిందని అన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహనీయుల ఆలోచనా విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు, రుగ్మతలు దూరం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు,వివిధశాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం మూలంగా గత కొన్నేళ్లుగా రైతులు ఎదురకొంటున్న సమస్యలకు పరిష్కారం లభించునుందని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. ఆదివారం సుభాష్ బుగ్గారంలో మాట్లాడుతూ బుగ్గారం మండలాన్ని భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల రైతుల పక్షాన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి చట్టం అమలు విషయంలో ధర్మపురి నియోజకవర్గంలోనే బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం అభినందనియామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు అదేవిధంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.పైలెట్ ప్రాజెక్ట్ కింద బుగ్గారం మండలం ఎంపికైన సందర్భంగా రెవెన్యూ అధికారులు అన్ని గ్రామాల్లో సధస్సులు నిర్వహిస్తారని వాటికీ రైతులు పెద్ద ఎత్తున హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సుభాష్ రైతులకు సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రానికి చెందిన సిఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ధ్యక్షులు చెన్నిబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పందిర్ల లింగాగౌడ్, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, గంట అంజాగౌడ్, బుచ్చాగౌడ్, గంట వెంకటేష్ గౌడ్, అంతెర్పుల గోపాల్, గుర్రపురాములు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

హాజరైన ప్రముఖ సినీ నటి రెజీనా కసాండ్రా



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సహనానికి.. ఓర్పుకు మహిళలు మారుపేరు అని, క్రమశిక్షణ పట్టుదల కృషి కఠోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో ఉన్న వీకన్వెన్షన్‌హాలులో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళాసంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమొక్రటిక్ సంఘ సహవ్యవస్థాపకురాలు రెజీనా కసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్‌ఎస్‌కె చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. కోతులు, కుక్కలకు మానవులతో అనుబంధం ఎక్కువగా ఉంటుందని, వాటిపై దాడులు చేయకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా కృషి చేయాలన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం చైతన్యవంతమవుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్ష లేకుండా డెమొక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభపరిణామమని తెలిపారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు సైతం ప్రభుత్వం తరపున తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీరికి సైతం స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ నటి డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు ఎంఆర్‌ఎస్‌కె చైతన్యలు మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అంటే స్టేజీ మీద మాట్లాడడం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ఎదిరించడంతో పాటు సమస్యలపై గళమెత్తడమే లక్ష్యంగా మహిళలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తూ వారిలో చైతన్యం నింపే కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళ నాయకత్వం మార్పుకు మార్గదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన దాదాపు 25 మంది మహిళా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలు, పలు అంశాలపై మాట్లాడారు. సంస్థ వ్యవస్థాపకులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో డెమొక్రటిక్ సంఘ ట్రస్ట్ ప్రియ రాజీవ్, ప్రతినిధి షేక్ ఆయుబ్, అడిషనల్ డిఆర్‌డిఒ సునీత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్‌కు సిద్దిపేటలో 26 మంది గైర్హాజరు

పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలో 2025 నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లా కేంద్రంలో 883 మంది విద్యార్థులకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో జిల్లా కలెక్టర మనుచౌదరి, పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రెండు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం గంటల వరకు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ముగ్గురు విద్యార్థులను అధికార యంత్రాంగం అనుమతించలేదు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమైనారు. పరీక్ష కేంద్రాల జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్, జిల్లా నీట్ నోడల్ అధికారి గరిమా అగర్వాల్‌లు వేర్వేరుగా పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష నిర్వహణను పర్యావేక్షించారు.పరీక్ష కేంద్రానికి విద్యార్థులు రెండు గంటల ముందే చేరుకున్నారు. గంటన్నర ముందు నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనమతించారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ఆదిలాబాద్,నిజామాబాద్, సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు పరీక్ష సమయం ముగిసిన తర్వత 5 నిమిషాల్లోపు వచ్చిన అప్పటికే డిగ్రీ పరీక్ష కేంద్రం ప్రధాన గేటు వేయటంతో విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. దీంతో విద్యార్థులు,వారితల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమైనారు.

**జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతానికి పకడ్బందీ చర్యలు**

సిద్దిపేట జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతానికి ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర మనుచౌదరి వెల్లడించారు. రెండు పరీక్ష కేంద్రాల్లో సిద్దిపేట, ఆర్డీఓ ఆర్జీఓలను డ్యూటీ మెజిస్ట్రేట్‌గా నియమించి పర్యావేక్షించినట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి, సిద్దిపేట ఏసిపి నేతృత్వంలో సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏలాంటి ఆవాంచనీయట సంఘటనలు జరుగకుండ పరీక్ష విజయవంతంగా ముగిసిందన్నారు. పరీక్ష నిర్వసణలో పాల్గొన్న అధికారులకు అందరికి జిల్లామ కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## సింగరేణిలో పోరాటాలతోనే కార్మిక హక్కుల సాధన





**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం(జి.ఎల్.బి.కె.ఎస్.) రామగుండం రీజియన్ విస్తృత స్థాయి సమావేశం సంఘం నాయకుడు ఈ.రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. సంఘం విలీనం తర్వాత రామగుండం రీజియన్, డివిజన్‌ల నూతన ఉమ్మడి కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఐ.కృష్ణ మాట్లాడుతూ, సింగరేణి గని కార్మికుల హక్కులకై నిస్వార్థంగా, నిజాయితీగా పోరాటాలు చేసిన చరిత్ర జి.ఎల్.బి.కె.ఎస్.కు ఉందన్నారు. అనేక ఆటుపోట్లు, ప్రభుత్వ నిర్భంధాలు, సింగరేణి యాజమాన్య నిరంకుశ విధానాలను ఎదుర్కొన్నదన్నారు. ఈ సంఘం నాయకులు కామ్రేడ్ యు.రాములు, కామ్రేడ్ కుమారస్వామిలతోపాటు ఎంతో మంది కార్మిక నాయకులు అమరులయ్యారన్నారు. ఆ అమరుల స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేద్దామన్నారు. ఈనెల 20న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, నాయకులు దుర్గం పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మరిచిన నగదును అందజేసిన పోలీసులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నుంచి గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌కు స్థానిక పెసరి సునీత తన భర్తతో కలిసి ఆటోలో ఆదివారం ప్రయాణించారు. అయితే ఆటో దిగే క్రమంలో హడావిడిగా తమ బ్యాగును ఆటోలోనే వారు మర్చిపోయారు. బ్యాగును ఆటోలో మరిచామన్న విషయాన్ని గుర్తించి వెంటనే రామగుండం ట్రాఫిక్ పోలీసులకు తెలిపారు. దీంతో రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు సిసి కెమారాల ద్వారా ఆటో వివరాలను సేకరించారు. ఆటోలో మరిచిన రూ.30 వేలను తిరిగి సునీతకు అందజేసినట్లు సిఐ రాజేశ్వర్‌రావు తెలిపారు.

## నేడే ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల అండ్ జూనియర్ కాలేజీ లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం పదవ తరగతి ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులు ఈనెల 5 నుండి 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు .ఎంపీసీ ,బైపిసి ,సిఇసి ,ఎం ఈ సి గ్రూపులలో ప్రతి గ్రూపులో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ,ఆన్లైన్లో అప్లై చేసుకుని అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు .26వ తేదీన ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని వెల్లడించారు.ఎంపికైన విద్యార్థులకు ఈనెల 26 నుంచి 31 వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని చెప్పారు .జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ప్రిన్సిపల్ తెలిపారు. http://183.82.97.97/mstgmstg యూ అర్ ఎల్ ద్వారా అప్లై చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు .

## సమయపాలన పాటించని ఆర్‌టిసి అధికారులు

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ ధ్వజం

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గ పరిదిలో రవాణ శాఖ మంత్రి ఈలాకలో ఉన్న ఏకైక హుస్నాబాద్ డిపో నుండి జనగాం,సిద్దిపేట, వరంగల్. కరీంనగర్, హైద్రాబాద్ ప్రాంతాలకు వెళ్ల వలసిన ప్రయానికులు ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యంతో సమయపాన పాటించక పోవడంతో ప్రయానికులో తీవ్ర ఇబ్బందుల పడుచున్నారని డిఎం కల్పించుకుని వెంటనే బస్సు ఏర్పటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం అయన ఆర్‌టిసి బస్సుస్టాండ్‌లో బస్సులు లేక ఇబ్బంది పడుచున్న ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుకున్నారు. పగ లు కరీంనగర్‌కు 3 గంటలకు వెళ్ల వలసినబస్సు దాదాపు గంటసేపు బ స్సులు రాకపోవడంతో ప్రయాణికు లు తీవ్ర ఇబ్బంది పడ్డిరని ఆయన ఆరోపించారు. బస్‌స్టాండ్‌లో కంట్రోలర్, ప్రయాణికుల గైడు లేక పోవడంతో ప్ర యాణికులు ఎవరిని అడగాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రతి బస్సులో తమ కెపాసీటికి మించి ప్రయాణికులు ఎక్కడంతో బస్సు ఎక్కడ అగిపోతుందో తెలియని పరిస్థితి ఉందని మంచి కండీషన్‌లో ఉన్న బస్సులను, అదనంగా మరిన్ని బస్సులు ఏర్పటు చేయాలని అన్నారు. హుస్నాబాద్‌నుండి నాలుగు పట్టణాలకు వెళ్లు ప్రయానికులకు ఇతర ప్రాం తాలనుండి బస్సు సౌకర్యం లేక పోవడంతో ఇదే డిపో నుండి ప్రయాణికులు ఆదారపడవలసిన పరిస్థితి ఉన్నందున మంచి కండిషన్ బస్సులను నడిపించాలని ఆయన అధికారులను కొరారు. గత రెండు నెల్లక్రితం డాయల్ యు వర్ డిఎం కు ఫోను చేసిన ఎలాంటి ఫలితం లేదని అన్నారు. బస్‌స్టాండ్‌లో కంట్రోలరు గాని గైడుగాని, సమయపాలన పాటించని అధికారులను వెంటనే తొలగించాని అయన అర్ టి సి అధికారులను కోరారు.

## భగీరథ మహర్షికి కలెక్టర్ ఘన నివాళి



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి రాజమనోహర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఎర్లీ బర్డ్' ఆఫర్ పన్ను వసూళ్లలో రామగుండం ఫస్ట్!

రామగుండం నగర ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** 'ఎర్లీ బర్డ్' ఆఫర్‌లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ వర్తించు పథకానికి రామగుండం నగర ప్రజల నుంచి అనూ హ్య స్పందన లభిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక ఇన్‌చార్జి కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. శనివారం నాటికి 47.6 శాతం పన్ను వసూళ్లు సాధించి రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్లన్నింటిలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించిన నాటి నుంచి ప్రతిరోజు సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ పన్ను వసూళ్లు పెరిగేలా చైతన్య పరుస్తున్నామన్నారు. దీంతో నగరపాలక సంస్థ 2025–26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ రూ.18.94 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.9 కోట్లు వసూలు అయినట్లు తెలిపారు. ఈ రాయితీ పథకం గడువు మరో 3 రోజుల్లో అంటే ఈనెల 7వ తేదీతో ముగియనున్నదని, పన్ను చెల్లింపుదారులు త్వరపడి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పథకం సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### 11 కెవి విద్యుత్ వైర్ తెగిపడి

## టాటా ఏస్ వాహనం దగ్ధం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం కేంద్రంలో ఆదివారం ఆదర్శ పాఠశాల సమీప భాగంలో ప్రమాదవశాత్తు అర్చన పెళ్లి పద్మ ఇంటి ముందు నుంచి వెనుగుమట్లకు వెళుతున్న11 కెవి విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి షార్ట్ సర్క్యూట్ తో వైరు తెగి పడడంతో పద్మ ఇంటి ముందు ఉన్న మొక్క జొన్న, టాటా ఎసి వాహనం, స్కూటీ వాహనంపై వైరు పడడంతో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించగా అప్రమత్తమైన అధికారులు విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపివేశారు. విద్యుత్ ఏ ఈ బృందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం కారణంగా కాలిపోయిన ధాన్యానికి,వాహనాలకు దాదాపు 8 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు పద్మ ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబం కావడంతో రెక్కాడితే గాని డొక్కా నిండే పరిస్థితిని, జీవనోపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పద్మ విద్యుత్ అధికారులు కోరారు. విద్యుత్ ఎఈని వివరణ కోరగా పై అధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు.



## బిసిల ఐక్యతకు భగీరథ ప్రయత్నం

తాడూరి శ్రీమన్నారాయణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ పెద్దపల్లి కలెక్టర్ సమావేశ మందిరంలో భగీరథ జయంతిని జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి అధ్యక్షత వహించగా జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా భగీరథ జయంతిని జరుపుతూ ఆయన చారిత్రి ఇతివృత్తం సమాజానికి తెలియజేయడం సంతోషదాయకమని అన్నారు. గంగను బువి నుండి దీనికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. భగీరథ సామాజిక వర్గానికి చెందిన ఉప్పరి సాగర కులస్తులు బిసిల ఐక్యతకు భగీరథ ప్రయత్నం జరపాలని ఈ సందర్భంగా తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. ఆయా మహనీయుల ఉత్సవాలను కుల ఉత్సవాలుగా మార్చేశారని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు. జరగబోయే దేశవ్యాప్త కులగనలలో భాగంగా సాగర ఉప్పర కులస్తులు భాగస్వామ్యమై వారి సామాజిక స్థితిని సర్వే అధికారులకు చెప్పాలని కోరారు.భాగంగా సర్దార్ పాపన్న జయంతికి గౌడ కులస్తుల హాజరవుతున్నారని, చాకలి ఐలమ్మ జయంతికి రజకులు హాజరవుతున్నారని, కొండి లక్ష్మణ్ బాపూజీ జయంతికి పద్మశాలీలు హాజరవుతున్నారని అన్నారు. ఈ త్యాగధనులందరూ కులాల మతల అతీతంగా సమాజ అభివృద్ధికి పోరాటాలు జరిపారని తెలిపారు. వీరిని ఒక కులానికి వర్గానికి అంటగట్టి ఎవరికి వారు తక్కువ స్థాయికి దిగదార్చుకుంటున్నారని తెలిపారు. త్యాగధనుల పోరాటాలు సేవలు సమాజంలో సార్వజనితమని తెలిపారు. నాగరికత పుట్టినప్పటి నుండి సాగర ఉప్పరుల చరిత్ర నిర్మాణమైందని అన్నారు. పెద్దపెద్ద పట్టణాలు నగరాలు నిర్మించడంలో సాగర కులస్తుల మేధస్సు గర్వించ తగ్గదని తెలిపారు. నాగరికత నిర్మాణంలో సాగర్ కులస్తుల పాత్ర వెలకట్టలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ అధికారి రంగారెడ్డి పెద్దపల్లి సాగర ఉప్పర సంఘం నాయకులు లక్ష్మణ్ లతో పాటు వెంకటేశం శ్రీనివాస్ సాగర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం

జగిత్యాల జిల్లా వ్యవసాయ ఇన్‌చార్జి అధికారి వి.భాస్కర్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు శాస్త్రవేత్తలను సమీపం చేయడం ద్వారా నూతన పరిశోధనలను అందించడానికి 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో రేపు వివిధ గ్రామాలలో ప్రారంభించనున్నామని ఆదివారం రోజున జగిత్యాల జిల్లా వ్యవసాయ ఇన్‌చార్జి అధికారి వి. భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. జ గిత్యాల జిల్లా వ్యవసాయ ఇన్‌చార్జి అధికారి మాట్లాడుతూ...ఈ కార్యక్రమం రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడంతో పా టు, వారిని నూతన పద్ధతుల్లో సాగు చేయడానికి ప్రోత్సహించనుందని, ఈ సందర్భంగా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ అనుభవాన్ని పంచుకుని, పంటల పనితీరు, నేల రసాయనాలు, నీటి వినియోగం, ఇతర కీలక అంశాలపై రైతులకు సూచనలు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తాజా శాస్త్రీయ పద్ధతులు తెలుసుకుని వాటిని అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. రైతుల అభివృద్ధికి ఇది విశేషంగా ఉపయోగపడనుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూమిలో ఎక్కువ పంటలు పండించేందుకు నూతన మార్గాలను అన్వేషించాలని జగిత్యాల ఇన్‌చార్జి డిఎఒ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఇది రైతు ప్రగతికి నూతన దిశను సూచించే గొప్ప అవకాశంగా నిలుస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. జగిత్యాల జిల్లాలో రేపటి నుంచి వివిద గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న తేదీల ప్రకారం ఆ గ్రామాలలో శాత్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం కావడానికి రావడం జరుగుతుందని కావున రైతులు గమనించి ఈ సమావేశాన్ని విజయవంతం చేయలని జగిత్యాల జిల్లా వ్యవసాయ ఇన్చార్జి అధికారి భాస్కర్ కోరారు.


## కరెంటు షాక్‌తో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం సాయం

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలం తిప్పనపేట గ్రామానికి చెందిన నల్వాల నరసయ్య, జగిత్యాల పట్టణ 30వ వార్డుకు చెందిన ఎండి అయాన్ అహ్మద్ ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా ఒక్కొక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.50 వేల చెక్కును, రూ.4 లక్షల 50 వేల బాండ్‌ను వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రోజున ఎమ్మెల్యే క్వార్టర్‌లో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అందజేశారు. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంట్ రావడానికి ముఖ్య కారణం కాంగ్రెస్‌పార్టీ ఎన్‌టిపిసి, సింగరేణి తర్మాల్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ హైడ్రో కరెంట్ ఉత్పత్తికి వై.యస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంట్, సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీద మధ్యతరగతి ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అమలు చేస్తున్నాం అని అన్నారు.జగిత్యాల పట్టణంలో 18 వేల మందికి, నియోజకవర్గంలో 55 వేల మంది ఉచిత కరెంట్ తో లబ్ధి పొందుతున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, రౌతు గంగాధర్, మూలాసపు మహేష్, ధూమాల రాజ్ కుమార్, డా.విజయ్, శేఖర్ గౌడ్, తొలిప్రేమ శ్రీనివాస్, రాకేష్, రవిశంకర్, ఉప్పరి రెడ్డి, ఏడిఈ జవహర్ నాయక్, ఏఈలు ప్రవీణ్, సుందర్, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన





**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయ ధ్వజ స్థంభం, నవ గ్రహాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా మాజీ జడ్‌పి చైర్ పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి, మాజీ ఎంకపిటిసిలు సురేందర్ రెడ్డి, దమ్మ రాజిరెడ్డి, ముస్కు నారాయణ రెడ్డి, జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందన్న, మాజీ సర్పంచ్ చంద రాధకిషన్, మాజీ సర్పంచ్లులు శేఖర్, సంతోష్, వెల్దుర్తి మాజీ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు మురళి, సింగం ఆనందం, మల్లేష్, లింగన్న, మోహన్, మహేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం జిల్లాకు గర్వకారణం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిఎన్.భరతలక్ష్మీ అన్నారు. ఇటీవల విడుదలైన ఎస్సెస్సీ ఫలితాలలో 596 అత్యుత్తమ రాష్ట్ర బెస్ట్ మార్కులు సాధించిన ఎస్. క్రీతిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిఎల్ భరతలక్ష్మీ శనివారం సాయంత్రం అభినందించారు. జిల్లా కోర్టులో విద్యార్థినితో పాటు కాకతీయ విద్యాసంస్థలు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యార్థిని రాష్ట్రస్థాయి మార్కులు సాధించి వారి తల్లిదండ్రులకే కాకుండా పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి కూడా కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని కొనియాడారు. ఇంతటి కృషికి కారకులైన కెఓఎస్ యాజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నామన్నారు.
కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భాస్కరరావు, విద్యార్థిని తండ్రి డాక్టర్ కృష్ణ, వివిధ జ్యూడీషరీ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేటి నుండి మెండోరాలో భూభారతి రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రతిపాదికన జిల్లాలోని మెండోరా మండలాన్ని ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. సదస్సుల నిర్వహణ కోసం రెండు రెవెన్యూ బృందాలను నియమించామని, ఈ బృందాలు షెడ్యూల్‌ను అనుసరిస్తూ ఆయా గ్రామాల్లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 4 గంటలవరకు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై రైతులు ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. భూ సమస్యలు కలిగిన రైతులు ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకోవాలని సూచించారు.



## కురిసిన రాళ్ల వాన



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండలంలోని నడిమితండాలో ఆదివారం సాయంత్రం రాళ్ల వాన కురిసింది. దాదాపు 20 నిమిషాల వరకు ఉరుములతో పాటు గాలులతో వాన కురిసిందని స్థానిక ప్రజలు తెలిపారు. రాళ్ల వాన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతి రోజూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలనిఅన్నారు. ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది,ఉన్నారు.

## ఆకాశ గంగను భూమికి తెచ్చిన అపర భగీరథుడు: అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తపస్సు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసిన ఆకాశ గంగను భూమికి తెచ్చిన అపర భగీరథుడు అని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. శ్రీభగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించగా వివిధ శాఖల అధికారులు ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆనాడు భగీరథుడు ఘోర తప్పు ద్వారా అవిశ్రాంతంగా కృషి చేసి ఆకాశ గంగను ఆకాశం నుండి భూమికి తెచ్చాడని పురాత ఇతిహాసాలలో పేర్కొనబడిందన్నారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా ఇప్పటికీ పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో సమాజ హితానికి పాటుపడేందుకు వీలుగా ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాభివృద్ధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగల హల్‌చల్..



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో పట్టపగలే గుర్తుతెలియని దొంగలు హల్‌చల్ చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నాయిని యాదమ్మ, కుమారుడు వంశీ వివాహం ఈ నెల 15వ తేదిన వివాహం కుదిరింది. అందుకు సంబంధించిన విషయాలు మాట్లాడుకునేందుకు నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామానికి ఉదయం వెళ్లి మధ్యాహ్నం 2గంటలకు వచ్చి చూసేసరికి ఇంటి తాళం, బీరువాతాళం పగలగొట్టి ఉంది. బీరువాలో వివాహానికి అప్పు తెచ్చుకున్న రూ. 5లక్షల నగదు, 8తులాల బంగారం ఉండగా చోరి జరిగిందని పోలీసులుకు సమాచారం అందించారు. ఎస్సై మధుకర్‌రెడ్డి, క్లూస్ టీం సిబ్బంది చేరుకొని పలు ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లివస్తుండగా, ఒకరు తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన చాకలి కనకయ్య (36) (బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త) గత ఆదివారం వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లి వస్తుండగా, రాత్రి సమయంలో హుస్నాబాద్ వద్ద త్రాగునీటి కోసం కిందికి దిగగా వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కనకయ్య తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో ఆయనకు అక్కడే ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా గత వారం రోజులుగా అక్కడ ఆయన చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య సౌజన్య, ఇద్దరు చిన్న పిల్లలు శాన్విక, హన్విక ఉన్నారు. అయితే ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ సంతోష వెంకటేష్ గజ్వేల్ లోని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి దృష్టికి తేగా, వారు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ.15 వేల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కనకయ్య మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి క్రమశిక్షణ గల కార్యకర్తను పార్టీ కోల్పోయిందని, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి ఆదుకోనున్నట్లు వివరించారు.

# భావితరాలకు మహనీయుల చరిత్ర

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** భారతీయ పౌరాణిక చరిత్రలో ప్రసిద్ధి చెందిన రాజులలో భగీరథ మహర్షి ఒకరని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఆదివారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, వెనుకబడిన తరగతి సంఘాల నాయకులతో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి గంగానదికి భూమికి తీసుకురావడంలో సంవత్సరాల పాటు తపస్సు చేసి తీసుకువచ్చారని చరిత్ర పేర్కొంటుందని తెలిపారు. మహనీయుల చరిత్రను, భారతదేశ విశిష్టతను భావితరాలకు అందించే విధంగా ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష**

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలురల గురుకుల/కళాశాలలో ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని తెలిపారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం పూర్తి బందోబస్తు మధ్య తరలించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షకు 272 మంది హాజరు కాగా 15 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నీట్ పరీక్ష సమన్వయకర్త లక్ష్మి నర్సింహా, పరీక్ష కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎస్‌సి స్టేట్ టాపర్ కీర్తికి సన్మానం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వకారణమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ బెస్ట్ మార్కులు 596 సాధించిన కాకతీయ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థిని ఎస్.కీర్తిని ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ క్యాంపు కార్యాలయంలో అభినందించారు. విద్యార్థిని రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో రామోజీరావు, ప్రిన్సిపాల్ రణదీప్, రాఘవేంద్ర, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న అంతడుపుల నాగరాజు



**ప్రజాపక్షం/ మందమర్రి:** సాయి అలేఖ్య సాంస్కృత సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో మందమర్రికి చెందిన కళాకారుడు అంతడుపుల నాగరాజు గద్దర్ అన్న ఐకాన్ అవార్డును అందుకున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన ప్రజా కవులను కళాకారులను గుర్తించి సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ శనివారం నాడు బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజుకు గద్దర్ అన్న ఐకాన్ అవార్డు 2025ని తెలంగాణ అసెంబ్లీల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంఎల్‌సి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ నిర్వాహకురాలు అలేఖ్యల చేదుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నాగరాజు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని సంస్థ ప్రతినిదులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక సేవలో జర్నలిస్టు పాత్ర అభినందనీయం

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/నస్పూర్:** సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా నస్పూర్ , శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు ఉచిత మెగా సూపర్ స్పెషాలిటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రెనె సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సహకారం, మంచిర్యాల మెడిలైఫ్ ఆసుపత్రి సౌజన్యంతో ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వమించారు. ఈ వైద్య విబిరాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ , రెనె ఆసుపత్రి చైర్మన్ బంగారి స్వామి ప్రారంభించగా శ్రీరాంపూర్ ఎస్టూజీఎం సత్యనారాయణ ఇసిజి, టూడి ఏకో సేవలను ప్రారంబించారు. మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల అశోక్ శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు జిల్లాలోనే అత్యుత్తమంగా పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను రెనె ఆసుపత్రి ద్వారా ఉచితంగా సేవలు అందించి అందరి ఆదరాభిమానాలు పొందారని అన్నారు. రెనె, మెడిలైఫ్ ఆసుపత్రుల యాజమాన్యాలు సామాజిక సేవా దృక్పథంలో ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ సౌజన్యాలతో వైద్యం అందించం సంతోషదాయకమన్నారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తాము చేపట్టిన ఈ సూపర్ స్పెషాలిటి ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన రెనె సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి యాజమాన్యంకు, మంచిర్యాల మెడిలైఫ్ ఆసుపత్రి యాజమాన్యంకు, తమకు అన్ని విధాలుగా సహకారం అందించిన శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, సెక్యూరిటి అధికారి జక్కారెడ్డి, ఇతర సింగరేణి అధికారులు, పోలీస్ అధికారులకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు భూపతి రవి, ఎబి రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరానికి దాదాపు 1200 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్లు పుల్లూరి సుధాకర్, వసీమోద్దీన్, రెనె ఆసుపత్రి జీఎం బంగారి పవన్ ప్రసాద్, అరవిందరావు, వైద్యులు దినకర్, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిర్వహించిన నీట్ పరీక్ష



### 2025లో 100 మంది గైర్హాజరు

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లాలోని 8 పరీక్ష కేంద్రాలలో ఆదివారం నీట్ పరీక్ష 2025 ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన అర్హత పరీక్షలో మొత్తం 3398 మ ంది అభ్యర్థులకు గాను 3298 మ ంది హాజరయ్యారని 100 గైర్హజరయ్యారని తెలిపారు. గిరిరాజ్ కలాశాలలో 720 మందికి గాను 705 మంది హాజరు 15 మంది గైర్హజరు, యూనివర్సిటీ కాలేజీ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ కళాశాల డిచ్‌పల్లి సెంటర్‌లో 456 మందికి 438, బోధన్ రాకాసిపేట్ జూనియర్ కళాశాలలో 432 మందికి 420, డిగ్రీ కళాశాలలో 432 మ ందికి 422 పాలిటెక్నిక్ కళాశాలలో 384 మందికి 373, డిచ్‌పల్లిలో 384 మందికి 374 మంది మైనార్టీ రెసిడెన్సియల్‌లో 312 మంది 304 మంది హాజరయ్యారన్నారు.

**11.40 వరకు అనుమతించకపోవటంతో అసహనం వ్యక్తం:** జిల్లా కేంద్రంలోని కసాబ్ గల్లీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సెంటర్‌లో 278 మంది అభ్యర్థులకు గాను 262 మంది హాజరయ్యారు. కాగా పోలీసులకు ఎగ్జామినేషన్ సిబ్బందికి వాగ్వావాదం చోటు చేసుకుంది. అభ్యర్థులను గేటు లోపలికి అనుమతించే క్రమంలో తనిఖీలు చేయాల్సి ఉండగా పోలీసులే తనిఖీలు చేయాలని ఎగ్జామినేషన్ సిబ్బంది తమ డ్యూటీ కాదని పోలీసులు కొంతసేపు వాగ్వాదానికి దిగారు. జిల్లా కలెక్టర్ సైతం 11 గంటల నుండి 1.30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు అనుమతి ఇవ్వాలని ప్రకటించినా ఈ పరీక్ష కేంద్రంలో మాత్రం 11.40 వరకు అనుమతించకపోవడంపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు.

## పార్టీ కోసం పని చేసే వారికి పదవులు..



నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజాపక్షం/బైంసా:** బిజెపి పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని,వివిధ విభాగాల్లో పదవులు ఇస్తామని,నాయకులు కార్యకర్తలు ఇలాంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.ఆదివారం బైంసా లోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఇండస్ట్రీలో నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు రావుల రాము,కుంటాల మండల అధ్యక్షుడిగా పసుల నవీన్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనా ఎనపోతుల మల్లేష్,కట్ట రవిలను సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.బైంసా మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అందరు కలిసి పని చేయాలన్నారు.పదవులు రాని వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు,జిల్లా పార్టీ పదవులు,నియోజకవర్గ పార్టీ పదవులు ఇస్తామని చెప్పారు.బిజెపి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు.పదవులు ఇవ్వడంలో బిజెపి అనుబంధం విభాగాలైన ఆర్.ఎస్.ఎస్,హిందు వాహిని,బజరంగ్ దళ్ లకు చెందిన ప్రముఖుల నుండి అభిప్రాయాన్ని సేకరించడం జరిగిందన్నారు.బిజెపి పార్టీ కుటుంబ పార్టీ కాదని,అందరికీ అవకాశానిలు వస్తాయన్నారు.బైంసా హిందువులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ధైర్యంగా నిలిచేది హిందు వాహిని కార్యకర్తలేనన్నారు.హిందు వాహిని నుండి వచ్చిన రావుల రాము నేతత్వంలో బిజెపి పార్టీ పట్టణంలో మరింత బలోపేతం అవ్వాలన్నారు.ఐక్యంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలన్నారు.ముధోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.సంవత్సరంన్నర కాలంలో 350 కోట్ల రూపాయలతో కేంద్ర నిధులు,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు.దశలవారీగా సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,కుంటాల మాజీ ఎంపీపీ గజ్జారంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## త్వరితగతిన ధాన్యాన్ని తరలించాలి



### కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ప్రతినిధి:** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన లారీల్లో తరలించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. హవేలి ఘన్‌పూర్ మండలంలోని కూచన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ముందుగా రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు,ఇతర సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష**

జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఆదివారం నిర్వహించిన నీట్ 2025 పరీక్షకు మొత్తం 487 మంది అభ్యర్థులకు గాను 470 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 17 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. ఉదయం 6 గంటల నుండే పోలీస్ యంత్రాంగం, 8 గంటలకు ఇన్విజిలేటర్లు నీట్ సెంటర్ లకు చేరుకుని పకడ్బందీగా పరీక్ష నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు. పరీక్ష కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం 487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రైతులను ఆగం చేస్తున్న ఐకెపి కేంద్రాలు..



**ప్రజాపక్షం /మాక్లూర్:** మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి గ్రామంలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం రైతులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు.
కాంటా సక్రమంగా జరగడం లేదని, ప్రభుత్వం వెంటనే లారీలు తెప్పించాలన్నారు. లారీలు లేక కాంటాపెట్టిన సంచుల నెంబర్ సీరియల్‌గా ఉన్న ప్రయివేటు లారీలు తెస్తేనే కాంటా పెడతామని రైతులు అంటున్నారన్నారు. ప్రయివేటు లారీలు రైతులను నిలువునా దోపిడి చేస్తున్నారన్నారు. ఒక సంచికి పదిరూపాయలు ఇస్తేనే లోడ్ చేస్తామని అంటున్నారని పేర్కొన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి లారీలు తెప్పించి నిలిచిపోయిన కాంటా అయిన సంచులను వెంటనే తరలించాలని, కాంటా వేగవంతం చేయాలని ఆయన కోరారు. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని అన్నారు.

## 6న కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో ఈ నెల 6న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు ఆదేశాల మేరకు బైంసా పట్టణంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం సమావేశం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెలే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గంలోని, మాజీ ఎమ్మెల్యేలు, లైబ్రరీ చైర్మన్, పార్టీ యువజన, మహిళ సంగా అధ్యక్షులు,రైతు,విద్యార్థి విభాగం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,పీసీసీ సభ్యులు,సేవాదాళ్ అధ్యక్షులు,ఆయా పట్టణ,మండలాల అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,పిఎస్‌సిఎస్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు సమావేశానికి హాజరు కావాలని కోరరు,స్థానిక కమల జిన్నింగ్ ఫ్యాక్టరీ ఎదురుగా శ్రీ బ్యాంక్ ఇట్ హాల్ లో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్,అవేజ్ లు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

ఫోకస్

ఆరోగ్యం

## 'ఆటిజమ్'పై జాగ్రత్తలు అవసరం



సాధారణ పిల్లలు ఏడాది వయస్సులోనే పాకడం, నడవడం, నవ్వడం, ముద్దు ముద్దుగా మాట్లాడడం, తల్లితండ్రుల పిలుపుకు బదులు ఇవ్వడం లాంటివి చేయడానికి ప్రయత్నిస్తూ సఫలం అవుతూ ఉంటారు. కాని కొందరు పిల్లలు మానసిక ఎదుగుదల లోపం కారణంగా అసాధారణం ప్రవర్తన ప్రదర్శిస్తూ ఉంటారు. ఇలాంటి అసాధారణ ప్రవర్తనలో ఆటిజమ్ (మందబుద్ధి లేదా మూగ రుగ్మత) అనే అనారోగ్యం కూడా ఒకటిగా గుర్తించబడింది. వయస్సుకు తగిన మానసిక ఎదుగుదల లేకుండా ఉండే పరిస్థితి బాల్యంలోనే ప్రారంభమై జీవితకాల నాడీ సంబంధ ఆటిజమ్ రుగ్మతగా మారుతుంది. ప్రతి వంద మంది పిల్లల్లో ఒక్కరికి ఈ సమస్య వస్తుంది. పిల్లల మెదడులో కొంత భాగం సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఆటిజమ్ రుగ్మత బయట పడుతుంది. ఆటిజమ్ పెద్ద ప్రమాదకర సమస్య కానప్పటికీ దీనిని నివారించడంలో అనేక సవాళ్లు ఎదుర్కోవలసి వస్తున్నది. మూడేళ్లు నిండక ముందే బయట పడే ఆటిజమ్ లక్షణాలతో మూర్ఛ, నిరాశ, ఆందోళన, హైపర్ ఆక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలు ప్రదర్శించబడతాయి.

- ఆటిజమ్ రుగ్మత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి, ఆ కుటుంబాలకు బాసటగా నిలువడానికి, ఆటిజమ్ పట్ల అపోహలను తొలగించడానికి ప్రతి ఏట 02 ఏప్రిల్ రోజున ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినం ఇతివృత్తంగా అడ్వాన్సింగ్ న్యూరోడైవర్సిటీ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు2023 అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత్‌లో ప్రతి 68 మంది పిల్లల్లో ఒక్కరికి ఆటిజమ్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తేలడం విచారకరం. ఇండియాలో దాదాపు 18 మిలియన్ల ఆటిజమ్ రోగులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- ఆటిజమ్ రుగ్మతను ఆటిజమ్ స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డి)గా కూడా పిలుస్తారు. ఆటిజమ్ రావడానికి కారణాలుగా జన్యుపరమైనవి, గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్లు, గర్భిణి తీవ్ర ఉద్రేకానికి గురికావడం, మెదడులో స్రవించే రసాయనాలు తగిన మోతాదులో స్రవించకపోవడం, నెలలు నిండకుండా ప్రసవం కావడం, కుటుంబ సభ్యులు తగిన సమయం ఇవ్వకపోవడం లాంటివి ప్రధానమైనవిగా పేర్కొనబడినవి. ఆటిజమ్ బారిన పడిన పిల్లలు వయసుకు తగిన మానసిక పరిపక్వత చూపకపోవడం, ఒంటరిగా ఉండడం, వ్యక్తుల కళ్లల్లోకి చూడకపోవడం, ఇతరుల పిల్లలతో కలిసి ఆడుకోవడానికి విముఖత చూపడం, చేసిన పనులనే పదే పదే చేయడం, గాయాలు తగిలినా గుర్తించకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం, పిలిచినా పలుకకపోవడం, సరిగా మాట్లాడకపోవడం, అకారణంగా ఏడ్వడం లాంటి లక్షణాలను ప్రదర్శిస్తారు.
- ఆటిజమ్ రుగ్మత బారిన పడిన పిల్లల తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరమని తెలుసుకోవాలి. పిండిపదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, జనిత లవణాలు, విటమిన్లు, జింక్, ఐరన్, సెలినియం, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్‌ఈ, విటమిన్ కె లాంటి పోషకాలు కలిగిన ఆహారం అందించడం తల్లితండ్రుల బాధ్యత అని మరువరాదు. కాలీఫ్లవర్, బ్రొకోలీ, పెప్పర్, నారింజ, బత్తాయా, పైనాపిల్, స్ట్రాబెరీ, బొప్పాయి, బీన్స్, పుట్టగొడుగులు, పొద్దుతిరుగుడు విత్తనాలు లాంటి పోషకాహారాన్ని అందించాలి. గర్భిణీలు తగు పోషకాహారం తీసుకోవడం, తల్లులు దులవాట్లకు దూరంగా ఉండడం, గర్భిణిలు డాక్టర్ సలహాలు, తల్లులు వాయు కాలుష్యానికి/క్రిమిసంహారక మందులకు దూరంగా ఉండడం, గర్భిణిలు అన్ని రకాల టీకాలను తీసుకోవడం, గర్భంలో శిశువు కదలికల పట్ల వైద్యుల సలహాలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలు ఆటిజమ్ సమస్యకు విరుగుడునా పని చేస్తాయని తెలుసుకోవాలి.
- పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు నిరంతరం గమనించడం, అసాధారణంగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం లాంటి చర్యలు ఆటిజమ్ రుగ్మత తీవ్రతను తగ్గించడంతో లేదా సమస్యను చాలా వరకు పరిష్కరించడం జరుగుతుందనే అవగాహన కలిగి ఉండడం తల్లితండ్రుల కనీస బాధ్యత అని తెలుసుకుందాం, ఆటిజమ్‌కు అవగాహన ఔషధాలతో సమాధానమిద్దాం.

## ఆనందమే.. వెలకట్టలేని మానసిక సంపద



ఆనందం వెలకట్టలేని మానవ మానసిక సంపద. ఆనందంగా జీవించడం ఓ అద్భుత కళ. మన అస్థిత్వానికి పునాది సంతోషమే. ఆనందం అంగట్లో దొరికే అగ్గువ సరుకు కాదు. ముఖంలో నవ్వులు నర్తిస్తే అసలైన ఆనందంగా ఉన్నట్లు కాదు, నవ్వని వారు విషాదంలో మునిగినట్లు కాదు. మానసిక సంతోషానికి, ముఖంలో కనిపించే నవ్వులకు సంబంధం లేదు. మానస్ఫూర్తిగా సంతోషించే వారి ముఖాల్లో కోటి దివ్వెల వెలుగులు జనిస్తాయి. అంతరంగ ఆనంద ఊట బాయిలో ఉబికే ఊటయే సంతోషాల మూట. మన అనుమతి లేకుండా మన నుంచి ఎవ్వరూ ఆనందాన్ని దూరం చేయలేరు. ఆనందం అమూల్య ఆరోగ్యకర మానసిక ఆస్తి. ఆనందాల వేటలో కష్టసుఖాలను అనుభవిస్తూ సాగిపోతున్నాం, కొంత వరకు సఫలం అవుతున్నాం, అధిక శాతం వైఫల్యాలతో సంతోషాలకు దూరం అవుతున్నాం. ఆనందానికి సుఖానికి వ్యత్యాసం మరిచి పోతున్నాం. ఆనందానికి కొలమానం లేదు ఆనందాన్ని చూడడానికి, వర్ణించడానికి వీలు కాదు. సంతోషాన్ని అనుభవించడమే మనకు తెలుసు, వర్ణించడానికి వాక్యాలు దొరకవు. పడుకోగానే మనసారా నిద్రలోకి జారుకునే వారు అదృష్టవంతులు, అసలైన భాగ్యవంతులు.

మన జీవనశైలి, ఆర్థిక స్థితిగతులు, ఆలోచనా విధానం, వ్యక్తిగత అలవాట్లు, విద్య వివేకాలు, సంతృప్త ఆధ్యాత్మిక భావనలు, మానవీయ దృక్కోణం, సర్దుకుపోయే గుణం, ఆశావహ దృక్పథం, కుటుంబ నేపథ్యం, సహచర బంధు మిత్రులు, కార్యాలయ లేదా పని ప్రదేశ్ ప్రభావాలు, సామాజిక స్థితిగతులు, సాంస్కృతిక ఆచార వ్యవహారాలు, మానవ సంబంధాలు, భావోద్వేగ నియంత్రణలు, చిన్న చిన్న విషయాల్లో గొప్ప గొప్ప సంతోషాలను వెతుక్కోవడం, ఆహార అలవాట్లు, ఆశదురాశలు, ఈర్ష్య అసూయ లాంటి అనేక అంశాలు మన ఆనంద క్షణాలను ప్రభావితం చేస్తాయి. ఒక చిన్న సమస్య మన ఆనందాన్ని లాక్కోవచ్చు. ఒక చిన్న సమస్యను తలుస్తూ వందల సార్లు వగచి, తలచి కుమిలిపోయే వారికి ఆనందం అందని ద్రాక్ష అవుతుంది. మనం చేసే ప్రతి పనికి అంతిమ లక్ష్యం ఆనందం వెతుక్కోవడమే. మానవ ఆరాటపోరాటాల గమ్య స్థానం ఆనంద నిధిని పొందడం మాత్రమే. ఆనందానికి, శ్రేయస్సుకు విడదీయరాని బంధం ఉంటుంది. నేటి వేగవంతమైన ఆధునిక డిజిటల్ ఏఐ యుగపు మానవుడికి ఆనందం అందని వస్తువే అవుతున్నది. ఆనందమయ జీవితం గడిపే వారికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. ఆనందమే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని తెలుసుకుందాం. సిరి సంపదలు, కీర్తి, పరువు ప్రతిష్టలు ఆనందాన్ని ఇవ్వకపోవచ్చు. డబ్బుతో విలాసవంతంగా బతకవచ్చు, కాని ఆనందంగా జీవిస్తామనే గ్యారంటీ లేదు. సంపద పెరిగితే సమస్యలు కూడా పెరుగుతూ మన ఆనంద క్షణాలు హరించుకుపోతాయి. శారీరక సౌకర్యమే సుఖం, మానసిక ఉత్తమ స్థితి సంతోషం అని తెలుసుకోవాలి.

ఆనందంగా జీవించడం అనే అద్భుత కళను ప్రచారం చేయడానికి 2012లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ దేశాలు ప్రతి ఏట 20 మార్చిన అంతర్జాతీయ ఆనంద దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ హాపీనెస్‌ను 2013 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆనంద దినోత్సవం ఇతివృత్తం షేరింగ్ అండ్ కేరింగ్ అని తెలుసుకొని, దానిని మన జీవన మంత్రంగా చేసుకొని సంతోషంగా జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

మనం ఇష్టపడే పనిలో సంతోషం దాగి ఉంటుంది. మన పనిని ఇష్టపడడం వల్ల ఆనంద నిధికి చేరువవుతాం. సంతోషంగా జీవించగలగడం ఓ అదృష్టం. బతుకడానికి, జీవించడానికి వ్యత్యాసం ఆనందమే. ఆనందంగా లేని వారు బతుకుతారు, సంతోషంగా జీవనయానం చేసే వారు జీవిస్తారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి అంశం నుంచి మనం ఆనందాన్ని వెతుక్కోవడం నేర్చుకోవాలి. ఆనందం ఎవరు ఇచ్చే వస్తువు కాదని, మనం ఆస్వాదించే జీవన విధానమే మనకు సంతోషాలను ఇస్తుంది. ఆనందంగా ఉండడం, సంతోషాలను పంచడం మన జీవిత లక్ష్యం కావాలి. మరొకరి సంతోషానికి మనం కారణం అయినపుడు మనకు అద్భుత ఆనంద నిధి దొరుకుతుంది. బి హ్యాపీ మేక్ అదర్స్ హ్యాపీ అనే సూత్రాన్ని అమలు చేస్తే మన వెంట ఆనంద సుగంధాలు వస్తాయి.

## వేసవిలో గుండె పదిలం

శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారో పరిశీలిస్తే... వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.



### వేసవిలో పెరుగుతున్న గుండె సమస్యలు.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని కార్డియాలజిస్ట్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోండి..

వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు.

మద్యం – ధూమపానం నుండి దూరంగా ఉండండి దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం – పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

**ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి**

## ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్.బోస్



**ప్రజాపక్షం/కాప్రా :** ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్.బోస్ అన్నారు. ఇసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు అధ్యక్షతన జరిగిన పార్టీ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు ప్రాధాన్యత ప్రామాణికం అయినప్పటికి ప్రస్తుతం దేశంలో పాలకవర్గాలు ప్రజా సమస్యలకు మాత్రం ప్రాధాన్యత ఇవ్వక పోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలి కాలంగా ప్రత్యక్ష పన్నులను గణనీయంగా తగ్గించి పరోక్ష పన్నులు పెంచుతూ ఆదాయాన్ని పెంచేలా చేస్తోందన్నారు. ఆర్థిక భారాన్ని సామాన్య ప్రజానీకంపై కాకుండా సంపన్న వర్గాలపై అధికంగా వేయాలని ఆయన సూచించారు.

**మేడ్చల్ జిల్లాలో సిపిఐ 3వ రాష్ట్ర మహాసభలు...**సిపిఐ 3వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహించేందుకు సిపిఐ రాష్ట్ర సమితి నిర్ణయించిందని, మొదటి రోజున భారీ ప్రదర్శన ర్యాలీతో ప్రారంభమై మిగత మూడు రోజులు ప్రతినిధుల సమావేశాలు ఉంటాయన్నారు. ఈ మహా సభలకు రాష్ట్రం నలుమూలల నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరవుతారని ఆయన తెలిపారు.

## సంక్షేమ పథకాల హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి

సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సంక్షేమ పథకాల హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, చేసిన పథకాలను ప్రచారం నిర్వహించుకోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఎన్నికల్లో హామీనిచ్చిన పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రచారం చేసుకోవడంలో విఫలం చెందుతుందన్నారు. గత ప్రభుత్వం సబండవర్గాలకు ఎన్నో హామీలిచ్చిందని, దళితులకు సిఎం పదవి ఇస్తామని, ఇంటికో ఉద్యోగం, అర్హులందరికీతెల్ల రేషన్ కార్డు, లక్ష రుణమాఫీ హామీలిచ్చి నెరవేర్చలేదని గుర్తు చేశారు. సమావేశంలో సిపిఐ నాయకులు విఠల్‌గౌడ్, సునీల్‌కుమార్, శివరాజ్ పండరి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ డిమాండ్




**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ ప్రతినిధి :** గత ప్రభుత్వ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిలో నది జలాల సద్వినియోగంలో తీవ్రమైన నిర్లక్ష్యానికి అన్యాయానికి గురి అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తగిన నిధులు ఖర్చు చేసి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకటరామిరెడ్డి భవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం పి.సురేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలనరసింహ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న పాలకుల ద్వంద విధానాల కారణంగా జిల్లా సమగ్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధికి మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీని ప్రజా సంఘాలను గ్రామస్థాయి నుండి బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బృగి బాల్‌కిషన్, జిల్లా కార్యవర్గ సభ్యు లు, గోవర్ధన్, అల్వాల్ రెడ్డి, డి.రాము, పి.సురేష్, బిఆర్ విల్సన్, కోటకదిక నరసింహ, చాంద్‌భాషా, సత్యనారాయణ రెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి సి.రాజు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలతో పార్టీ బలోపేతం

జూన్ 21,22 తేదీలలో జిల్లా మహాసభలు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్

**ప్రజాపక్షం/మందమర్రి :** ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్ పేర్కొన్నారు. సిపిఐ మంచిర్యాల జిల్లా సమావేశం మందమర్రి సిఇఆర్ క్లబ్‌లో జిల్లా సమితి సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశంలో కలవేని శంకర్ మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ పట్టణ, మండల మహాసభలు, జూన్ 21,22 తేదీలలో జిల్లా మహాసభలు పూర్తి చేయాలన్నారు. ఆగస్టు 19, 21 తేదీలలో రాష్ట్ర మహాసభలు మేడ్చల్‌లో జరుగుతాయని, సెప్టెంబర్ 21నుంచి 25 జాతీయ మహాసభలు చండీగడ్‌లో జరుగుతాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను ఏరిపారేస్తామన్న ప్రకటనలు మానుకోవాలని, శాంతిచర్చలకు సిద్ధమైన మావోయిస్టు ప్రకటనను స్వాగతించి వారితో మాట్లాడాలని కేంద్రాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, మిట్టపల్లి వెంకటస్వామి, జోగుల మల్లయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, బొంతల లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లయి హమాలీల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్

మే11న ఎఐటియుసి జిల్లా మహాసభలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ డిమాండ్ చేశారు. మే11న వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించే ఎఐటియుసి జిల్లా మహాసభలకు ప్రతి కార్మికుడు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. నర్సంపేట పట్టణంలోని సివిల్ సప్లై హమాలీ గోదాం ప్రాంగణంలో సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సంఘం అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మే 11న ఏనుమాముల మార్కెట్‌లో నిర్వహించే ఎఐటియుసి జిల్లా మహాసభలకు ప్రతి కార్మికుడు యూనిఫామ్ తో పూర్తి బాధ్యతగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బక్కెర కిషోర్, ముద్ర బోయిన మహేందర్, మిట్టపల్లి మహేందర్, గండ మల్ల యాగ స్వామి, ఇప్పటి కుమారస్వామి, కావటి మల్లయ్య, రాయరాకుల సతీష్, తుప్పటి వీరస్వామి, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఎల్ల బోయిన శ్రీను, హనుమకొండ యశోద తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఉనికి చాటేలా సమ్మె

ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్




**ప్రజాపక్షం/ఇల్లెందు :** సింగరేణి ఉనికి చాటేలా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ కార్మికలోకానికి పిలుపునిచ్చారు. స్థానిక విఠల్‌రావు భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 44 కార్మికచట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక సంఘాలను, కార్మికులను బలహీన పరిచే విధంగా తయారుచేసి యాజమాన్యానికి లబ్ధి చేకూరే విధంగా నాలుగు కోడ్‌లు ఉన్నాయని, ఈమేరకు జాతీయ కార్మిక సంఘాలన్నింటిని కలుపుకుని ఈనెల 20న నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్త సమ్మె జరుగుతుందన్నారు. మే రెండో వారంలో సమ్మెకు వెళ్లే విధంగా అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్వంధ వైఖరితో నూతన బొగ్గు గనులు రావడం లేదన్నారు. సింగరేణిలో 27భూగర్భ గనులు, 17 ఉపరితల గనులుంటే 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు 2 భూగర్భ గనులను మూసివేశారని, వాటిలో ఆర్‌కె6, కెకె5 గనులు సంవత్సరంలో మూయనున్నట్లు తెలిపారు. వాస్తవానికి సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందులో సింగరేణి కార్మికులు ఒకప్పుడు 12,000 మంది ఆపరేటర్లుంటే నేడు 600 మంది కార్మికులున్నారని, జెకె5 ఒసి మూతపడనుండటంతో 12 మంది ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. బొగ్గు పుట్టినిల్లైన ఇల్లెందులో జెకె5ఒసి విస్తరణలో భాగంగా పూసపల్లి ఒసిని వెంటనే ప్రారంభించి, కార్మికుల ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలన్నారు. జెకె5ఒసి ఒబి, కోల్ టెండర్లను ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పితే సింగరేణి కార్మికులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తారని తెలిపారు. ఈవిషయమై సింగరేణి సిఎండి జెకె5 ఒసి కోల్ టెండర్‌ను సింగరేణి సంస్థకు కేటాయిస్తే సింగరేణి కార్మికులు బదిలీ కాకుండా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి కార్మికులకు ఇళ్లు కట్టుకోవడానికి రూ.10లక్షలు వడ్డీ లేని రుణం ఇచ్చినట్లు, కోల్ ఇండియా తరహాలో రూ.30లక్షలు ఇళ్లు కట్టుకోవడానికి ఇవ్వాలని కోరారు. సింగరేణి భూగర్భ గనులు ఉన్నచోట సింగరేణి కార్మికులే క్యాంటీన్ నడిపే విధంగా చూడాలన్నారు. సింగరేణి కార్మికుల వైద్యానికి సంవత్సరానికి రూ.250కోట్లు ఖర్చు చేస్తున్న కార్పోరేట్ ఆసుపత్రులు కార్మికుల దగ్గర నుంచి రూ.20లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మికుల వైద్యం కోసం పైసా ఖర్చు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య, కార్పొరేట్ కార్యదర్శి ఎస్‌వి రమణమూర్తి, శాఖా కార్యదర్శి మహమ్మద్ నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవర కొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, అజ్మీర కిశోర్, మంచాల వెంకటేశ్వర్లు, ఎస్.రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికం
REGIONAL NEWS



వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## దేశ భవిష్యత్ సిఎలపైనే...

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** దేశ భవిష్యత్ సిఎ(ఛార్టెడ్ అకౌంటెంట్)ల పైనే ఆధారపడి ఉందని శ్రీ బాలానగర వెంక టేశ్వరస్వామి మాజీ ధర్మకర్త గందె గోవిందరాజులు అన్నారు. నగరంలోని స్టేషన్ రోడ్డులో సూరజ్ ఎర్రం అండ్ కంపనీని గందె గోవిందరాజులు, వారి బంధువులు ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ.. వ్యాపార, వాణిజ్య సంస్థల యాజమానులు, అన్ని వర్గాల ప్రజలు సూరజ్ ఎర్రం కంపనీ సేవలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సీఏలు, కంపనీ నిర్వాహకులు సిఎ సూరజ్‌బాబు, మధునిక దంపతులు, ఎర్రం సంతోష్ సుధారాణి దంపతులు, భవాని, మంచాల చంద్రమౌళి సరిత దంపతులు, గోవిందరా జులు శ్రీలక్ష్మి , శషాంక్ భాగ్యలక్ష్మి , గంగిశెట్టి హరినాథ్ పాల్గొన్నారు.



## గ్రీన్‌వుడ్ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభి నందించారు. ఆదివారం గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్,చీర్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,డైరెక్టర్ ఆకుతోట సుదాకర్ విద్యార్థులతో కలిసి హైదరాబాద్‌లో రాష్ట ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన వైదిక్ సాయి, అనున్యతో పాటు తల్లిదండ్రులను మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/రాయపర్తి:** తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మం డ లంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.మృతుని బంధువులు,పోలీసుల వివరా లు ప్రకారం మండలంలోని కొత్తూ రు గ్రామానికి చెందిన నాల్లం యాదగిరి (55)అనే గీత కార్మికుడు రోజు లాగానే శనివా రం సాయంత్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా కాలు జారీ ఒక్కసారిగా చెట్టుపైనుండి కింద పడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే వరంగల్ ఆస్ప త్రికి తరలించారు. చికిత్స పొందుతూ యాదగిరి ఆదివారం ఉదయం మృతి చెందినట్లు వారు తెలిపారు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం

పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 4680 మంది గాను 4574 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 106 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు హాజరైన అభ్యర్థుల హాజరు శాతం 97.73 గా నమోదయింది. జిల్లాలో అత్యంత పక డ్బందీగా నిర్వహించిన ఈ పరీక్ష మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగింది. హను మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులు బాలరాజు, నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌కు దరఖాస్తులు స్వీకరణ

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని, బండ్లగూడెం గ్రామంలో ని గల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల (జూనియర్ కాలేజీలో) ఇంటర్మీ డియట్ విద్యా సంవత్సరానికి, దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్, ఎల్.అన్నపూర్ణ తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జూనియర్ కాలేజీలో, ఇంటర్మీడియట్ బాలికల కు, ఒకేషనల్, ఎంఎల్‌టి, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, 40 సీట్లు ఖాళీ ఉన్నాయని, ఆసక్తి గల బాలికలు, కాలేజీలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కోసం, 8179985886, ఫోన్ నెంబర్‌ను సంప్రదిం చాలన్నారు. ఇందులో భాగం గా, కస్తూర్బా గాంధీ పాఠశాలలో, ఆరవ తరగతి 40, ఏడవ తరగతి,10 చదువుకునే బాలికలకు, సీట్లు ఖాళీ ఉన్నాయి. మీయొక్క దరఖాస్తుల స్వీక రణ కోసం, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో సంప్రదిం చాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/నర్సంపేట:** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సం పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని పరిశీలించారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిన ట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుం టున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేం ద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలె క్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదే శించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్‌లు, గన్నిబ్యాగులు, తాగునీరును అందు బాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బం దులకు గురి కాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. శామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫ రాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీని వాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాష షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ భారతిలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైనా స్టేషన్‌ఘనపూర్ మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రతిష్టాత్మ కంగా నిర్వయిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సోమవారం నుండి చేపట్ట నున్న రెవెన్యూ సద స్సుల ఏర్పాట్లపై అధికారులు పాటించాల్సిన విధి విధానాలపై ప్రత్యే డిప్యూటి కలెక్టర్లు, ఆర్‌డిఓలు, తహాశీల్దార్‌లో సమీక్ష నిర్వ యించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా రెండో విడత లో స్టేషన్ ఘనపూర్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతులు ఎదు ర్కొంటున్న భూ సమస్యల పరి ష్కారం కోసం గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులను నిర్వ యించనున్నట్లు తెలిపారు. రైతులు వారికి ఉన్న భూ సమ స్యలను తెలియజేయాలన్నారు. రైతుల భూ సమస్యల్ని పరిష్కరించేందుకు ఈ నెల 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు గ్రామాల వారిగా రైతులు సదస్సులు ఉంటాయన్నారు. భూ సమస్య ఫారాలు అందుబాటులో ఉంచాలని భూ సమ స్యపై దరఖాస్తుల వివరాలు రిజిస్టర్ చేయా లన్నారు. సదస్సులు జరిగే ప్రతి రోజు అధికా రులు ఉదయం 9 గంగల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. దృవీకరణ పత్రం అందజేయాలని, ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నివేదికలు సమర్పించాలని, ఎవరు నిర్లక్ష్యం చేసినా చట్టప రమైన చర్యలు ఉంటాయన్నారు. దరఖాస్తుదారులు ఎదైనా సమస్య వచ్చినట్లయితే వెంటనే అధికారులు తెలియజేయాలని కోరారు.

## భారీ వటవృక్షం తొలగింపు



**ప్రజాపక్షం/నెక్కొండ:** కొన్ని సంవత్సరాల క్రితం మొలిచిన మర్రి(వటా) వృ క్షాన్ని కొందరు ప్రబుద్ధులు భారీ మిషనరీ (జెసిపి) కూకటి వేళ్ళతో తొలగించిన ఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి నర్సంపేట వెళ్లే ప్రధా న రహదారి చంద్రగొండ క్రాస్ రోడ్ పనికర గ్రామాల మధ్య ఉన్న మూల మలుపు వద్ద జరిగింది.చెట్టు చుట్టు మంటలు పెట్టి చెట్టును మంటల్లో తగలబెట్టారు. మట్టి తీస్తున్న క్రమంలో మిషన్ భగీరథ పైపు పగిలి పోయింది. దీంతో మాను కోట జిల్లా బోద్దిగొ ండలో నీరు సరఫరాల నిలిపి వేసి(గూడూరు, ఖానాపురం, నర్సంపేట, చెన్నా రావుపేట, దుగ్గొండి, నెక్కొం డ,) మండలాలకు సరఫరా ను నిలిచిపోయాయి నట్లు పలువు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ పూర్తి వివరాలు తెలపకుండా మిషన్ భగీరథ అధికారులు తెలిపిన పట్టింపు లేదని సమా చారం. ప్రభుత్వం ఒక పక్క చెట్లు పెంచుతుంటే, కొం దరు పెరిగిన చెట్టును ఇలా తొలగించడం దారణమన్నారు. సంబంధిత అధి కారులు చర్యలు తీసుకో కపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

## వేగవంతంగా సుందరీకరణ పనులు

రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేం ద్రంలో ఆదివారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్య టించారు.ఎల్కతుర్తి బస్టాండ్ వద్ద అంబేద్కర్ జంక్షన్ సుందరీ కరణ పను లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించా రు. జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా లైటింగ్ సిస్టం, గార్డెన్ గ్రీనరీ రోడ్ సెంట్రల్ లైటింగ్ హనుమకొండ వైఫ్ నుండి అంబేద్కర్ జంక్షన్ వర కు, ఎమ్మార్వో ఆఫీస్ వరకు సుందరీకరణ పనులను కొనసాగించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కి ఆదేశించారు. అనంతరం ఎల్కతుర్తి బస్ స్టేషన్ లో ఇటీవల ప్రారంభించిన ఇందిరామహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి కార్యకర్తలు, అధికారులతో కలిసి అల్పాహారం చేశారు. ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వ్యాపారం ఆర్థిక అభి వృద్ధి బాగుంటుందని ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ మహిళలకు సూచిం చారు.అనంతరం కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి

కెయు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి సురేష్ లాల్




**ప్రజాపక్షం/హనుమకొండ :** సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు సంఘటనలను రాజకీ యం ఒక చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీ డియా ప్రతిబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం సంచాలకులు ప్రొఫె సర్ బి.సురేష్ లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం 2022–2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంకు దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జర్న లిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగాని మల్లే శ్వర్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముం దుగా పహల్గంలో ఉగ్రవాదుల దా డుల్లో మరణిం చిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ పేదరికం నిరక్షరా స్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉం డాలని, జర్నలిస్టులు తపన పడాలని ఆకాంక్షిం చారు.మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్ర స్తుత ఆధునిక సమా జంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపం చంలో ఏ సం ఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నా యని ఆయన గుర్తు చేశారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవ డానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని, ప్రపంచీకరణ నేపథ్యంలో శా స్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూ లంగా గుర్తించిన మేద (ఏఐ) మిషన్‌లర్నింగ్ (ఎం ఎల్)మీడియా స్వరూపంలో మార్చేశా య న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయం ప్రజా సంబంధాల అధికారి ప్లేస్మెంట్ ఆఫీ సర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలి స్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలి పారు.అనంతరం డాక్టర్ వెంకటరమణ, ఈ కార్య క్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్‌లు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరు మళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు మహర్షి భగీరథుడు స్ఫూర్తి





కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా వి జయాన్ని సాధించవచ్చని భగీరథ మ హర్షి నిరూపించారని జిల్లాకలెక్టర్ డా క్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఆదివా రం జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన స ంక్షేమశాఖ ఆధ్వర్యంలో భగీరథ జయ ంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడు కులకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల గొప్పతనా న్ని ఆదర్శంగా తీసుకోవాలని, వారి జీ విత విశేషాలను ప్రజలకు తెలియజేయా లన్న సంకల్పంతో ప్రభుత్వం వేడుకల ను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తె లిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌సంధ్యారాణి, డిఆర్‌ఓ విజయ లక్ష్మి , జిల్లా బిసి సం క్షేమ అధికారి పు ష్పలత, జిల్లా అధికారులు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


### మహర్షి భగీరథ ఆశయాలు స్ఫూర్తిదాయకం

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మహర్షి భగీరథుని ఆశయా లు నేటితరానికి స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం ఐడిఒసి కార్యాలయంలో బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతిని బిసి సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థలు అద నపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పిం చారు.ఆమె మాట్లాడుతూ, మహర్షి భగీ రథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలి చిన వ్యక్తిత్వం, ప్రతి పౌరుని కీ స్ఫూర్తి దాయకమని కొనియాడారు. మహర్షి భగీరథ ఆశ యాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజ మైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సం ఘం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, సగ ర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు స త్యవతి కృష్ణ, సగర యువజన సం ఘం జిల్లా అధ్యక్షులు హేమంత్, బిసి సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కా ర్యా లయ సిబ్బంది, వివిధ కుల సం ఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో ఎగ్జిబిషన్ ప్రారంభం





**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ నగరం,బాల సముద్రం లోని కుడా మైదానం (హ యగ్రీవ చారి మైదానం)లో ఎగ్జిబిషన్ ను శని వారం సాయంత్రం హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజెందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రా రంభం అయింది. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎండాకాలం సెలవుల్లో విద్యార్థులు వారి తల్లి దండ్రులు, పిల్లలు పెద్దలు అందరూ చల్లని సాయంత్రం వేళ సందర్శించి ఉల్లాసంగా ఉత్సా హంగా గడిపి మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ యాజమా ని అస్లాం మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ను హన్మ కొండ, వరంగల్ మరియు కాజీపేట జంటనగరా ల ప్రజలకోసం ఈసారి ఒక క్రొత్త వెరైటీ ఉండాలి అనే ఉద్దేశ్యంతో అతిభారీ వ్యయం తో కాశ్మీర్ అందాలు, జల కన్యల విన్యాసాల ను ప్రదర్శిస్తు న్నట్లు చెప్పారు, అలాగే సం దర్శకులను విశేషం గా పిల్లలను పెద్దలను సంతోష పెట్టే అంతర్జా తీయ స్థాయిలో ఇటాలియన్ టైప్ అమ్యూజ్మెంట్ పార్క్‌లో రేంజర్ మరియు రివాల్వింగ్ టవర్లు ప్ర త్యేకం కాగా దేశంలోని భిన్న సంస్కృతుల ను ప్రతి బింబించే రాజస్తాన్, లక్నో, హర్యానా మరెన్నో రాష్ట్రాల కలంకారీ, చేనేత, ఫ్యాన్సీ బ్యాంగిల్స్, ఇమిటేషన్ జ్యూవెలరీ, లెదర్ గూడ్స్, రుచికరమైన కలకత్తా చాట్ బండార్, సిమ్లా మిర్చి, ఢిల్లీ పాప డాలు అలాగే శీతల పానీయాలు, ఐస్క్రీమ్ తదిత రాలు సందర్శకుల కోసం కోసం సుమారు 100 కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెసు నాయ కులు ఈవి. శ్రీనివాస్, చంద్రపాల్, బట్టి శ్రీనివా స్,సార ంగపాణి, సత్యనారాయణ,మేనేజర్లు శ్రీ కాంత్, ఫిరోజ్, 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, 5వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మన్నారాయణ , వేల్పుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా హనుమాన్ జంక్షన్ ,దబ్బాల ఎక్స్ రోడ్డు వద్ద స్థానిక ఎమ్మె ల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి జయంతి వేడుక సందర్భంగా దబ్బాలు జంక్షన్‌లో ఆదివారం మహ ర్షి విగ్రహ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సగర సం ఘం సభ్యులైన ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. సగర సంఘం బాడీ, సగర సంఘానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు ఈ కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. అలాగే రవీంద్రభారతి జరిగే శ్రీ శ్రీ శ్రీ సగ ర భగీరథ మహర్షి జయంతి వేడుకలకు హనుమకొండ జిల్లా నుండి అధి క సంఖ్యలో సగర సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరి గిందని,అలాగే రాష్ట్ర స్థాయిలో ఆరు లక్షల పైగా సగర సభ్యులు ఉన్నం దున సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రికి వినతి పత్రము అందజేయడం జరిగిందని సగర నాయకులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల ఎస్ఎస్‌సి ర్యాంకర్లకు సన్మానం

కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహణ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహ బూబాబాద్ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్‌సి ర్యాంకులు సాధిం చిన 13మంది విద్యార్థులకు సన్మా నం చేశారు. జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన గూడూరు మండల జెడ్‌పిహెచ్ఎస్ తీగలవేణి విద్యార్థిని బా దా వత్ పరమేశ్వరిని సన్మానించారు. ఈ సందర్భ ంగా వాకర్స్ అసోసియేషన్‌అధ్యక్షులు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏసిజిఇ మందుల శ్రీరాములు మాట్లా డుతూ రాష్ట్ర స్థాయిలోనే ఎస్ఎస్‌సి పరీక్షల్లో మహ బూబాబాద్ జిల్లా మొదటి ర్యాంకు సాధించడానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు జిల్లాలోని ప్రధానోపాధయాయులందరూ ప్రత్యేకశ్రద్ధ కనపర్చిజిల్లాలో నిర్వహించిన అన్నిప రీక్షలకు విద్యా ర్థులు హాజరయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. విద్యార్థులు కాళోజీ వా కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొందుతున్న ఈ సన్మానం వారి జీవితంలో మరింత పట్టుదల పెం చి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడా లని ఆయన ఆకాంక్షించారు. మైస శ్రీనివాస్ సహ కారంతో వివిధ జిలాల్లోని వివిధ గురుకుల పాఠ శాలలకు స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ప్ర త్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల, జిల్లా స్థా యిలో ప్రథములుగా నిలిచిన కంబాలపల్లి, తీగల వేణి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గుడ్ ఫ్రెండ్స్ నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమ ంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, మేడ వెంకటేశ్వర్లు, మధుసూధన్‌రెడ్డి,తోడేటి వెం కన్న, వెంకటేశ్వర్లు,సాగర్, నరేష్, దేవ్‌సింగ్, బూర్ల ప్రభాకర్, కిషన్,రమేష్,గాంతి దేవేందర్ రెడ్డి, రామకృష్ణ,సాంబయ్య, రవీందర్,కిషన్,రామ కృష్ణ,సంద వెంకన్న, వివిధ పాఠశాలల హెచ్ఎం లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** కల్లు గీతా కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు గీతా కార్మికులు ఆదివారం వినతి పత్రం సమర్పించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె బోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌లు మా ట్లాడుతూ 50 సం వత్సరాలు నిండిన ప్రతి గీతా కార్మికుడికి వృత్తి ఫించన్ తక్షణమే ఇవ్వాలని, టూవిలర్ బైక్‌లు ఇవ్వా లని, ఏజెన్సీలో గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరణ చేసి సంక్షేమ పథ కాలు అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని, తాటి చెట్టుపై నుండి పడిన బాధితులకు ఇచ్చే మెడికల్ సర్టిఫికేట్‌లు సులభతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీతా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేం దర్ గౌడ్, జిల్లా నాయకులు మునసేపల్లి కుమార్ గౌడ్, కునూర్ అశోక్ గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, పుల్లి రమేష్ గౌడ్, బుర్ర జనా ర్ధన్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, కల్లు గీతా కార్మిక సం ఘం మల్లంపల్లి మండల బాధ్యులు శ్రీకాంత్ గౌడ్, బొమ్మెర శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీనివాస్, కైరి మొగిలి, మునిగాల శ్రీని వాస్, పున్నం గౌడ్, గీతాకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాలను ఈ ప్రాంత రైతులు సద్వినియోగం చేసు కోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు సూచించారు. ఆదివారం భూపాల పల్లి మండలం కొంపల్లి, గుడాడుపల్లితో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంప ల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగా, కాశీంపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు బోరు మోటార్లను స్విచ్చాన్ చేసి ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లా డారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్ర త్తపడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆర్టిఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## 2,671 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వైద్య విద్యను అభ్యసించేందుకు నిర్వహించే నీట్ యుజి (2025) ప్రవేశ పరీక్ష ఖమ్మంజిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 2,739 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2,671 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 68మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షకు మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాంతి నగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నెస్పి కెనాల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, యూనివర్సిటీ పిజి కళాశాల, కేంద్రీయ విద్యాలయం కరుణగిరిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద సమీపంలోని జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేశారు. అధికారులుపరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

## హైదరాబాద్‌లో ఆర్‌టిసి కార్మిక కవాతు

**ప్రజాపక్షం/ఖమ్మం :** హైదరాబాద్‌లో సోమవారం జరగనున్న ఆర్‌టిసి కార్మికుల కవాతును జయప్రదం చేయాలని ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి పాటి అప్పారావు విజ్ఞప్తి చేశారు. 12 ఏళ్లుగాఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కార్మిక వర్గ సామూహిక హక్కులు, సంక్షేమం, జీతభత్యాల సవరణ , పదోన్నతులు, పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపు, పని వాతావరణంలో మెరుగుదల, వృత్తి గౌరవానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆర్థిక స్థిరత్వాన్ని, కార్మికుల మానసిక ప్రశాంతతను ఈ సమస్యలు దెబ్బతీస్తున్నాయని అప్పారావు తెలిపారు. ఆర్టిసి కార్మికులు ఐక్య కార్యాచరణతో ఆర్‌టిసి కళా భవన్ నుంచి బస్ భవన్ వరకు చారిత్రాత్మక కవాతును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడు ఈ ర్యాలీలో భాగస్వాములు కావాలని తమ సహా ఉద్యోగులతో కలిసి ర్యాలీ జయప్రదానికి కృషి చేయాలని అప్పారావు విజ్ఞప్తి చేశారు.

## గురుప్రసాద్‌కి ఐఎల్ నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం :** సీనియర్ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద్‌కు ఐఏఎల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం న్యాయవాదగా, ఐఎఎల్ నాయకునిగా గురుప్రసాద్ పేదల పక్షాన పని చేశారని ఐఎఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావులు తెలిపారు. గురుప్రసాద్ మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి ఎంజి ప్రియదర్శినికి కూడా ఐఎఎల్ నివాళులర్పించింది. నివాళులర్పించిన వారిలో మహిళా కార్యదర్శి షేక్ నస్రీన్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు , ఐఎఎల్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ప్రజాపక్షం/ఏన్కూర్ :**రోడ్డు ప్రమాదంలో భార్య మృతిచెందగా భర్త, బిడ్డ పరిస్థితి విషమంగా మారిన సంఘటన మండల కేంద్రం ఏన్కూర్‌లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ రఫి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిదిలోని రామా తండాకు చెందిన సోడియం బ్రహ్మ, భార్య సంధ్య, కూతురు అమృత ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంపై రామా తండానుంచి ఏన్కూర్ ప్రధాన సెంటర్‌కు వెళుతుండగా అదేసమయంలో మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుకవైపునుంచి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది.సంఘటనలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనం లో ఖమ్మం తరలిస్తుండగా సోడియం సంధ్య (38) మార్గమధ్యంలో మృతిచెందింది. ఇదిలా ఉండగా తండ్రి, కూతురు పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రఫి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి


**ప్రజాపక్షం/జూలూరుపాడు:**కారు ఢీకొని మహిళా మరణించిన ఘటన బేతాళ పాడు పంచాయతీ పీకలా తండాలో జరిగింది. వివరాలలోకి వెళితే.. ఎస్సై జూలూరుపాడు రవి కథనం ప్రకారం.. మృతురాలు అయిన గుగులోతు బుల్లి ,భర్త పేరు: పీన,58 సంవత్సరాలు అను ఆమె తన అన్న అయిన బానోతు కసన ద్విచక్ర వాహనం వెనకాల కూర్చొని పడమటి నరసాపురం వెళ్లి, అచట పనులు ముగించుకొని తిరుగు ప్రయాణమై ఇంటికి వస్తుండగా, మార్గ మధ్యలో రేగళ్ల తండా గ్రామ శివారుణ గల కోళ్ల ఫారం వద్దకు చేరుకునే సరికి, బానోత్ కసన నడుపుకుంటూ వస్తున్న ద్విచక్ర వాహనాన్ని, వెనకాల నుండి కారు అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి ఢీకొనగా కింద పడిపోయిన గుగులోతు బుల్లికి తీవ్ర రక్త గాయాలు కాగా,వెంటనే అచటనున్న స్థానికులు చికిత్స కొరకు ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గత రాత్రి 11:30 గంటల సమయంలో మరణించినది. మృతురాలి కుమారుడు గుగులోతు అప్పు నాయక్ , తండ్రి పేరు పీన , కారు డ్రైవర్ అయిన బానోతు రవి తండ్రి పేరు సేవియాపై చట్టరీత్యా చర్య తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది.

## పలువురిని పరామర్శించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఇల్లెందు:** రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఇల్లెందులోని పలువురిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎబిఎన్ ఆంధ్ర జ్యోతి విలేకరి బొమ్మగాని రమేశ్, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌరిశెట్టి సత్యనారాయణలను ఆదివారం వారి చెంతకు వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానసికంగా ఎటువంటి ఇబ్బందులు పడొద్దని ప్రశాంతంగా ఉండి త్వరితగతంగా కోలుకొనే విధంగా తగు శ్రద్ధ చూపించాలని, తమకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు , తుమ్మల అనుచరులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె.జానీ, కోటగిరి ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్




**ప్రజాపక్షం/ఖమ్మం :** అన్ని రంగాల్లో తీవ్ర అణిచివేతకు గురవుతున్న ఒబి సిలకు చట్ట సభలలో రిజర్వేషన్ కల్పి ంచే సమయం ఆసన్నమైందని బిఆర్ ఎస్ పార్లమెంటరీ ఉప నాయకులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బిఆర్ఎస్ స్వాగతిస్తుందన్నారు. కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా దామాషా పద్దతి ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కూడా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఒబిసి వర్గానికి రిజర్వేషన్లు అమలు చేయడానికి ఈకులగణన దోహదపడుతుందన్నారు. యశోద ఆసుపత్రి యజమాన్యం ఏర్పాటు చేసిన కాపు సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపు ఇతర బిసి జనాభాను 50 లక్షల వరకు తగ్గించి చూపారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు. యశోద ఆసుపత్రి యజమాన్యం ఆరువేల రాయితీ కార్డులను అందించడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి ఛైర్మన్ , తమిళనాడు, కర్ణాటకు చెందిన సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మధిర పట్టణాభివృద్ధే ధ్యేయం

### రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి



**ప్రజాపక్షం/మధిర:**నియోజకవర్గ కేంద్రమైన మధిరను స్మార్ట్ సిటిగా అభివృద్ధి చేయటమే తన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మధిర పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో రూ.128కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులను ఆదివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజి ఏర్పాటు కావాలన్న ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. మధిర పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర మున్సిపాల్టీ పరిధిలోని మధిర పట్టణం, అంబారుపేట, మడుపల్లి, ఇల్లెందుల పాడు, జిలుగుమాడు గ్రామాలకు కలుపుకుని అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. మధిర పట్టణంలో మేజర్ స్మార్ట్ వాటర్ డ్రైన్ ఆర్‌సిసి రిటైనింగ్ వాల్, ఒసి ఇ ఎంఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండ్ గ్రౌండ్ డ్రైనేజి పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధింత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం వల్ల పట్టణవాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పట్టణంలో పారిశుధ్యం, గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్ర జలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. వైరా ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల స ంస్థ చైర్మన్ , ఖమ్మం ఆర్‌డిఒ , డిసిసి అధ్యక్షులు ,మండల అధ్యక్షులు , పట్టణ అధ్యక్షులు , మున్సిపల్ కమీషనర్ , మధిర తహసీల్దార్ , ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో గాలివాన బీభత్సం

### అకాల వర్షంతో తడిసిన ధాన్యం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట:**అశ్వారావుపేట మండలంలో ఆదివారం ఈదురుగాలలు, ఉరుములు, మెరపులతో కురిసిన అకాల వర్షం కురిసింది. అకాల వర్షంతో వాతావరణ చల్లబడటంతో ప్రజలు సేదతీరారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఆరబోసిన ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు తమ పంటలను కాపాడుకోవటానికి ప్లాస్టిక్ కవర్లు, తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగిం వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దవ్వటంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో అధికారుల నిర్లక్ష్యం వలననే మాకు ఏ పరిస్థితి ఏర్పడిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

## ‘ఆపరేషన్ కగార్’ను వెంటనే నిలిపివేయాలి : తమ్మినేని




**ప్రజాపక్షం/ఖమ్మం :** కేం ద్రం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని మావోయిస్టుల పేరున ఆదివాసీలపై జరుగుతున్న అమానుష దాడులను నిలిపివేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఏడాది కాలం నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేస్తామంటూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై దాడులు చేస్తుందని ఆయన ఆరోపించారు. శాంతి చర్చలకు మావోయిస్టులు సిద్ధమంటూ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అణిచివేత చర్యలకు పాల్పడడం దారుణమని ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని తమ్మినేని తెలిపారు. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం బండారు రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడుతూ పౌర సమాజంలోని మేధావులు, పౌర హక్కుల సంఘాల నేతలు శాంతి చర్చలకు తాము మధ్యవర్తులుగా వ్యవహరిస్తామని కోరిన కేంద్రం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలు పాలక వర్గాలుగా ఉండి కూడా శాంతి చర్చలను కోరుతున్నాయని అయిన కేంద్రం పట్టించుకోకుండా ఫాసిస్టు ధోరణిని అవలంభిస్తుందన్నారు. అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్ జరుగుతుందన్నారు. కేంద్ర వైఖరి మారకపోతే సిపిఎం ప్రజాస్వామిక శక్తులు, వామపక్ష, ప్రతిపక్ష పార్టీలను కలుపుకుని ఉద్యమిస్తామని తమ్మినేని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ రైతు సంఘం జిల్లా నాయకులు నకిరేకంటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ములకలపల్లి మండలంలోని కమలాపురంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పండించిన పంటలను మద్దతు ధరతో సకాలంలో కొనకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు రాజ్యాం, రైతు ప్రభుత్వమని చెపుతున్న పాలకులు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం దారుణమని అన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. తేమ శాతం, ఇతర షరతులు లేకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి గ్రామానికి ధాన్యం గోడౌన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి సవళ్ల శివ, రైతులు నకిరెకంటి ప్రసాద్, కుక్కమూడి రాములు, బైటి భద్రయ్య, నరేందర్, కొట్టే బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నెట్ బాల్ సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక మండల పరిధిలోని పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో జరిగింది. బచ్చోడు ఉన్నత పాఠశాల, హా ర్వెస్ట్ క్యాడర్ వ్యాలీ తదితర విద్యా సంస్థల నుండి 30 మంది బాలురు, 2 8 మంది బాలికలు హాజరయ్యారు. 24 మంది బాలురను 24 మంది బా లికలను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. సెంట్‌జోసెఫ్ విద్యా సంస్థలో బా లికలకు పెద్ద వెంకటగిరిలో, బాలురకు శిక్ష ణ ఇవ్వడం జరుగుతుందని ని ర్వాహకులు తెలిపారు. వీరిలో నుంచి ఎనిమిది మందిని ఎంపిక చేసి ఈ నెల 15 నుంచి 17 వరకు జనగాంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప ంపడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , హైస్కూల్ ఛైర్‌పర్సన్ , పిడిలు , నెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి , కోశాధికారి అ ఖిల్, స్థానిక ప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం చెబుతున్నట్లుగా నిరుపేదలకు ప్రాధాన్యతనివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కోరారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం మితి మీరుతుందని తద్వారా ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎల్ 1లో ఉన్న పేదలకు సైతం అన్యాయం జరుగుతుందన్నారు. సిపిఐ 29, 30, 33 డివిజన్ల సంయుక్త మహాసభ ఆదివారం త్రీటౌన్‌లో జరిగింది. మహాసభకు లింగయ్య, అశోక్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ దశాబ్ధ కాలంగా పట్టణీకరణ వేగంగా జరుగుతుందని పట్టణంలో మౌలిక వసతుల కల్పన భారంగా మారిందన్నారు. ఖమ్మంజిల్లాకు సంబంధించి మూడింట ఒక వంతు జనాభా ఖమ్మం పట్టణంలోనే కేంద్రీకృతమైందని సురేష్ తెలిపారు. పట్టణ పేదలకు సైతం జాతీయ ఉపాధిహామీ పని అవకాశాన్ని కల్పించాలన్నారు. మున్నేరు రక్షణ గోడల క్రింద స్థలాలు కోల్పోతున్న వారికి తగినవిధంగా పరిహారం చెల్లించాలని సురేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. సభలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పట్టణ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, సత్యనారాయణ, భూక్యా రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలో 30వ డివిజన్ కార్యదర్శిగా వల్లెపు లింగయ్య, 29వ డివిజన్ కార్యదర్శిగా నక్కా లింగయ్య, 33వ డివిజన్ కార్యదర్శిగా ఉడత అశోక్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మహాసభకు ముందు సిపిఐ పతాకాన్ని ఎస్‌కె జానిమియా ఆవిష్కరించారు.

## అక్రమార్కులపై పోలీసుల ఉక్కుపాదం

### 4కేజీల గంజాయి పట్టివేత
### అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత
### నిందితుల అరెస్టు



**ప్రజాపక్షం/మధిర:** అక్రమార్కులపై స్థానిక పోలీసులు ఉక్కుపాదం మోపారు. మధిర టౌన్ ఎస్‌హెచ్‌ఓ, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి ఆధ్వర్యంలో అక్రమంగా గంజాయి, ఇసుకను తరలిస్తున్న వాహనాలను, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ రుత్విక్‌సాయి మాట్లాడుతూ ఒరి స్సా రాష్ట్రం పుష్పలంక నుండితీసుకు వచ్చిన సుమారు రూ.2లక్షల విలువ చేసే 4కేజిల గంజాయిని దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయితో పాటు ఒక బైక్, రూ.6 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొబైల్ నెంబర్ ట్రేస్ కాకుండా ఇంస్టా గ్రామ్ గ్రూప్ ద్వారా విక్రయాలు జరుగుతున్నాయని , మొత్తం 12మంది ముఠా సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను మడుపల్లి వై జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. రెండు ఇసుక లారీలు, క్వారీ లారీని, నాలుగు కార్లను అదుపులోకి తీసుకున్నామని, మై వీల్స్ యాప్ ద్వారా అక్రమ ఇసుక దందా జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన 7గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లా?
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రేసు ఎల్లయ్య



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:**అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల ఉన్నవారికి, కార్యకర్తలకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారని వాటిని తక్షణమే రద్దు చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపిపిరేసు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలైన నిరుపేదలను వదిలిపెట్టి పార్టీకి అనుకూలమైన వారికి ఇందిరమ్మ ఇండ్లు జాబితా పేర్లు చేర్చడం ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు, బంధువుల పేర్లు మొదటి లిస్టులో పేర్లు జాబితాలో రావడం ఏంటని నిరుపేదలకు అసలైన అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకుల పద్ధతి మార్చుకోవాలని, ఇందిరమ్మ అర్హుల జాబితాలో కమిటీ పేర్లతో ఉన్న సభ్యులు ఆ కమిటీలో ఉన్న అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి పంచాయితీలో 5 ఇండ్లు రావడం అనేది చాలా దౌర్భాగ్యమైన విషయమని అన్నారు. సుమారు 300కి పైగా అర్హుల జాబితాలో ఉండాల్సిన వారు కేవలం ఎల్ 1లో 35 మందిని సూచించారని, దీని వల్ల చాలా మంది అర్హులైన ప్రజలు నిజంగా ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయారని దీనిని దృష్టిలో పెట్టుకొని పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి, ఇకనైనా ఇందిరమ్మ ఇండ్ల రీసర్వే చేయించి అర్హుల లిస్టును ప్రకటించి ఎల్ వన్ లిస్టులో పెట్టాలని, ఎవరైతే అధికారులు అసంపూర్తిగా సర్వే చేశారో పూర్తి క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ తరపున ఖండిస్తూ డిమాండ్ చేశారు. పొత్తులో భాగంగా ఎలక్షన్ హామీలలో మనం ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని అధికారులు తప్పు చేసిన అది ప్రభుత్వ వైఫల్యం చెందుతుందని, అధికారులు ఎక్కడ తప్పు చేశారో శాసన సభ్యులు గుర్తించి ఆళ్లపల్లి మండలానికి రావాలసిన ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి కొమరం హనుమంత, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రహీం, మండల నాయకులు రమేష్, వెంకన్న, తాళ్లపల్లి శ్రీను, బత్తిని శ్రీను, ఎస్‌కే కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా గోపవరం రోడ్డు

* గ్రీన్‌ఫీల్డ్ హైవే మట్టితోలకాల్లో గుల్లయిన రోడ్డు * పట్టించుకోని అధికారులు
* గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్ రోడ్డువేయాలంటున్న వాహనదారులు



**ప్రజాపక్షం/కొణిజర్ల:**కొణిజర్ల నుంచి గోపవరం మీదుగా పెద్దమునగాల, చిన్నమునగాల, రెడ్డిగూడెం తోపాటు వైరా మండలంలోని గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. కాని గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకోసం మరం, డస్ట్ సంవత్సరకాలంగా పెద్ద పెద్ద టిప్పర్లతో నిత్యం రాత్రింబవళ్లు తిరిగాయి. వేలసంఖ్యలో టిప్పర్లు తిరగడంతో బాగున్న రోడ్డు ఇప్పుడు మోకాలిలోతు గుంతలు ఏర్పడ్డాయి. గుంతల వలన ఈరోడ్డుమీద ప్రయాణించాలంటే కత్తిమీద సాములాగా తయారైంది. ఆటోలో ప్రయాణిస్తే ఒళ్లు గుల్లవుతుంది. ఈరోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. రహదారి పన్నులు ఠంచన్‌గా కట్టించుకునే సర్కార్ ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడినా పట్టించుకోకపోవడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టుమని ఒక్క కిలోమీటర్‌కూడా సక్రమంగా లేదంటే అతిశయోక్తికాదు. ఈరోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సిందే. ద్విచక్రవాహనదారుల పరిస్థితి అయితే చెప్పనలవికాకుండా ఉంది. నిత్యం మండల కేంద్రంతోపాటు జిల్లా కేంద్రానికి ఎన్నో పనులమీద వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి చుక్కలు కనపడుతున్నాయి. ఈరోడ్డుపై వాహనాలు నడిపేందుకు కూడా వాహనదారులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇక రాత్రిపూట ప్రయాణం చేయాలంటే కత్తిమీద సాములా తయారైంది. నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో కంకర కొట్టుకుపోయి గుంతలు ఏర్పడుతున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కారణంగా టిప్పర్లు తిరగడంతో రోడ్డు మొత్తం పాడైపోయిందని గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్ ఈరోడ్డుకు తారు వేయించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఆర్‌అండ్‌బి అధికారులు ఈరోడ్డును పట్టించుకున్న పాపానపోలేదని వాహనదారులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పం దించి గ్రీన్‌ఫీల్డ్ కాంట్రాక్టర్‌తో తారు వేయిస్తారా? లేక అధికార యంత్రాంగం ప్రభుత్వ నిధులతో వేయిస్తారా? అని నిలదీస్తున్నారు. రోడ్డు పాడైపోయి సంవత్సరకాలం కావస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతులుచేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడ

## పరాగ్ పోరాడినా...
# కోల్‌కతాదే విజయం



ఐపిఎల్ 18 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐదో విజయం సాధించింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తొలుత కోల్‌కతా నిర్ణీత 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆండ్రీ రస్సెల్ (57; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 8 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (95; 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లు) పోరాటం వృథా అయింది. యశస్వి జైస్వాల్ (34; 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), హెట్‌మయర్ (29; 23 బంతుల్లో) రాణించారు. వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0), ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. చివర్లో శుభమ్ దూబె (25; 14 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), జోఫ్రా ఆర్చర్ (12; 8 బంతుల్లో) పోరాడినా రాజస్థాన్‌కు ఓటమి తప్పలేదు.

లక్ష్యఛేదనలో రాజస్థాన్ ఎనిమిది పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తొలి రెండు ఓవర్లలోనే వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0) వెనుదిరిగారు. ఈ క్రమంలో యశస్వి, పరాగ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. అరోరా వేసిన మూడో ఓవర్‌లో చెరో సిక్స్ బాదారు. హర్షిత్ వేసిన తర్వాతి ఓవర్‌లో పరాగ్ రెండు ఫోర్లు, ఓ సిక్స్ రాబట్టాడు. జైస్వాల్‌కు చకచకా బౌండరీలు బాదడంతో పవర్ ప్లే ముగిసేసరికి రాజస్థాన్ 59/2తో మెరుగైన స్థితిలో నిలిచింది. అయితే, మొయిన్ అలీ వేసిన తర్వాత ఓవర్‌లో జైస్వాల్.. రింకు సింగ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అనంతరం వరుణ్ ఒకే ఓవర్‌లో జురెల్, హసరంగను ఔట్ చేశాడు. దీంతో కొన్ని ఓవర్లపాటు స్కోరు వేగం నెమ్మదించింది. ఈ క్రమంలో పరాగ్ ఒక్కసారిగా గేర్ మార్చాడు. మొయిన్ అలీ వేసిన 13 ఓవర్‌లో పరాగ్ ఏకంగా ఐదు సిక్స్‌లు బాదేసి రాజస్థాన్‌ను పోటీలోకి తెచ్చాడు. అయితే, హర్షిత్ తన వరుస ఓవర్లలో హెట్‌మయర్, పరాగ్‌ను ఔట్ చేయడంతో కోల్‌కతా రేసులోకి వచ్చింది. అప్పటికి రాజస్థాన్ స్కోరు 18 ఓవర్లకు 174/7.

### ఆఖర్లో ఉత్కంఠ!

రస్సెల్ 19 ఓవర్ వేసి 11 పరుగులు ఇచ్చాడు. ఆఖరి ఓవర్ (వైభవ్ అరోరా బౌలర్)లో రాజస్థాన్ గెలవాలంటే 22 పరుగులు అవసరం కాగా.. తొలి రెండు బంతుల్లో మూడు పరుగులు వచ్చాయి. తర్వాత శుభమ్ దూబె వరుసగా 6, 4, 6 బాదేశాడు. చివరి బంతికి విజయ సమీకరణం మూడు పరుగులు కాగా.. ఒకే రన్ వచ్చింది. రెండో పరుగు పూర్తిచేసే క్రమంలో ఆర్చర్ రనౌటయ్యాడు. దీంతో కోల్‌కతా ఒక్క పరుగు తేడాతో గట్టెక్కింది.

### రస్సెల్, రఘువంశీ మెరుపులు

తొలుత కోల్‌కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆండ్రీ రస్సెల్ (57; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ (44; 31 5 ఫోర్లు), రెహ్మానుల్లా గుర్బాజ్ (35; 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు), అజింక్య రహానె (30; 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు. చివర్లో రింకు సింగ్ (19; 6 బంతుల్లో) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుద్వీర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## ముక్కోణపు సిరీస్‌లో భారత్‌కు తొలి ఓటమి



**కొలంబో:** శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు తొలి ఓటమి చవిచూసింది. టీమ్ ఇండియాపై శ్రీలంక 3 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఈ టార్గెట్‌ని శ్రీలంక.. ఐదు బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లంక బ్యాటర్లలో నీలాక్షి డి సిల్వా (56), హర్షిత సమరవిక్రమ (53) అర్ధ శతకాలు బాదారు. టీమ్ఇండియా బ్యాటర్లలో రిచా ఘోష్ (58; 48 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరిసింది. ప్రతీకా రావల్ (35), జెమీమా రోడ్రిగ్స్ (37), హర్మన్‌ప్రీత్ కౌర్ (30), హర్లీన్ డియోల్ (29), దీప్తి శర్మ (24) పరుగులు చేశారు.

## ప్రభ్‌సిమ్రన్ ఊచకోత..



ధర్మశాలలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(91) వీరవిహారం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఫోర్లు, సిక్సర్లతో విజృంభించిన అతడికి శ్రేయస్ అయ్యర్(45) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో సహకరించాడు. ఇక డెత్ ఓవర్లలో బ్యాట్ ఝులిపించిన శశాంక్ సింగ్(29 నాటౌట్), మార్కస్ స్టొయినిస్(15 నాటౌట్) విధ్వంసం సృష్టించారు. దాంతో, పంజాబ్ ప్రత్యర్థి ముందు పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. హిమాలయ పర్వత సానువుల్లోని ఈ మైదానంలో జరిగిన టీ20ల్లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న పంజాబ్ కింగ్స్ కీలక పోరులో భారీ స్కోర్ చేసింది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను చితక్కొ విధ్వంసక ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(1) తొలి ఓవర్లోనే ఔటయ్యాడు. ఆకాశ్ సింగ్ వేసిన బంతిని అతడు థర్డ్ మ్యాన్ దిశగా ఆడగా మయాంక్ ఒడిసి పట్టుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(30).. మయాంక్ బౌలింగ్‌లో హ్యాట్రిక్ సిక్సర్లతో పంజాబ్ స్కోర్ బోర్డును ఉరికించాడు. అయితే.. ఈ చిచ్చరపిడుగును వెనక్కి పంపిన ఆకాశ్ రెండో వికెట్ సాధించాడు. అయినా సరే ఇక, 21 పరుగుల వద్ద ప్రభ్‌సిమ్రన్ సింగ్(91 48 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లు)కు లైఫ్ లభించింది. అవేశ్ ఖాన్ ఓవర్లో అతడు గాల్లోకి లేపిన బంతిని పూరన్ అందుకోలేకపోయాడు.

### కెప్టెన్‌తో కీలక భాగస్వామ్యం

దొరికిన లైఫ్‌ను సద్వినియోగం చేసుకున్న ప్రభ్‌సిమ్రన్ ఆపై దంచికొట్టాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(45), నేహల్ వధేరా(16)లతో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పాడు. రథీ బౌలింగ్‌లో అయ్యర్, ప్రిన్స్ ఓవర్లో నేహల్ వెనుదిరిగారు. ఆ తర్వాత శశాంక్ సింగ్ (33 నాటౌట్) తోడుగా ప్రభ్‌సిమ్రన్ రెచ్చిపోయాడు. అవేశ్ ఖాన్ వేసిన 18వ ఓవర్లో వరుసగా 6, 4, 6 బాది సెంచరీకి చేరువయ్యాడు. పంజాబ్ స్కోర్ 200లు దాటింది. అయితే.. దిగ్వేశ్ రథీ ఓవర్లో స్వీప్ షాట్ ఆడి పూరన్‌కు క్యాచ్ ఇచ్చాడు. మార్కస్ స్టోయినిస్(15 నాటౌట్) 20వ ఓవర్లో సిక్సర్ కొట్టగా.. శశాంక్ చివరి బంతిని బౌండరీ దాటించాడు. దాంతో, పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 రన్స్ చేసింది.

## ఆ రాత్రి నన్నెంతో మార్చేసింది



నాని యాక్షన్ ఎంటర్‌టైనర్ 'హిట్ 3' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తుంది. కాగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నాని తనకు గతంలో జరిగిన ఓ కారు ప్రమాదం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ.. ఆ ప్రమాదం తర్వాత తాను జీవితాన్ని చూసే కోణంలో ఎంతో మార్పు వచ్చింది అంటూ తెలిపారు. ఇంతకీ, నాని ఇంకా ఏం మాట్లాడారు అంటే.. 'నేను కారు కొనుగోలు చేయడానికి కంటే ముందే నాకొక రోడ్డు ప్రమాదం జరిగింది. నా ఫ్రెండ్ కారు తీసుకుని స్నేహితులతో కలిసి హైవేపై డ్రైవ్‌కు వెళ్లా. రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని మా కారు ఢీకొట్టింది' అంటూ నాని చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదం గురించి నాని ఇంకా మాట్లాడుతూ.. 'ఆ ప్రమాదం జరిగినప్పుడు రాత్రి సమయం కావడంతో చీకట్లో ఏమీ కనిపించలేదు. మరోవైపు లారీ వెనుక భాగం మా కారులోకి చొచ్చుకొచ్చింది. అద్దం ముక్కలు కావడంతో నా శరీరం మొత్తం రక్తం. మేము అంబులెన్స్‌లో ఆస్పత్రికి వెళ్తున్న సమయంలో మరో యాక్సిడెంట్ మా కంట పడింది. అందులో ఒక చిన్న పాప కూడా ఉంది. ఆ పాపను ఐసీయూలో చేర్పించారు. తనకు ఎలా ఉందో తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఉదయం వరకూ ఆ రూమ్ బయటే నిల్చొని ఉన్నా. ఆ ఒక్క రాత్రి నన్నెంతో మార్చేసింది' అని నాని అన్నారు.

### 'హిట్ 3' పై రామ్ చరణ్ ప్రశంసలు !



నాని హీరోగా నటించిన రీసెంట్ మూవీ 'హిట్ 3'. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకున్న ఈ చిత్రంపై రామ్‌చరణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా నాని కథల ఎంపికను ఆయన మెచ్చుకున్నారు. 'హిట్ 3' గురించి అద్భుతమైన రివ్యూలు వింటున్నా. వినూత్నమైన స్క్రిప్టులను ఎంచుకుంటూ విభిన్న జానర్స్‌లో బ్లాక్‌బస్టర్స్ అందుకుంటున్న మై డియర్ బ్రదర్ నానికి కంగ్రాట్స్. ఇలాంటి ఇంటెన్స్ చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు శైలేశ్ కొలనుకు హ్యాట్సాఫ్. శ్రీనిధి శెట్టితోపాటు ఇతర చిత్రబృందానికి, నిర్మాతలకు అభినందనలు'' అని రామ్‌చరణ్ రాసుకొచ్చారు.

### నానికి గాయం.. ఫొటోలు పంచుకున్న శైలేశ్



'హిట్ 3' చిత్రీకరణలో సమయంలో నాని తలకు గాయమైనట్లు ఇప్పటికే టీమ్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. దీనికి సంబంధించిన విజువల్స్‌ను తాజాగా శైలేశ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సినిమాపై తన హీరోకు ఉన్న అభిరుచిని మెచ్చుకున్నారు. ''దీని గురించి నేను ఇప్పటికే పలు సందర్భాల్లో మాట్లాడాను. తలకు గాయమైనప్పటికీ ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఆ తర్వాత షాట్ కోసం నాని టైమ్‌కు సెట్‌లోకి వచ్చారు. సినిమాపై ఆయనకు ఉన్న ప్రేమ వెలకట్టలేనిది. నీతో ఈ సినిమా చేసే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు. హిట్ 3 నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది'' అని రాసుకొచ్చారు.

# రీల్

## 'విశ్వంభర' నుంచి త్రిష బర్త్ డే స్పెషల్ !




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీల్లో ఒకటైన విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం త్రిష పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. త్రిష ఇందులో అవని అనే పాత్రలో కనిపించబోతుంది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు. 'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్, విక్రమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీని కూడా త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమా ప్రమోషన్స్ ఊపందుకోగా, రిలీజ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఎన్టీఆర్ సినిమాపై రాఘవేంద్రుడు క్లారిటీ



సీనియర్ ఎన్టీఆర్ కెరీర్‌లో అడవి రాముడు స్పెషల్ ఫిల్మ్‌గా నిలిచిపోతుంది. 1977లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఘన విజయాన్ని సాధించింది. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఇటు రాఘవేంద్రరావు కెరీర్ కి చాలా ప్లస్ అయింది. అయితే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రాఘవేంద్రరావు ఈ సినిమా గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో మొదట హీరోగా శోభన్ బాబును అనుకున్నారు అని, కానీ ఆ తర్వాత సీనియర్ ఎన్టీఆర్ గారు నటించారని, సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఈ రూమర్స్‌పై రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. 'మొదట కూడా ఎన్టీఆర్ నే అనుకున్నాం. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం. కాకపోతే, నేను లైన్‌గా అనుకున్న సమయంలో శోభన్ బాబు కూడా బాగుంటారు అని ఒక ఆప్షన్‌గా అనుకున్నాం. ఐతే, ప్రొడ్యూసర్ వచ్చి రామారావు గారితో సినిమా చేస్తున్నాం. దర్శకుడిగా మీ పేరు చెప్తే ఆయన వెంటనే ఓకే అన్నారు అని చెప్పారు. వెంటనే నా దగ్గర ఉన్న అడవి రాముడు లైన్ ను డెవలప్ చేశాం' అంటూ రాఘవేంద్రరావు తెలిపారు.

## రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పలు జిల్లాల్లో వడగండ్లతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వండగండ్ల వానలు కురుస్తాయన్నారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 4050 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దాంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరిక జారీ చేశామన్నారు. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వివరించారు.

## సగరులు రాజకీయ వాటా కోసం..
# భగీరథ ప్రయత్నాలు ప్రారంభించాలి

**బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్**




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆచరణ సాధ్యం కానిది ప్రయత్నం చేస్తుంటే దానిని భగీరథ ప్రయత్నం అంటారని, భగీరథ వంశానికి చెందిన సగర సామాజిక వర్గం రాజకీయ వాటా కోసం ప్రయత్నాన్ని శపథం లాగ ప్రారంభించాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగగలుగుతామని, తాను విద్యార్థి సంఘ రాజకీయాల్లో కళాశాల ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికై 36 సంవత్సరాలుగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. రాజకీయంగా ఎదగాలంటే సగరులు ఐక్యంగా ఉండాలన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితో శాసనసభలో ఇద్దరు ఎంఎల్ఎలు ఉండేలా ముందుకు పోవాలన్నారు. రాజకీయాలు ఎవరి హక్కు కాదని, ఎవరి సొంతం కాదన్నారు. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడ ఉన్నత విద్యకు పోవాలన్నారు. రాజకీయంగా ఐక్యత ఉండాలని, మీకు ఐక్యత ఉంటే ప్రభుత్వమే మిమ్మల్ని పిలిచి ఏం కావాలో ఇస్తుందన్నారు. దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన సర్వే చేసిందన్నారు. కిషన్ రెడ్డికి తెలవడం లేదు జనాభా లెక్కలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని, కులాల లెక్కలు తేల్చే అధికారం రాష్ట్రానికి ఉందని అన్నారు. భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం జరగాలని రాహుల్ గాంధీ పిలుపునిస్తే, తెలంగాణలో తమ ప్రభుత్వం కుల గణన చేసిందన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని చెప్పిందన్నారు. ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం, రాహుల్ గాంధీ విజయమన్నారు. సామాజిక పరంగా రాబోయే కాలంలో తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, కంచే ఐలయ్యను కలిసి మీ సామాజిక పరిస్థితులు వివరించాలని సూచించారు. సగర సంఘానికి అండగా ఉంటానని మంత్రి హామీనిచ్చారు. భగీరథ వంశానికి చెందిన మీరు మీ ప్రయత్నాన్ని శపథం లాగ ప్రారంభించాలన్నారు. సగర సంఘం వాళ్ళకి భవిష్యత్తులో మంచి మంచి అవకాశాలు వస్తాయని, ఐక్యంగా ముందుకు పోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ చేరుకున్న మిస్ బ్రెజిల్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణులు ఒక్కక్కరు వస్తున్నారు. ఈ మిస్ వరల్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6వ తేదీ నుండి హైదరాబాద్‌కు చేరుకుంటారు.మిస్ బ్రెజిల్ జెస్సికా స్క్రెడ్డియుజ్ పెడ్రోసో శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు ఆదివారం ఉదయం చేరుకున్నారు. శంషాబాద్‌కు చేరుకున్న మిస్ బ్రెజిల్‌కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. కాగా, ఇప్పటికే మిస్ వరల్డ్ సిఇఒ, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్‌లు ఇప్పటికే చేరుకున్నారు.

## ప్రతీ లా విద్యార్థి భూ భారతి చట్టాన్ని 10 మంది రైతులకు వివరించాలి

**వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ పిలుపు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లా విద్యార్థులు భూ భారతి చట్టాన్ని అధ్యయనం చేసి రైతులకు వివరించాలని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు భూమి సునీల్ పిలుపునిచ్చారు. ప్రతి న్యాయ శాస్త్ర విద్యార్థి పది మంది రైతులకు భూ భారతి చట్టాన్ని వివరించ గల్గితే కనీసం రెండు లక్షల మంది అన్నదాతలకు ఈ చట్టం తెలుస్తుందన్నారు. భూభారతి చట్టం తెలిస్తే రైతులు భూమి సమస్యల పరిస్కారానికి మార్గం లభించడమే కాకుండా లా విద్యార్థులకు సైతం న్యాయశాస్త్ర నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు రాష్ట్రంలో ఉన్న 25వేల మంది లా విద్యార్థులు భూభారతిని ప్రజలకు వివరించె యజ్ఞంలో భాగస్వామం కావాలని, సామాజిక ఇంజనీర్లుగా ఈ బాధ్యతను నిర్వర్తించాలని లా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలనుసోషల్ మీడియాలో పెట్టడంతో పాటు ఆ వివరాలను సెల్ నంబర్ 9000222674కు సైతంపంపించాల్సిందిగా భూమి సునీల్ సూచించారు.

## విజయోత్సవ సన్నాహం

(మొదటి పేజీ తరువాయి)

ఉండేవిధంగా ఆ మూడు రోజులూ ఉక్రేన్‌తో యుద్ధ విరామాన్ని రష్యా ఇప్పటికే ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ ఈ వేడుకలలో పాల్గొంటున్నారని రష్యా విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. జిన్‌పింగ్ పర్యటన సందర్భంగా రెండు దేశాలమధ్య సంబంధాలను, పరస్పర విశ్వాసాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు పలు ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. అదేవిధంగా ఈ ఏడాదిలోనే చైనా కూడా జపాన్ దురాక్రమణను తిప్పికొట్టేందుకు చేసిన చైనా పీపుల్స్ వార్ 80వ విజయోత్సం కూడా ఈ ఏడాదిలోనే జరగనున్నది. ఆసియాలో జరుగుతున్న ఈ రెండు అతిపెద్ద సంఘటనలు, విజయోత్సవాలు చైనా–రష్యా సంబంధాలను మరింత పటిష్టం చేస్తాయి. ఈ రెండు ఆసియా దేశాలు ప్రపంచశాంతి రక్షణకు ఎంతగానో దోహదం చేశాయి. రెండు దేశాల చరిత్రను, రెండు దేశాలూ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తించి జ్ఞప్తికి తెచ్చుకోవాలని ఇప్పటికే జిన్‌పింగ్ – పుతిన్‌ను ఒక అంగీకారానికి వచ్చారు.

### వాషింగ్టన్‌లో రెండో ప్రపంచయుద్ధ అమరజీవుల స్మారక పాదయాత్ర

**వాషింగ్టన్ డిసి:** రెండవ ప్రపంచయుద్ధంలో రష్యా విజయానికి చిహ్నంగా అమెరికాలో అమరజీవుల స్మారకార్థం వారి బంధువులు, స్నేహితులు పాదయాత్ర నిర్వహించారు. వాషింగ్టన్ డి.సి సెంటర్‌లో అమరజీవుల స్మారక పాదయాత్ర జరిగిందని టాస్ వార్తాసంస్థ కరస్పాండెంట్ ఆదివారంనాడు చెప్పారు. పాదయాత్రలో పాల్గొన్న ప్రదర్శకులు వైట్‌హౌస్ నుండి రెండవ ప్రపంచయుద్ధ అమరవీరుల స్మారక కేంద్రం వరకూ వారి చిత్రపటాలు చేతబట్టుకుని ప్రదర్శన జరిపారు. 1945 మే 9 వ తేదీన నాజీ జర్మనీపై సోవియన్ యూనియన్ చరిత్రాత్మకమైన యుద్ధ విజయాన్ని సాధించింది. హిట్లర్ సేనలు మట్టికరిచాయి. హిట్లర్, అతడి ప్రియురాలు కూడా గుర్తుతెలియని ప్రదేశానికి వెళ్ళి ఆత్మహత్య చేసుకున్నారు. మిగిలిన నాజీ సేనలు లొంగిపోయినట్లు బెర్లిన్‌లో సంతకాలు చేసిన తర్వాత మే తొమ్మిదో తేదీని సోవియట్ యూనియన్ రెండో ప్రపంచ యుద్ధ విజయోత్సవంగా ప్రకటించింది. ఈ సందర్భంగా వాషింగ్టన్ డి.సిలో ఉన్న యుద్ధ అమరజీవుల బంధువులు, స్నేహితులు వారి చిత్రపటాటు చేతబట్టుకుని పాదయాత్ర చేశారు. నినాదాలు చేశారు. అమెరికాలో ఉన్న రష్యా దౌత్యకార్యాలయ మినిస్టర్ కౌన్సిలర్ అలెగ్జాండర్ కిమ్ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. గత సంవత్సరాలతోపోలిస్తే ఈ సారి ఈ ప్రదర్శన చేయడానికి రాజకీయ వాతావరణం చాలా అనుకూలంగా ఉందని ఆయన అన్నారు. ఈసారి ఎలాంటి కవ్వింపు చర్యలూ లేకుండా ఈ యాత్ర జరిగిందన్నారు. ఐతే మే 8వ తేదీన కూడా రష్యా దౌత్యకార్యాలయంలో ఈ విజయోత్సవ వేడుకలు జరుగుతాయి.

# క్రీడా దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో 2022 మే 18న గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం అది. 19వేల గ్రామాల్లో, 5వేల వార్డుల్లో ఈ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసి ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన క్రీడా ప్రాంగణాలు క్రీడలకు ఉపయోగపడే స్థలమా? కాదా? అని కూడా చూడకుండా ఎక్కడ పడితే అక్కడ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసి వాటి పేరుతో ఒక్కో క్రీడా ప్రాంగణానికి రూ.4లక్షల నుంచి రూ.8 లక్షల వరకూ ఖర్చు చేసినట్లు ప్రచారం జరిగింది. ప్రతి క్రీడా ప్రాంగణంలో ఖోఖో, కబడ్డీ, లాంగ్‌జంప్ పిట్, వ్యాయామం చేసేందుకు సింగ్, డబుల్‌బార్‌లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలో పేర్కొన్నారు. క్రీడా ప్రాంగణానికి చుట్టూ సుమారు 300 మొక్కలు నాటాలని అందుకోసం ఒక ప్రత్యేక అధికారిని కూడా నియమించారు. కానీ ఇవన్నీ పేపర్లకు, నిధుల దుర్వినియోగానికే ఉపయోగపడ్డాయి తప్ప క్రీడలకు, క్రీడాభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదు. దీని పేరున జిల్లాల్లో, రాష్ట్రంలో కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం చేశారన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. అడవులను మైమరిపించే చెట్లల్లోనూ, చెరువుల దగ్గర, గుట్టల దగ్గర పనికిరాని ప్రదేశాలను సూచించి కేవలం నిధులు స్వాహాచేయాలనే లక్ష్యమే ఏర్పాటుచేసినట్లు ఈ గ్రామీణ క్రీడా ప్రాంగణాల్లో కనిపిస్తుంది. గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాల్లో తొంబై శాతం ప్రాంగణాల్లో ఆటలాడుతున్న పరిస్థితులు కానరావు. అంటే దీన్ని బట్టి గ్రామీణ క్రీడా ప్రాంగణాల పేరిట ఎంత స్థాయిలో దోపిడి జరిగిందో అర్థమవుతోంది. మరో ప్రక్క అదే సమయంలో పాఠశాలలకు, గ్రామీణ యువతకు క్రీడా పరికరాలు పంపిణీ చేసేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించి కొన్ని జిల్లాలకు క్రీడా పరికరాలను కూడా సరఫరా చేసినట్లు తెలిసింది. ఈ క్రీడా పరికరాలు కూడా గత ప్రభుత్వం నుంచి నేటి వరకూ పంపిణీ చేయలేదని పలు పాఠశాలలు, గ్రామీణ క్రీడాకారుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

### అంతా క్రీడా మోసం : సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి

గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాల పేరిట అంతా క్రీడా మోసమే జరిగింది. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆరోపించారు. నిరుపయోగ ప్రాంతాల్లో క్రీడలు ఎలా ఆడతారని, ఇదంతా కేవలం నిధుల దుర్వినియోగం కోసమే పెట్టిన పథకంలా ఉందే తప్ప క్రీడాభివృద్ధికి ఉపయోగపడేది మాత్రం ఎంత మాత్రం కాదని ఆయన అన్నారు. దీనిపై ఉన్నతాధికారులతో రాష్ట్ర వ్యాప్తంగా విచారణ జరిపి తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలమీద స్వేత పత్రం విడుదల చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దీంట్లో ఎంత ప్రజాధనం దుర్వినియోగం అయిందో బయటపడుతుందని విజయసారథి అన్నారు.

### క్రీడా ప్రాంగణాల పేరిట నిధులు దుర్వినియోగం : ఘనపురపు అంజయ్య

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేశారని మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య తెలిపారు. జిల్లాలో ఎన్ని గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేశారు. దానికి నిధులు ఎంత విడుదలయ్యాయి, ఇలా రాష్ట్రంలో ఎన్ని కోట్లు నిధులు విడుదయ్యాయి. ఎంత దుర్వినియోగం అయ్యాయో విచారణ జరిపితే క్రీడల పేరిట దోపిడి బయటపడుతుందని ఘనపురపు అంజయ్య అన్నారు.

గ్రామీణ యువ క్రీడాకారులను క్రీడా ప్రాంగణాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, క్రీడా పరికరాలు పంపిణీ చేస్తామని చెప్పి కూడా నేటి వరకూ పంపిణీ చేయలేదని, మహబూబాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి ముల్లంగి ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా మాధాపురం ఊరికి ఉత్తరాన సుదూర ప్రాంతంలో గుట్టమీద తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం బోర్డు పెట్టారని, ఇది ఎందుకూ పనికి రాలేదని, ఇప్పుడు ఉందో లేదో కూడా తెలియదని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, మాదాపురం గ్రామవాసి మద్ది వెంకటరెడ్డి అన్నారు. కేవలం నిధులు దుర్వినియోగం కోసమే ఈ క్రీడా ప్రాంగణం బోర్డు పెట్టారని, అక్కడకు వెళ్ళి ఆటలు ఆడే పరిస్తితి కానీ, క్రీడాప్రాంగణం ఉపయోగపడే పరిస్థితికానీ లేదని, క్రీడా పరికరాలు, డబుల్ బార్ వంటివి కూడా లేవని, బోర్డు, గుట్టమాత్రమే ఇక్కడ కనిపిస్తాయని వెంకటరెడ్డి ఆరోపించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com